CELEBRATING 11TH YEAR ANNIVERSARY

ప్రకటన కర్తలకు, పాఠకులకు, తెలుగు ప్రజలకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు పెన్‌పవర్ వారి

11వ వార్షికోత్సవ శుభాకాంక్షలు

# పెన్ పవర్

తెలుగు దిన పత్రిక | PEN POWER TELUGU DAILY | ప్రశ్నించడం మన హక్కు


సంపుటి : 1 సంచిక : 50 పేజీలు :8 సంపాదకులు : జి.ఎ.రావు ( ఆనంద్ గంట్యాడ) ప్రచురణ : కడప సోమవారం 27 అక్టోబర్ 2025 వెల : 5/-రూ ॥

VOLUME :1 ISSUE : 50 PAGES :8 EDITOR : G. A. RAO ( ANAND GANTYADA ) PUBLISHED :KADAPA MON 27 OCTOBER 2025 PRICE : 5/- RS

Simultaneously Published form Kadapa, Narasarao Peta,Bapatla,Ongole,Visakhapatnam,Kakinada, Circulated by :Srikakulam,manyam,Vizianagaram,East Godavari,West Godavari,Eluru,Guntur,SPSR Nellore,Tirupati,Chittor,Kurnool,Anantapur


## ‘బ్లూ బ్యాచ్’ సమాజానికి ప్రమాదకరంగా మారిందనడంలో సందేహం లేదు

- వైసీపీ అనుబంధ సోషల్ మీడియాపై మంత్రి లోకేశ్ తీవ్ర విమర్శలు
- పక్క రాష్ట్రం వీడియోను అరకులో జరిగిందంటూ తప్పుడు ప్రచారం చేస్తున్నారని ఆగ్రహం
- గతంలోనే ఫ్యాక్ట్ చెక్ ద్వారా నిజాలు వెల్లడించామన్న మంత్రి
- అది రాజకీయ పార్టీనా లేక నేరగాళ్ల ముఠానా అని ఘాటు వ్యాఖ్య
- ఫేక్ ప్రచారాలు చేసేవారిపై చర్యలు తీసుకోవాలని పోలీసులకు ఆదేశం
- ఇలాంటి వార్తలను ప్రజలు నమ్మవద్దని నారా లోకేశ్ సూచన



పెన్ పవర్ డెస్క్:ఓ అంశంలో సోషల్ మీడియా వేదికగా జరుగుతున్న ప్రచారంపై రాష్ట్ర ఐటీ, మానవ వనరుల శాఖ మంత్రి నారా లోకేశ్ తీవ్రస్థాయిలో మండిపడ్డారు. పొరుగు రాష్ట్రంలోని ఒక గురుకుల పాఠశాలలో 2023లో జరిగిన ఘటనకు సంబంధించిన వీడియోను, తాజాగా అరకులో జరిగినట్లు చిత్రీకరిస్తూ దుష్ప్రచారం చేస్తున్నారని ఆయన ఆరోపించారు. ఇలాంటి ఫేక్ ప్రచారాలతో రాజకీయ లబ్ధి పొందాలనుకునే శక్తులు సమాజానికి అత్యంత ప్రమాదకరమని ఆయన ‘ఎక్స్’ ద్వారా హెచ్చరించారు. “తప్పుడు ప్రచారం ఆధారంగా రాజకీయం చేద్దామనుకుంటున్న ‘బ్లూ బ్యాచ్’ సమాజానికి ప్రమాదకరంగా మారిందనడంలో సందేహం లేదు. పక్క రాష్ట్రంలో ఒక గురుకుల పాఠశాలలో 2023 నాటి పరిస్థితికి సంబంధించిన ఒక వీడియోను తాజాగా అరకు లో జరిగినట్లు ఒక కథనం రాసి వైసీపీ అనుబంధ సోషల్ మీడియాలో విస్తృతంగా ప్రచారం చేస్తున్నారు. ఇదే వార్తపై, ఇదే వీడియో పై రాష్ట్ర ప్రభుత్వం తరపున ‘ఫ్యాక్ట్ చెక్’ లో సంపూర్ణ వివరాలతో సమాచారం అందించినా కూడా కొద్ది రోజులు ఊరుకుని మళ్లీ అదే వీడియోతో తాజాగా తప్పుడు ప్రచారం ప్రారంభించారు. ఇలా తరచూ నేరాలకు పాల్పడేవారిని ‘హ్యాబిచ్యువల్ అఫెండర్స్’ (నేరాలు చేయడానికి అలవాటు పడ్డవారు) అంటారు. అందుకే అది ఒక రాజకీయ పార్టీనా, లేక హ్యాబిచ్యువల్ అఫెండర్స్ ముఠానా అనే అనుమానం వస్తున్నది. ఈ ఫేక్ ప్రచారాన్ని ప్రజలు ఎవరూ కూడా నమ్మవద్దు. ఇలాంటి తప్పుడు ప్రచారాలు చేసేవారిపై చర్యలు తీసుకోవలసిందిగా పోలీసులను వారిని కోరుతున్నాను” అని లోకేశ్ తన సోషల్ మీడియా పోస్టులో పేర్కొన్నారు.




## మొంథా తుపాను ఎఫెక్ట్ నిర్మలా సీతారామన్ ఏపీ పర్యటన వాయిదా

- ఈ నెల 28న అమరావతిలో పర్యటించాల్సి ఉన్న కేంద్ర మంత్రి
- ఒకేసారి 12 బ్యాంకుల ప్రాంతీయ కార్యాలయాలకు శంకుస్థాపన
- అదే రోజు ఉత్తర కోస్తాలో తీరం దాటనున్న మొంథా తుపాను
- రాష్ట్రవ్యాప్తంగా పలు జిల్లాలకు అధికార యంత్రాంగం హెచ్చరికలు
- త్వరలో నిర్మల పర్యటనకు కొత్త తేదీ ఖరారు చేసే అవకాశం

పెన్ పవర్ డెస్క్:ఆంధ్రప్రదేశ్‌పై ‘మొంథా’ తుపాను ప్రభావం చూపే అవకాశం ఉందన్న హెచ్చరికల నేపథ్యంలో కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ రాష్ట్ర పర్యటన వాయిదా పడింది.

వివరాలు 2లో..



## మొంథా తుపాన్.. అప్రమత్తమైన ఏపీ ప్రభుత్వం

- అధికారులతో ముఖ్యమంత్రి చంద్రబాబు టెలీకాన్ఫరెన్స్
- తీర ప్రాంత ప్రజలను పునరావాస కేంద్రాలకు తరలించాలని ఆదేశం
- విద్యుత్, టెలికాం, తాగునీటి సరఫరాకు అంతరాయం రానివ్వొద్దని సూచన
- రోడ్లు, చెరువులు, కాలువ గట్లు కోతకు గురైతే తక్షణ మరమ్మతులు చేపట్టాలని ఆర్డర్

పెన్ పవర్ డెస్క్:ఆంధ్రప్రదేశ్ పై మొంథా తుపాన్ పెను ప్రభావం చూపించే అవకాశం ఉండటంతో కూటమి ప్రభుత్వం అప్రమత్తమైంది. ఈ నెల 27, 28, 29 తేదీల్లో తీరప్రాంత జిల్లాల్లో భారీ నుంచి అతిభారీ వర్షాలు, తీవ్రమైన గాలులు వీస్తాయని వాతావరణ శాఖ హెచ్చరికలు జారీ చేసిన విషయం తెలిసిందే. దీంతో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధికార యంత్రాంగంతో టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు. 28వ తేదీ ఉదయానికి వాయుగుండం

వివరాలు 2లో..

## కొమురం భీమ్ చరిత్ర తెలుసుకోండి.. మన్ కీ బాత్ లో యువతకు ప్రధాని మోదీ పిలుపు



పెన్ పవర్ డెస్క్: ఆదివాసీ పోరాట యోధుడు కొమురం భీమ్ పై ప్రధాని మోదీ ప్రశంసలు కురిపించారు. ‘బ్రిటీ షర్ల దోపిడీ, నిజాం దురాగతాలు పెరిగిపోయిన సమయంలో 20 ఏండ్ల యువకుడుఎదురు నిలబడ్డాడు. తన పోరాటంలో

వివరాలు 2లో..

## 8 నెలల్లో 8 యుద్ధాలు ఆపేశా.. త్వరలో పాక్-ఆఫ్ఘాన్ వివాదం ముగిస్తా



పెన్ పవర్ డెస్క్: అమెరికా అధ్యక్షు డు డొనాల్డ్ మరో సారి సెల్ఫ్ డబ్బా కొట్టుకు న్నారు. తాను అమెరికా అధ్యక్ష బాధ్యతలు చేపట్టాక 8 నెలల్లో 8 యు ద్ధాలు ఆపానని ప్రగల్భాలు పలికారు. త్వరలోనే పాక్-ఆఫ్ఘాన్ వివాదాన్ని

వివరాలు 2లో..

## మావోయిస్టు పార్టీకి మరో బిగ్ షాక్.. 71 మంది నక్సలైట్లు సరెండర్



పెన్ పవర్ డెస్క్: ఆపరేషన్ కగార్, అగ్రనేతల వరుస లొంగుబాట్లతో దిక్కుతోచని స్థితిలో ఉన్న మావోయిస్టు పార్టీకి మరో బిగ్ షాక్ తగిలింది. మావోయిస్ట్ పార్టీకి చెందిన మరో 71 మంది నక్సలైట్లు ఛత్తీస్‌గఢ్ పోలీసుల ఎదుట సరెండర్

వివరాలు 2లో..

## ఇంకెవరి దగ్గర ఈ క్షిపణి లేదు... విజయవంతంగా పరీక్షించాం పుతిన్ సంచలన ప్రకటన



- రష్యా ‘బురవెస్ట్నిక్’ అణుశక్తి క్షిపణి పరీక్ష విజయవంతం
- ఎలాంటి రక్షణ కవచాన్నైనా ఛేదించగలదని పుతిన్ ప్రకటన
- ఈ క్షిపణిని త్వరలో మోహరిస్తామని వెల్లడి
- పరీక్షలో 14,000 కిలోమీటర్లు ప్రయాణించిన క్షిపణి
- ఉక్రెయిన్ యుద్ధం నేపథ్యంలో పశ్చిమ దేశాలకు బలమైన సంకేతం
- ఇది ప్రపంచంలో మరెక్కడా లేని ప్రత్యేక ఆయుధమన్న పుతిన్

పెన్ పవర్ డెస్క్:ఉక్రెయిన్ యుద్ధం విషయంలో పశ్చిమ దేశాల నుంచి తీవ్ర ఒత్తిడి ఎదుర్కొంటున్న రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ సంచలన ప్రకటన చేశారు. అణుశక్తితో పనిచేసే ‘బురవెస్ట్నిక్’ క్రూయిజ్ క్షిపణిని రష్యా విజయవంతంగా పరీక్షించినట్లు ఆదివారం వెల్లడించారు. ప్రపంచంలోని ఏ రక్షణ వ్యవస్థనైనా ఛేదించగల ఈ అస్త్రం త్వరలో సైనిక మోహరింపునకు సిద్ధమవుతుందని ఆయన స్పష్టం చేశారు. ఈ క్షిపణి పరీక్ష, గత వారం నిర్వహించిన అణు విన్యాసాలు.. అమెరికా సహా పాశ్చాత్య దేశాలకు రష్యా పంపుతున్న బలమైన సంకేతంగా అంతర్జాతీయ నిపుణులు విశ్లేషిస్తున్నారు.రాయిటర్స్ కథనం ప్రకారం, అక్టోబర్ 21న ఈ క్షిపణిని పరీక్షించారు. సైనిక దుస్తుల్లో ఉన్న పుతిన్.. ఉక్రెయిన్

వివరాలు 2లో..

## ఒకప్పుడు బాలకృష్ణ అభిమానిగా బ్యానర్లు మోసినోడు ఇప్పుడు చిత్రంగా ప్రవర్తిస్తున్నాడు: జగన్ పై సోమిరెడ్డి ఫైర్

- జగన్ రెడ్డి ప్రవర్తనలో స్పష్టమైన తేడా కనిపిస్తోందన్న సోమిరెడ్డి
- అసెంబ్లీకి రాని వ్యక్తి రెండున్నర గంటలు ప్రెస్ మీట్ పెట్టాడని వ్యాఖ్యలు
- అన్నీ పచ్చి అబద్ధాలు చెప్పి రికార్డు సృష్టించాడని వ్యంగ్యం
- జగన్‌ను ఆసుపత్రికి తీసుకెళ్లి ట్రీట్‌మెంట్ ఇప్పించాలని సలహా



పెన్ పవర్ డెస్క్:టీడీపీ సీనియర్ నేత సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి, వైసీపీ అధినేత జగన్ పై తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. జగన్ ప్రవర్తనలో స్పష్టమైన తేడా కనిపిస్తోందని, ఆయనకు వెంటనే వైద్యం చేయించాలని సలహా ఇచ్చారు. “జగన్ లో ఏదో తేడా కనిపిస్తోంది. భారతమ్మా.. వెంటనే ట్రీట్మెంట్ చేయించండి. జగన్ రెడ్డిలో నాకు ఏదో స్పష్టమైన తేడా కనిపిస్తోంది. ఒకప్పుడు నందమూరి బాలకృష్ణ అభిమానిగా ఆయన బ్యానర్లు, ఫ్లెక్సీలు మోసినోడు... ఇప్పుడు తాడేపల్లి ప్యాలెస్ లో కూర్చుని విచిత్రంగా వ్యవహరిస్తున్నాడు.

వివరాలు 2లో..

## బీహార్ ప్రచారానికి కాంగ్రెస్ సిద్ధం... సోనియా, రాహుల్‌తో స్టార్ క్యాంపెయినర్ల జాబితా విడుదల



- బీహార్ అసెంబ్లీ ఎన్నికలకు కాంగ్రెస్ స్టార్ క్యాంపెయినర్ల జాబితా విడుదల
- తొలి దశ ప్రచారం కోసం 40 మంది అగ్రనేతలను ప్రకటించిన పార్టీ
- జాబితాలో ఖర్గే, సోనియా, రాహుల్, ప్రియాంక గాంధీ పేర్లు
- స్వతంత్ర ఎంపీ పప్పూ యాదవ్, కన్హయ్య కుమార్‌కు కూడా చోటు
- నవంబర్ 6, 11 తేదీల్లో రెండు దశల్లో బీహార్ ఎన్నికల పోలింగ్
- ‘ఇండియా’ కూటమి సీఎం అభ్యర్థిగా తేజస్వి యాదవ్‌ను ప్రకటించిన విపక్షాలు

వివరాలు 2లో..

## నీటి అడుగున నిఘా కోసం దెయ్యం రోబో.. చైనా శాస్త్రవేత్తల అద్భుతం!

- సముద్ర గర్భంలో రహస్య మిషన్ల కోసం జెల్లీఫిష్ రోబో
- చైనా శాస్త్రవేత్తలు అభివృద్ధి చేసిన ‘అండర్‌వాటర్ ఫాంటమ్’
- నిజమైన జెల్లీఫిష్‌ను పూర్తిగా పోలిన పారదర్శక నిర్మాణం
- కెమెరా, ఏఐ చిప్‌తో లక్ష్యాలను గుర్తించగల సామర్థ్యం
- సముద్ర జీవులకు ఎలాంటి హాని లేకుండా పర్యవేక్షణ
- నార్త్‌వెస్టర్న్ పాలిటెక్నికల్ యూనివర్సిటీ పరిశోధకుల ఆవిష్కరణ



పెన్ పవర్ డెస్క్:సముద్ర గర్భంలో రహస్య ఆపరేషన్లు, నిఘా కార్యకలాపాల కోసం చైనా శాస్త్రవేత్తలు ఒక ప్రత్యేకమైన రోబోను అభివృద్ధి చేశారు. చూడ టానికి అచ్చం నిజమైన జెల్లీఫిష్ లా కనిపించే ఈ రోబోను “అండర్‌వాటర్ ఫాంటమ్” (కనిపించని దెయ్యం) అని పిలుస్తున్నారు. సముద్ర పర్యావరణానికి, జీవులకు ఎలాంటి

వివరాలు 2లో..

## ఆ మూడు రోజులు తీవ్ర గాలులు, అత్యంత భారీ వర్షాలు ఉంటాయి



- రాష్ట్రానికి పొంచి ఉన్న ‘మొంథా’ తుపాను ప్రమాదం
- విపత్తుల నివారణపై మంత్రి అనిత ఉన్నతస్థాయి సమీక్ష
- ఈ నెల 27, 28, 29 తేదీల్లో అత్యంత భారీ వర్షాల సూచన
- అధికారులంతా అప్రమత్తంగా ఉండాలని ప్రభుత్వం ఆదేశం
- లోతట్టు ప్రాంతాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించాలని సూచన
- మత్స్యకారులు సముద్రంలోకి వెళ్లవద్దని హెచ్చరిక జారీ

వివరాలు 2లో..

# ఆ మూడు రోజులు తీవ్ర గాలులు, అత్యంత భారీ వర్షాలు ఉంటాయి

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి 'మొంథా' తుపాను ప్రమాదం పొంచి ఉన్న నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం అప్రమత్తమైంది. తుపాను సన్నద్ధతపై రాష్ట్ర హెూం, విపత్తుల నిర్వహణ శాఖ మంత్రి అనిత ఉన్నతాధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. విపత్తుల నిర్వహణ సంస్థ కార్యాలయంలో జరిగిన ఈ సమావేశంలో స్పెషల్ సీఎస్ సాయి ప్రసాద్, పోలీస్, ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్ ఉన్నతాధికారులు, వివిధ శాఖల ప్రతినిధులు పాల్గొన్నారు.
ఈ సందర్భంగా విపత్తుల నిర్వహణ సంస్థ (ఏపీఎస్డీఎంఏ) ఎండీ ప్రఖర్ జైన్, రాబోయే 'మొంథా' తుపాను గమనం, తీవ్రత, దానివల్ల ప్రభావితమయ్యే జిల్లాల వివరాలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. తుపాను ప్రభావం తీవ్రంగా ఉండే అవకాశం ఉన్నందున, అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేస్తూ సంసిద్ధంగా ఉండాలని మంత్రి అనిత ఆదేశించారు. ముఖ్యంగా ఈ నెల 27, 28, 29 తేదీల్లో రాష్ట్రంలో తీవ్రమైన గాలులతో పాటు అత్యంత భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని మంత్రి తెలిపారు. ఈ నేపథ్యంలో ఎటువంటి ప్రాణ, ఆస్తి నష్టం జరగకుండా పటిష్టమైన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. "లోతట్టు ప్రాంతాల ప్రజలను ముందుగానే గుర్తించి సురక్షిత ప్రాంతాలకు తరలించాలి. తీర ప్రాంత ప్రజలను నిరంతరం అప్రమత్తం చేయాలి. మత్స్యకారులు ఎవరూ సముద్రంలోకి వేటకు వెళ్లకుండా కఠినమైన చర్యలు తీసుకోవాలి" అని మంత్రి అనిత స్పష్టం చేశారు. తుపాను ప్రభావిత ప్రాంతాల్లో సహాయక చర్యల కోసం ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్ బృందాలను సిద్ధంగా ఉంచాలని, అత్యవసర పరిస్థితులను ఎదుర్కొనేందుకు కంట్రోల్ రూమ్‌లను ఏర్పాటు చేయాలని ఆమె సూచించారు. ప్రభుత్వం అన్ని విధాలుగా సిద్ధంగా ఉందని, ప్రజలు కూడా అధికార యంత్రాంగానికి సహకరించి, సురక్షితంగా ఉండాలని ఆమె విజ్ఞప్తి చేశారు.




## జగన్ అరెస్ట్ బీజేపీ లక్ష్యం...ఇదే ఖాయం !

ఏపీ మాజీ సీఎం వైసీపీ అధినేత వైఎస్ జగన్ ని అరెస్ట్ చేయాలని ఎవరికి ఉంటుంది అంటే ఎక్కువ మంది చెప్పే మాట టీడీపీకే అని. ఎందుకంటే తెలుగుదేశం పార్టీకి వైసీపీకి మధ్య హెూరా హెూరీ పోరు ఉంటుంది. అధికార మార్పిడి ఈ రెండు పార్టీల మధ్యనే జరుగుతుంది. బీజేపీకి ఏపీలో పెద్దగా బలం అయితే లేదు. ఇక కూటమి కట్టి కొన్ని సీట్లు ఏపీలో గెలుచుకుంది జాతీయ స్థాయిలో అయితే దీర్ఘకాలం బీజేపీ పాలించాలని చూస్తోంది. దానికోసం అన్ని పార్టీలతోనూ సఖ్యతను నెరుపుతోంది. ఏపీ విషయానికి వస్తే అన్నీ పార్టీలు ఎన్డీయే పార్టనర్స్ అనే బీజేపీ ప్రత్యర్థులు అంటారు. వారు అనడమే కాదు, ఏపీలో కనిపిస్తున్న రాజకీయ దృశ్యం అలాగే ఉంది కూడా. ఆ మధ్యన జరిగిన ఉప రాష్ట్రపతి ఎన్నికల్లో ఏపీలో టీడీపీ జనసేనతో పాటు వైసీపీ ఎంపీలు కూడా ఎన్డీయే అభ్యర్థికే ఓటేశాయి.

**కచ్చితంగా అరెస్ట్ :**
ఇదిలా ఉంటే ఏపీ కూటమిలో బీజేపీ తరఫున మంత్రిగా వ్యవహరిస్తున్న సత్య కుమార్ యాదవ్ తాజాగా ఒక ప్రముఖ టీవీ చానల్ తో ఇంటర్వ్యూలో మాట్లాడుతూ జగన్ అరెస్ట్ మీద సంచలన వ్యాఖ్యలు చేశారు. జగన్ ని ఎపుడు అరెస్ట్ చేస్తారు అంటే తొందరలోనే ఏ మాత్రం తడుముకోకుండా సత్య కుమార్ యాదవ్ జవాబు ఇవ్వడం విశేషం. లిక్కర్ స్కాం సహా అనేక విషయాలలో గత వైసీపీ ప్రభుత్వంలో నాయకులు అన్ని విధాలుగా దోచేసి సొంత ఖజానా నింపుకున్నారని ఆయన ఆరోపించారు. అందుకే దీని మీద కూటమి ప్రభుత్వం విచారణ చేయిస్తోంది అని ఆయన అన్నారు.

**సూత్రధారి కూడా :**
లిక్కర్ స్కాం లో ఇప్పటిదాకా పాత్రధారులే అరెస్ట్ అయ్యారని సత్య కుమార్ యాదవ్ చెప్పారు. అయితే ఈ కేసుని మరింత లోతుగా విచారణ చేస్తున్నారు. అది పూర్తి అయినపుడు అన్ని ఆధారాలు లభ్యం అయినపుడు సూత్రధారిని కూడా అరెస్ట్ చేస్తామని ఆయన జగన్ అరెస్టు గురించి హింట్ ఇచ్చారు. ఈ విషయంలో ఎవరికీ ఎలాంటి అనుమానాలు అవసరం లేదని కూడా స్పష్టం చేశారు. బీజేపీ ఏ రకమైన అవినీతిని సహించే ప్రసక్తి లేదని సత్య కుమార్ యాదవ్ గట్టిగా చెప్పారు.

**మద్దతు అన్నది మర్యాదకే :**
ఉప రాష్ట్రపతి ఎన్నికల్లో వైసీపీ నుంచి మద్దతు తీసుకోవడం అన్నది కేవలం మర్యాద కోసమే అని అన్నారు. అది రాజ్యాంగబద్ధమైన పదవి అన్నది అంతా గుర్తు ఉంచుకోవాలని అన్నారు. రాజకీయాలతో సంబంధం లేని పదవి కోసం ఏకాభిప్రాయం కోసం బీజేపీ తన వంతుగా ప్రయత్నం చేసింది అన్నారు. ఈ విషయంలో కేవలం వైసీపీని మాత్రమే మద్దతు కోరలేదని మమతా బెనర్జీ వామపక్షాలు మజ్లిస్ పార్టీ ఇలా అందరికీ అడిగామని అన్నారు. రాజ్యాంగ పదవి విషయంలో పోటీ ఉండకూడదు అన్నది బీజేపీ విధానం అని ఆయన చెప్పారు. అంతమాత్రం చేత వైసీపీతో ఏదో తెర వెనక బంధం ఉందని ఎవరూ అనుకోవాల్సిన అవసరం అయితే లేదని ఆయన స్పష్టం చేశారు.

**తీవ్ర వ్యాఖ్యలు :**
వైసీపీ మీద సత్య కుమార్ యాదవ్ టీడీపీ తరహాలోనే తీవ్ర వ్యాఖ్యమే చేశారు. రాష్ట్రాన్ని అన్ని విధాలుగా నష్టపరచారని అయిదేళ్ళ పాలనలో అన్యాయం జరిగిందని అన్నారు. అందుకే వైసీపీ విషయంలో బీజేపీ కూడా ఏ విధమైన సాఫ్ట్ కార్నర్ చూపించేది ఉండదని అన్నారు. కూటమిలోని టీడీపీ సహా ఇతర మిత్రులతో పాటు బీజేపీ కూడా జగన్ అరెస్టుని నూరు శాతం కోరుకుంటోందని అయితే అన్ని ఆధారాలు లభించిన తరువాతనే ఏదైనా జరుగుతుందని ఆయన చెప్పడం విశేషం. ఒక విధంగా ఒక బీజేపీ కీలక నేత జగన్ కి ఫుల్ యాంటీగా ఆయన అరెస్టుని కోరుకుంటూ స్టేట్మెంట్ ఇవ్వడం అంటే ఒక సంచలనంగానే చెప్పాల్సి ఉంది. చూడాలి మరి ఏమి జరుగుతుందో.

## నీటి అడుగున నిఘా కోసం దెయ్యం రోబో.. చైనా శాస్త్రవేత్తల అద్భుతం!

- మొదటి పేజి తరువాయి

హాని కలగకుండా ఇది తన పని తాను చేసుకుపోవడం దీని ప్రత్యేకత. చైనాలోని నార్త్‌వెస్టర్న్ పాలిటెక్నికల్ యూనివర్సిటీకి చెందిన పరిశోధకుడు టావో కాయ్ నేతృత్వంలోని బృందం ఈ బయోనిక్ జెల్లీఫిష్‌ను రూపొందించింది. హైడ్రోజెల్ ఎలక్ట్రోడ్ అనే ప్రత్యేక పదార్థంతో దీని పారదర్శక శరీరాన్ని, టెంటకిల్స్‌ను తయారు చేశారు. ఇది నీటిలో కదులుతున్నప్పుడు నిజమైన జెల్లీఫిష్‌కు, దీనికి తేడాను గుర్తించడం చాలా కష్టం. 120 మిల్లీమీటర్ల వ్యాసం, కేవలం 56 గ్రాముల బరువుతో ఇది చాలా కాంపాక్ట్‌గా ఉంటుంది. ఈ రోబో పనితీరు గురించి టావో కాయ్ వివరిస్తూ, "ఇది చాలా తక్కువ విద్యుత్‌ను వినియోగించుకుంటుంది. దాదాపు శబ్దం చేయకుండా పనిచేస్తుంది. దీని స్వరూపం నిజమైన జీవిలాగే ఉండటం వల్ల సముద్ర గర్భంలో రహస్య నిఘాకు, సున్నితమైన పర్యావరణ వ్యవస్థలను పరిశీలించడానికి, నీటి అడుగున ఉన్న నిర్మాణాలను కచ్చితత్వంతో తనిఖీ చేయడానికి ఇది ఎంతగానో ఉపయోగపడుతుంది" అని సైన్స్ అండ్ టెక్నాలజీ డైలీకి తెలిపారు. ఈ రోబోలో ఒక కెమెరా, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) చిప్‌ను అమర్చారు. మెషిన్ లెర్నింగ్ ద్వారా ఇది నీటి అడుగున ఉన్న లక్ష్యాలను స్వయంగా గుర్తించగలదు. జెల్లీఫిష్ నాడీ సంకేతాలను అనుకరించే ఎలక్ట్రోస్టాటిక్ హైడ్రాలిక్ యాక్యుయేటర్ సాయంతో ఇది కదులుతుంది. ఇటీవలే చైనా ప్రభుత్వ బ్రాడ్‌కాస్టర్ సీసీటీవీలో ప్రసారమైన ఒక సైన్స్ కార్యక్రమంలో ఈ రోబో సామర్థ్యాలను ప్రదర్శించారు. నీటి ప్రవాహంలో మార్పులు వచ్చినా స్థిరంగా ఉండటం, క్లౌన్‌ఫిష్ వంటి నిర్దిష్ట జీవులను కచ్చితత్వంతో గుర్తించడం వంటివి చేసి చూపించారు. నార్త్‌వెస్టర్న్ పాలిటెక్నికల్ యూనివర్సిటీ రోబోటిక్స్, ఏరోస్పేస్ రంగంలో అత్యాధునిక పరిశోధనలకు ప్రసిద్ధి చెందింది. పక్షులు, కీటకాలను పోలిన రోబోలను తయారు చేయడంలో ఈ సంస్థకు ప్రత్యేక గుర్తింపు ఉంది. సముద్ర గర్భంలో అన్వేషణకు సంబంధించిన ఇంధన సామర్థ్యం, నిశ్శబ్ద పనితీరు వంటి సవాళ్లను అధిగమించడంలో ఈ జెల్లీఫిష్ రోబో ఒక కీలక ముందడుగు అని నిపుణులు భావిస్తున్నారు.

తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. జగన్ ప్రవర్తనలో స్పష్టమైన తేడా కనిపిస్తోందని, ఆయనకు వెంటనే వైద్యం చేయించాలని సలహా ఇచ్చారు. "జగన్ లో ఏదో తేడా కనిపిస్తోంది. భారతమ్మా.. వెంటనే ట్రీట్మెంట్ చేయించండి. జగన్ రెడ్డిలో నాకు ఏదో స్పష్టమైన తేడా కనిపిస్తోంది. ఒకప్పుడు నందమూరి బాలకృష్ణ అభిమానిగా ఆయన బ్యానర్లు, ఫ్లెక్సీలు మోసినోడు... ఇప్పుడు తాడేపల్లి ప్యాలెస్ లో కూర్చుని విచిత్రంగా వ్యవహరిస్తున్నాడు. దమ్ముంటే అసెంబ్లీకి రావాలి... కానీ ఆ దమ్ము లేదు. తాడేపల్లి ప్యాలెస్ లో కూర్చుని నోటికొచ్చినట్టు మాట్లాడుతాడు. రెండున్నర గంటలు ఆపకుండా అబద్ధాలతో ప్రెస్ మీట్ నిర్వహించే రాజకీయ నాయకుడు దేశంలోనే కాదు... ప్రపంచంలోనే ఉండరేమో! పబ్లిక్ మీటింగుల్లో ఒక గంట స్పీచ్ ఇచ్చే వారిని చూశాం కానీ... ఇలా ప్రెస్ పెట్టే వారిని ఎప్పుడూ చూడలేదు. అరగంట అసెంబ్లీలో కూర్చోలేని పెద్దమనిషి ప్రెస్ మీట్లో రెండున్నర గంటలు కూర్చుంటాడు. జగన్ రెడ్డిలో చాదస్తం పెరగడం కాదు... కచ్చితంగా ఏదో తేడా ఉంది. ఆపకుండా రెండున్నర గంటలు ఒక్క నిజం లేకుండా పచ్చి అబద్ధాలు మాట్లాడి రికార్డు సృష్టించాడు. కూటమి ప్రభుత్వం రాష్ట్రానికి ఏదైనా సాధిస్తే తన బ్లూ మీడియాలో వ్యతిరేకిస్తాడు... ఆ మరుసటి రోజు అది తెచ్చింది తానే అంటాడు. ఇలాంటి రాజకీయ నాయకుడిని గత 50 ఏళ్ల చరిత్రలో ఎప్పుడూ చూడలేదు. జగన్ రెడ్డి ఒక ప్రత్యేకమైన క్యారెక్టర్... తల్లి, చెల్లి ఆయనకు దూరంగా ఉన్నారు. కనీసం భారతమ్మ అయినా ఆసుపత్రికి తీసుకెళ్లి బ్రెయిన్ టెస్ట్ చేయించాలి. నాకైతే మాత్రం ఆయనలో ఏదో తేడా స్పష్టంగా కనిపిస్తోంది. వెంటనే మంచి ట్రీట్మెంట్ చేయించాలని నా సలహా" అంటూ సోమిరెడ్డి వ్యంగ్యాస్త్రాలు సంధించారు.

## బీహార్ ప్రచారానికి కాంగ్రెస్ సిద్ధం...

బీహార్ అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ ప్రచార కార్యక్రమాలను ముమ్మరం చేసింది. తొలి దశ ఎన్నికల కోసం 40 మంది స్టార్ క్యాంపెయినర్లతో కూడిన జాబితాను ఆదివారం విడుదల చేసింది. ఈ జాబితాలో కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, అగ్రనేతలు సోనియా గాంధీ, రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ వాద్రాలకు చోటు కల్పించింది. పార్టీ తరఫున ప్రచారం చేయనున్న ప్రముఖులలో కన్హయ్య కుమార్, స్వతంత్ర ఎంపీ పప్పూ యాదవ్ (రాజేష్ రంజన్) కూడా ఉన్నారు. వీరితో పాటు ఏఐసీసీ ప్రధాన కార్యదర్శులు కేసీ వేణుగోపాల్, భూపేష్ బఘేల్, సచిన్ పైలట్, రణ్‌దీప్ సుర్జేవాలా, సయ్యద్ నసీర్ హుస్సేన్ వంటి కీలక నేతలు బిహార్‌లో ప్రచారం నిర్వహించనున్నారు. రాజస్థాన్ మాజీ సీఎం అశోక్ గెహ్లాట్, హిమాచల్ ప్రదేశ్ ముఖ్యమంత్రి సుఖ్విందర్ సింగ్ సుఖు, దిగ్విజయ్ సింగ్, అధీర్ రంజన్ చౌదరి, మీరా కుమార్, తారిఖ్ అన్వర్ కూడా ఈ జాబితాలో ఉన్నారు. బీహార్ కాంగ్రెస్ వ్యవహారాల ఇన్‌చార్జి కృష్ణ అల్లవారపు, పీసీసీ అధ్యక్షుడు రాజేష్ రామ్, సీనియర్ నేతలు గౌరవ్ గొగోయ్, మహమ్మద్ జావేద్, అఖిలేశ్ ప్రసాద్ సింగ్ వంటి స్థానిక నేతలకు కూడా ప్రచార బాధ్యతలు అప్పగించారు. బీహార్ అసెంబ్లీ ఎన్నికలు
నవంబర్ 6, 11 తేదీల్లో రెండు దశల్లో జరగనుండగా, నవంబర్ 14న ఓట్ల లెక్కింపు చేపడతారు. ఆర్జేడీ, కాంగ్రెస్, వామపక్షాలు భాగస్వాములుగా ఉన్న 'ఇండియా' కూటమి, తమ ముఖ్యమంత్రి అభ్యర్థిగా ఆర్జేడీ నేత తేజస్వి యాదవ్‌ను ఇప్పటికే ప్రకటించిన విషయం తెలిసిందే.

## కొమురం భీమ్ చరిత్ర తెలుసుకోండి.. మన్ కీ బాత్ లో యువతకు ప్రధాని మోదీ పిలుపు

- మొదటి పేజి తరువాయి

నిజాం అధికారిని చంపి, అరెస్టు నుంచి తప్పించు కున్నాడు. నేను మాట్లాడేది కొమురం భీమ్ గురించే. ఈ నెల 22న ఆయన జయంతి జరిగింది. ఎంతో మంది హృదయాల్లో చెరగని ముద్ర వేసిన భీమ్ గురించి యువత తెలుసు కోవాలి' అని మన్ కీ బాత్ బాత్ లో పిలుపునిచ్చారు. పండుగల సమయంలో దేశ ప్రజలంతా స్వదేశీ ఉత్పత్తులనే కొనుగోలు చేయాలని ప్రధాని నరేంద్రమోదీ విజ్ఞప్తి చేశారు. మన పండుగలు సామాజిక ఐక్యతకు ఉదాహరణ అని చెప్పారు. ఆపరేషన్ సిందూర్ సమయంలో సాయుధ దళాలు, నక్సల్ వ్యతిరేక కార్యకలాపాల్లో ప్రభు త్వం సాధించిన విజయాన్ని ప్రశంసించారు. మానవ శ్రేయస్సుకు
ఉపయోగపడే విధంగా దేశ ప్రజలంతా మొక్కలు నాటాలని, మన గ్రంథాలలో ఇదే విషయాన్ని వివరించారని గుర్తు చేశారు. ఈ నెల 31న జరగనున్న సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతిని గుర్తు చేసుకున్న పీఎం.. ఆ రోజున దేశ వ్యాప్తంగా నిర్వహిస్తున్న ఐక్యతా పరుగు కార్యక్రమంలో అందరూ పాల్గొనాలని కోరారు.

## 8 నెలల్లో 8 యుద్ధాలు ఆపేశా.. త్వరలో పాక్-ఆఫ్ఘాన్ వివాదం ముగిస్తా

- మొదటి పేజి తరువాయి

కూడా పరిష్కరిస్తానని అతి విశ్వాసం ప్రదర్శించారు. ఆదివారం (అక్టోబర్ 27) మలేషియాలోని కౌలాలంపూర్‌లో జరిగిన ASEAN శిఖరాగ్ర సమావేశం సందర్భంగా థాయిలాండ్-కంబోడియా దేశాలు శాంతి ఒప్పందంపై సంతకాలు చేశాయి. ఈ సందర్భంగా ట్రంప్ మాట్లాడుతూ.. తన నాయకత్వంలో ఇప్పటికే ఎనిమిది యుద్ధాలు ముగించానని చెప్పారు. పాకిస్తాన్, ఆఫ్ఘనిస్తాన్ మధ్య కూడా త్వరగా శాంతిని తీసుకువస్తానని.. ఆ రెండు దేశాల అధినేతలు తనకు చాలా బాగా తెలుసని పేర్కొన్నారు. ఎనిమిది నెలల్లో 8 యుద్ధాలు ముగించడం అనేది గతంలో ఎప్పుడూ జరగలేదని.. ఇకమీదట కూడా ఇది సాధ్యం కాదని పగల్భాలు పలికారు. యుద్ధాలను ముగించడం అనేది ఒక గొప్ప పనిగా తాను భావిస్తున్నానని.. లక్షలాది మంది ప్రాణాలను కాపాడగలిగితే అది గొప్ప కృషి అవుతుందన్నారు. ఒక యుద్ధాన్ని పరిష్కరించిన ఏ అధ్యక్షుడి గురించి తాను ఆలోచించలేనని.. వాళ్లు కేవలం యుద్ధాలను ప్రారంభిస్తారని.. వాటిని పరిష్కరించరన్నారు. కాగా, ట్రంప్ తాను ఆపానని చెప్పుకుంటున్న 8 యుద్ధాల్లో ఇండియా, పాక్ వివాదం కూడా ఒకటి. కానీ ట్రంప్ ఆరోపణలను భారత్ ఎప్పటికప్పుడూ తిప్పికొట్టింది. ఇండియా, పాక్ మధ్య కాల్పుల విరమణ ఒప్పందంలో మూడో వ్యక్తి లేదా దేశ ప్రమేయం లేదని ట్రంప్ వ్యాఖ్యలకు కౌంటర్ ఇచ్చింది. ఇండియా ఎన్నోసార్లు ఖండించినప్పటికీ.. ఇండియా, పాక్ వార్ తానే ఆపానని డప్పు కొట్టుకుంటున్నారు.

## ఇంకెవరి దగ్గర ఈ క్షిపణి లేదు... విజయవంతంగా పరీక్షించాం

- మొదటి పేజి తరువాయి

యుద్ధాన్ని పర్యవేక్షిస్తున్న జనరల్స్‌తో సమావేశమ య్యారు. ఈ సందర్భంగా రష్యా సైనిక దళాల చీఫ్ ఆఫ్ జనరల్ స్టాఫ్ వాలెరీ గెరాసిమోవ్ మాట్లాడుతూ.. ఈ క్షిపణి పరీక్ష సమయంలో అణుశక్తితో ఏకధాటిగా 15 గంటల పాటు గాల్లో ప్రయాణించిందని, మొత్తం 14,000 కిలోమీటర్ల దూరాన్ని చేరుకుందని పుతిన్‌కు వివరించారు. ఈ క్షిపణికి దాదాపు అపరిమితమైన పరిధి ఉందని, దాని ప్రయాణ మార్గాన్ని అంచనా వేయడం అసాధ్యమని ఆయన తెలిపారు.
నాటో దేశాలు '%బూజ-శ%-9 స్కైఫాల్' అని పిలుస్తున్న ఈ బురవెస్నిక్ క్షిపణి గురించి పుతిన్ మాట్లాడుతూ, "ఇది ప్రపంచంలో మరెవరి దగ్గరా లేని ఒక ప్రత్యేకమైన ఆయుధం. ఒకప్పుడు ఇలాంటి క్షిపణి తయారీ అసాధ్యమని మా నిపుణులే చెప్పారు. కానీ ఇప్పుడు కీలకమైన పరీక్షలు పూర్తయ్యాయి" అని అన్నారు. ఈ ఆయుధాన్ని మోహరించడానికి అవసరమైన మౌలిక సదుపాయాలను సిద్ధం చేయాలని ఆయన జనరల్ గెరాసిమోవ్‌ను ఆదేశించారు. 2001లో యాంటీ-బాలిస్టిక్ మిస్సైల్ ఒప్పందం నుంచి అమెరికా ఏకపక్షంగా వైదొలగడం, నాటో కూటమిని విస్తరించడం వంటి చర్యలకు ప్రతిస్పందనగా 2018లోనే పుతిన్ ఈ క్షిపణి గురించి తొలిసారి ప్రకటించారు. ఉక్రెయిన్‌కు అమెరికా అత్యాధునిక ఆయుధాలు, నిఘా సమాచారం అందిస్తున్న నేపథ్యంలో, రష్యాపై దాడి చేస్తే తీవ్రమైన పరిణామాలు ఉంటాయని హెచ్చరించేందుకే ఈ పరీక్షను సరైన సమయంలో నిర్వహించినట్లు స్పష్టమవుతోంది.

## ఒకప్పుడు బాలకృష్ణ అభిమానిగా బ్యానర్లు మోసినోడు ఇప్పుడు చిత్రంగా ప్రవర్తిస్తున్నాడు: జగన్ పై సోమిరెడ్డి ఫైర్

- మొదటి పేజి తరువాయి

దమ్ముంటే అసెంబ్లీకి రావాలి... కానీ ఆ దమ్ము లేదు. తాడేపల్లి ప్యాలెస్ లో కూర్చుని నోటికొచ్చినట్టు మాట్లాడుతాడు. రెండున్నర గంటలు ఆపకుండా అబద్ధాలతో ప్రెస్ మీట్ నిర్వహించే రాజకీయ నాయకుడు దేశంలోనే కాదు... ప్రపంచంలోనే ఉండరేమో! పబ్లిక్ మీటింగుల్లో ఒక గంట స్పీచ్ ఇచ్చే వారిని చూశాం కానీ... ఇలా ప్రెస్ పెట్టే వారిని ఎప్పుడూ చూడలేదు. అరగంట అసెంబ్లీలో కూర్చోలేని పెద్దమనిషి ప్రెస్ మీట్లో రెండున్నర గంటలు కూర్చుంటాడు. జగన్ రెడ్డిలో చాదస్తం పెరగడం కాదు... కచ్చితంగా ఏదో తేడా ఉంది. ఆపకుండా రెండున్నర గంటలు ఒక్క నిజం లేకుండా పచ్చి అబద్ధాలు మాట్లాడి రికార్డు సృష్టించాడు.
కూటమి ప్రభుత్వం రాష్ట్రానికి ఏదైనా సాధిస్తే తన బ్లూ మీడియాలో వ్యతిరేకిస్తాడు... ఆ మరుసటి రోజు అది తెచ్చింది తానే అంటాడు. ఇలాంటి రాజకీయ నాయకుడిని గత 50 ఏళ్ల చరిత్రలో ఎప్పుడూ చూడలేదు.
జగన్ రెడ్డి ఒక ప్రత్యేకమైన క్యారెక్టర్... తల్లి, చెల్లి ఆయనకు దూరంగా ఉన్నారు. కనీసం భారతమ్మ అయినా ఆసుపత్రికి తీసుకెళ్లి బ్రెయిన్ టెస్ట్ చేయించాలి. నాకైతే మాత్రం ఆయనలో ఏదో తేడా స్పష్టంగా కనిపిస్తోంది. వెంటనే మంచి ట్రీట్మెంట్ చేయించాలని నా సలహా" అంటూ సోమిరెడ్డి వ్యంగ్యాస్త్రాలు సంధించారు.

## నిర్మలా సీతారామన్ ఏపీ పర్యటన వాయిదా

- మొదటి పేజి తరువాయి

ముందుగా నిర్ణయించిన షెడ్యూల్ ప్రకారం, ఆమె ఈ నెల 28న రాజధాని అమరావతిలో పర్యటించాల్సి ఉంది. బంగాళాఖాతంలో కొనసాగుతున్న తీవ్ర వాయుగుండం తుపానుగా బలపడి, ఈ నెల 28వ తేదీన ఉత్తర కోస్తాంధ్రలో తీరం దాటుతుందని వాతావరణ శాఖ అంచనా వేస్తోంది. ఈ తుపాను ప్రభావంతో శ్రీకాకుళం నుంచి చిత్తూరు వరకు పలు జిల్లాల్లో భారీ వర్షాలు కురుస్తాయని, అధికార యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలని హెచ్చరికలు జారీ అయ్యాయి. ఈ నేపథ్యంలోనే కేంద్రమంత్రి పర్యటన వాయిదా వేశారు. నిర్మలా సీతారామన్ అమరావతిలో ఒకే రోజున 12 జాతీయ బ్యాంకుల ప్రాంతీయ ప్రధాన కార్యాలయాలకు శంకుస్థాపన చేయాల్సి ఉంది. ఇందుకు సంబంధించిన ఏర్పాట్లు కూడా పూర్తయ్యాయి. అయితే, తాజా వాతావరణ పరిస్థితుల దృష్ట్యా ఈ కార్యక్రమాన్ని వాయిదా వేయడమే సరైనదని భావించారు. త్వరలోనే పర్యటనకు సంబంధించిన కొత్త తేదీని ఖరారు చేసే అవకాశం ఉందని సంబంధిత వర్గాలు వెల్లడించాయి.

## మావోయిస్టు పార్టీకి మరో బిగ్ షాక్.. 71 మంది నక్సలైట్లు సరెండర్

- మొదటి పేజి తరువాయి

అయ్యారు. లొంగిపోయిన వారు కాంకేర్, నారాయణ్ పూర్ జిల్లాలకు చెందిన మావోయిస్టులుగా తెలుస్తోంది. ఇందులో డివిజన్ కమిటీ నాయకులు, పలువురు ముఖ్య నేతలు ఉన్నట్లు సమాచారం. కాంకేర్ ప్రాంతం నుంచి 50 మంది, నారాయణ్ పూర్ జిల్లాలో 21 మంది.. మొత్తం 71 మంది జనజీవన స్రవంతిలో కలిసిపోయారు. సరెండర్ అయినవారిలో13 మంది మహిళా నక్సల్స్ కూడా ఉన్నట్లు సమాచారం. లొంగిపోయిన నక్సలైట్లు 18 ఆయుధాలను ప్రభుత్వానికి అప్పగించినట్లు తెలుస్తోంది. కాగా, ఆపరేషన్ కగార్, పార్టీ సుప్రీం కమాండర్ నంబాల మరణం తర్వాత మావోయిస్టు పార్టీ రెండు వర్గాలు చీలిపోయింది. మావోయిస్ట్ పార్టీ సెంట్రల్ కమిటీ, పొలిటిబ్యూరో మెంబర్ మల్లోజుల వేణుగోపాల్ అలియాస్ అభయ్, సెంట్రల్ కమిటీ మెంబర్ ఆశన్న అలియాస్ సతీష్ ఆయుధాలు వీడి జనజీవన స్రవంతిలో కలవాలని నిర్ణయం తీసుకోగా.. మరో వర్గం మాత్రం ఆయుధాలు వీడే ప్రసక్తే లేదని ప్రకటించాయి. ఈ క్రమంలో మల్లోజుల, ఆశన్న గన్ డౌన్ చేసి పోలీసుల ఎదుట లొంగిపోయారు. ఈ దెబ్బ నుంచి పూర్తిగా తేరుకోకముందే మరో 71 మంది మల్లోజుల, ఆశన్న బాటలోనే నడవడంతో మావోయిస్టు పార్టీకి ఊహించని ఎదురు దెబ్బ తగిలినట్లైంది.

## మొంథా తుపాన్.. అప్రమత్తమైన ఏపీ ప్రభుత్వం

- మొదటి పేజి తరువాయి

తీవ్రమైన తుపానుగా మారుతుందని, ఈ సమయంలో ఎక్కడా ఎలాంటి ప్రాణ, ఆస్తి నష్టం జరగకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

**సోషల్ మీడియాను వాడుకోవాలి..**
మచిలీపట్నం నుంచి కాకినాడ వరకు తుపాన్ తీవ్ర ప్రభావం చూపిస్తుందని, ఎప్పటికప్పుడు ప్రజలను అప్రమత్తం చేసేలా సమాచార వ్యవస్థలు సిద్ధంగా ఉండాలని సీఎం చెప్పారు. ఎస్ఎంఎస్ అలర్ట్స్, సోషల్ మీడియా, ఐవీఆర్ఎస్ కాల్స్, వాట్సాప్‌ల ద్వారా ప్రజలకు ముందస్తుగా హెచ్చరికలు పంపించాలన్నారు. గ్రామ స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు తుపాన్ ప్రభావంపై ఎప్పటికప్పుడు సమాచారం వేగంగా చేరవేయాలని, నష్ట నివారణ చర్యలు చేపట్టాలని ముఖ్యమంత్రి సూచించారు.

**రంగంలోకి ఎస్డీఆర్ఎఫ్, ఎన్డీఆర్ఎఫ్ బృందాలు**
తీర జిల్లాలలో ఇప్పటికే ఎస్డీఆర్ఎఫ్, ఎన్డీఆర్ఎఫ్ బృందాలు మోహరించామని వెల్లడించిన ముఖ్యమంత్రి.. తుపాన్‌పై ప్రెడిక్టివ్ మోడల్, రియల్ టైమ్ డేటా ఆధారంగా విశ్లేషణ చేస్తున్నామన్నారు. రిజర్వాయర్లు, ఇరిగేషన్ ప్రాజెక్టుల్లో నీటిమట్టాలను నిరంతరం పర్యవేక్షించి అందుకు అనుగుణంగా కార్యాచరణ అమలు చేయాలని అధికారులకు సూచించారు.

**విద్యుత్, తాగునీటి సరఫరాకు అంతరాయం కలగవద్దు**
రాష్ట్రవ్యాప్తంగా 27,000 సెల్ టవర్లను డీజిల్ జనరేటర్లతో సిద్ధం చేశామని ముఖ్యమంత్రి చంద్రబాబు చెప్పారు. విద్యుత్, టెలికాం, తాగునీటి సరఫరా వ్యవస్థకు ఎలాంటి అంతరాయం లేకుండా కొనసాగేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు నిర్దేశించారు. సముద్ర తీర ప్రాంత ప్రజలను తక్షణమే సమీపంలోని తుఫాన్ రక్షణ కేంద్రాలకు తరలించి పునరావాసం కల్పించాలని సూచించారు. తుఫాన్ తీవ్రతను బట్టి విద్యా సంస్థలకు ఆయా జిల్లాల కలెక్టర్లు సెలవులు ప్రకటించాలన్నారు. రహదారులు, చెరువులు, కాలువ గట్లు కోతకు గురైతే తక్షణం మరమ్మతులు చేసేలా సిద్ధంగా ఉండాలన్నారు. చెట్లు కూలిపోయినా, కొమ్మలు విరిగిపడినా వాటిని తొలగించడానికి అవసరమైన పవర్ సా, క్రేన్‌లు, జేసీబీలు ప్రతీ సబ్ డివిజన్ స్థాయిలో సిద్ధం చేయాలని, డ్రోన్ల ద్వారా సహాయక చర్యలు చేపట్టేలా ఉండాలని ముఖ్యమంత్రి అన్నారు.

**ఎమర్జెన్సీ వాహనాలు సిద్ధం**
తుపాన్ రక్షణ చర్యలపై ఇప్పటివరకు 11 సార్లు సమీక్షా సమావేశాలు నిర్వహించామని అధికారులు ముఖ్యమంత్రికి తెలిపారు. జాతీయ రహదారులపై అత్యవసర పరిస్థితులను ఎదుర్కొనేందుకు వాహనాలు సిద్ధం చేశామని, రాష్ట్రవ్యాప్తంగా 851 జేసీబీలు, అలాగే క్రేన్‌లు - పవర్ సాలు 757 అందుబాటులో ఉంచామని వెల్లడించారు.

**సముద్రంలోని పడవలను వెనక్కి పిలిపించాలి**
పంటనష్టం వివరాలను స్పష్టంగా తెలుసుకునేలా వ్యవసాయ శాఖ-ఆర్టీజీ వ్యవస్థ సమన్వయంతో పని చేయాలని ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించారు. ఇంకా సముద్రంలోనే ఉన్న 82 మెకనైజ్డ్ పడవలు, 37 మోటరైజ్డ్ పడవలను సురక్షితంగా తీరానికి రప్పించే చర్యలు తీసుకోవాలన్నారు. ఈసారి మొంథా తుపాన్ ను సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు వివిధ జిల్లాలకు ఇప్పటికే ప్రత్యేక అధికారులను నియమించామని.. ప్రతీ శాఖ, ప్రతీ విభాగం సమన్వయంతో పనిచేయాలని ముఖ్యమంత్రి నిర్దేశించారు. ప్రజల ఆస్తి, ప్రాణ, మౌలిక సదుపాయాల రక్షణకు ప్రభుత్వ యంత్రాంగం బాధ్యత తీసుకోవాలని సీఎం స్పష్టం చేశారు.

## ధర్మవరం నియోజకవర్గ అభివృద్ధి పనులపై మంత్రి సత్యకుమార్ యాదవ్ సమీక్ష




ధర్మవరం,పెన్ పవర్ అక్టోబర్ 26:ఇ ధర్మవరం ఎన్డీఏ కార్యాలయంలో శనివారం రాత్రి రాష్ట్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్, రెవెన్యూ శాఖ అధికారులతో కలిసి నియోజకవర్గ అభివృద్ధి కార్యక్రమాల పురోగతిపై విస్తృత సమీక్ష సమావేశం నిర్వహించారు. సమీక్ష సందర్భంగా మంత్రి గారు మాట్లాడుతూ ు ధర్మవరం నియోజకవర్గ అభివృద్ధి పట్ల మన బాధ్యత అత్యంత కీలకమైనది. ప్రతి గ్రామం, ప్రతి వార్డు ప్రజలకు అభివృద్ధి ఫలాలు చేరేలా అధికారులు ప్రణాళికాబద్ధంగా పనిచేయాలి" అని ఆదేశించారు. మంత్రి సత్యకుమార్ యాదవ్ అధికారులను ఉద్దేశించి ప్రతి పంచాయతీ స్థాయిలో జరుగుతున్న రోడ్డు, డ్రైనేజీ, నీటి సరఫరా, హౌసింగ్ మరియు విద్యా సంబంధిత పనులపై తక్షణ రిపోర్టులు సమర్పించాలని, ఆలస్యానికి చోటు ఇవ్వవద్దని కఠినంగా సూచించారు. ప్రజల సమస్యలను వినడమే కాదు, వాటికి సమాధానం చూపించడం మన విధి. అధికారులు ప్రజలకు అందుబాటులో ఉండాలి. ధర్మవరం అభివృద్ధి క్రమంలో ప్రభుత్వం కేటాయించిన నిధులను పారదర్శకంగా వినియోగించాలి. ప్రతి పనికి నాణ్యత ప్రధాన ప్రమాణంగా ఉండాలి అని స్పష్టం చేశారు. మంత్రి సత్యకుమార్ యాదవ్ సమావేశం ముగింపులో ధర్మవరం అభివృద్ధి అంటే నాకో వ్యక్తిగత లక్ష్యం కాదుబీ ఇది మనందరి బాధ్యత. ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకోవడమే నా ధ్యేయం. ఈ నియోజకవర్గాన్ని రాష్ట్రంలో అభివృద్ధికి ఆదర్శంగా తీర్చిదిద్దడమే నా లక్ష్యం అని అన్నారు.


# పెన్ పవర్
వై.ఎస్.ఆర్. కడప
అన్నమయ్య జిల్లా


## 'మొంథా' తుఫాన్ ఎదుర్కొనేందుకు

# యంత్రాంగం సిద్ధం కండి

### – అధికారులతో టెలికాన్ఫరెన్స్‌లో ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశం



**అమరావతి,పెన్ పవర్ అక్టోబర్ 26 :** మొంథా తుఫాన్ రాష్ట్రంపై తీవ్ర ప్రభావం చూపించే అవకాశం ఉండటంతో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధికార యంత్రాంగాన్ని అప్రమత్తం చేశారు. ఈనెల 27, 28, 29 తేదీల్లో తీరప్రాంత జిల్లాల్లో భారీ నుంచి అతిభారీ వర్షాలు, తీవ్రమైన గాలులు వీస్తాయని వాతావరణ శాఖ జారీ చేసిన హెచ్చరికల నేపథ్యంలో ఆదివారం అధికారులతో ముఖ్యమంత్రి టెలికాన్ఫరెన్స్ తీసుకున్నారు. వాయుగుండం 28వ తేదీ ఉదయం నాటికి తీవ్రమైన తుఫానుగా మారుతుందని, ఈ సమయంలో ఎక్కడా ఎటువంటి ప్రాణ-ఆస్తి నష్టం జరగకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. మచిలీపట్నం నుంచి కాకినాడ ప్రాంతం వరకు తుఫాన్ తీవ్ర ప్రభావం చూపిస్తుందని, ఎప్పటికప్పుడు ప్రజలను అప్రమత్తం చేసేలా సమాచార వ్యవస్థలు సిద్ధంగా ఉండాలని సీఎం చెప్పారు. ఎస్ఎంఎస్ అలర్ట్స్, సోషల్ మీడియా, ఐవీఆర్ఎస్ కాల్స్, వాట్సాప్‌ల ద్వారా ప్రజలకు ముందస్తుగా హెచ్చరికలు పంపించాలన్నారు.

గ్రామ స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు తుఫాన్ ప్రభావంపై సమాచారం వేగంగా చేరవేసి, నష్ట నివారణ చర్యలు చేపట్టాలని ముఖ్యమంత్రి సూచించారు. ఎస్డీఆర్ఎఫ్, ఎన్డీఆర్ఎఫ్ బృందాలు ఇప్పటికే తీర జిల్లాలలో మోహరించామని వెల్లడించిన ముఖ్యమంత్రి... తుఫాన్‌పై ప్రెడిక్టివ్ మోడల్, రియల్ టైమ్ డేటా ఆధారంగా విశ్లేషణ చేస్తున్నామన్నారు. రిజర్వాయర్లు, ఇరిగేషన్ ప్రాజెక్టుల్లో నీటిమట్టాలను నిరంతరం పర్యవేక్షించి అందుకు అనుగుణంగా కార్యాచరణ అమలు చేయాలని స్పష్టం చేశారు.

**పవర్ సా, జేసీబీలు, క్రేన్లు సిద్ధం చేయండి :** రాష్ట్రవ్యాప్తంగా 27,000 సెల్ టవర్లను డీజిల్ జనరేటర్లతో సిద్ధం చేశామని ముఖ్యమంత్రి అన్నారు. విద్యుత్, టెలికాం, తాగునీటి సరఫరా వ్యవస్థకు ఎలాంటి అంతరాయం లేకుండా కొనసాగేలా చర్యలు తీసుకోవాలని నిర్దేశించారు. సముద్ర తీర ప్రాంత ప్రజలను తక్షణమే సమీపంలోని తుఫాన్ రక్షణ కేంద్రాలకు తరలించి పునరావాసం కల్పించాలని సూచించారు. తుఫాన్ తీవ్రతను బట్టి విద్యా సంస్థలకు ఆయా జిల్లాల కలెక్టర్లు సెలవులు ప్రకటించాలన్నారు. రహదారులు, చెరువులు, కాలువ గట్లు కోతకు గురైతే తక్షణం మరమ్మతులు చేసేలా సిద్ధంగా ఉండాలన్నారు. చెట్లు కూలిపోయినా, కొమ్మలు విరిగిపడినా వాటిని తొలగించడానికి అవసరమైన పవర్ సా, క్రేన్‌లు, జేసీబీలు ప్రతీ సబ్ డివిజన్ స్థాయిలో సిద్ధం చేయాలని, డ్రోన్ల ద్వారా సహాయక చర్యలు చేపట్టేలా ఉండాలని ముఖ్యమంత్రి అన్నారు. అయితే తుఫాన్ రక్షణ చర్యలపై ఇప్పటివరకు 11 సార్లు సమీక్షా సమావేశాలు నిర్వహించామని అధికారులు ముఖ్యమంత్రికి తెలిపారు. జాతీయ రహదారులపై అత్యవసర పరిస్థితులను ఎదుర్కొనేందుకు వాహనాలు సిద్ధం చేశామని, రాష్ట్రవ్యాప్తంగా 851 జేసీబీలు, అలాగే క్రేన్‌లు – పవర్ సాలు 757 అందుబాటులో ఉంచామని వెల్లడించారు.

**సముద్రంలో పడవలు వెనక్కి రప్పించండి :** మరోవైపు పంటనష్టం వివరాలను స్పష్టంగా తెలుసుకునేలా వ్యవసాయ శాఖ-ఆర్టీజీ వ్యవస్థ సమన్వయంతో పని చేయాలని ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించారు. ఇంకా సముద్రంలోనే ఉన్న 82 మెకనైజ్డ్ పడవలు, 37 మోటరైజ్డ్ పడవలను సురక్షితంగా తీరానికి రప్పించే చర్యలు తీసుకోవాలన్నారు. ఈసారి మొంథా తుఫాన్‌ను సమర్ధవంతంగా ఎదుర్కొనేందుకు వివిధ జిల్లాలకు ఇప్పటికే ప్రత్యేక అధికారులను నియమించామని... ప్రతీ శాఖ, ప్రతీ విభాగం సమన్వయంతో పనిచేయాలని ముఖ్యమంత్రి నిర్దేశించారు. ప్రజల ఆస్తి, ప్రాణ, మౌలిక సదుపాయాల రక్షణకు ప్రభుత్వ యంత్రాంగం బాధ్యత తీసుకోవాలని సీఎం స్పష్టం చేశారు.



## తుఫాన్ నేపథ్యంలో జిల్లా ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

### – జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్.వెంకటేశ్వర్

**తిరుపతి, పెన్ పవర్ అక్టోబర్ 26 :** తుఫాన్ నేపథ్యంలో జిల్లా ప్రజలు అప్రమత్తంగా ఉండాలనిజిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్. వెంకటేశ్వర్ తెలిపారు.ఆదివారం సాయంత్రం గూడూరు డివిజన్,వాకాడు మండలం, బాలిరెడ్డి పాలెం వద్ద గతంలో దెబ్బతిన్న కట్ట మరమ్మతు పనులను పరిశీలించిన అలంకారం పాత్రికేయులతో జిల్లా కలెక్టర్ మాట్లాడారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ బంగాళా ఖాతంలో ఏర్పడిన తుఫాన్ ప్రస్తుతం కాకినాడ-విశాఖ పట్నం తీరానికి దాదాపు 900 కిలోమీటర్ల దూరంలో ఉందన్నారు. ఈ తుఫాన్ రానున్న రెండు రోజులలో ఉత్తర-పశ్చిమ దిశగా కదిలి, కాకినాడ సమీప తీరాన్ని తాకే అవకాశం ఉందని భారత వాతావరణ శాఖ తెలిపిందన్నారు.ఈ తుఫాన్ ప్రభావం కారణంగా ఈనెల 27, 28, 29 అక్టోబర్ తేదీలలో ఆంధ్రప్రదేశ్ తీర ప్రాంత జిల్లాలు అంతటా భారీ నుండి అతి భారీ వర్షాలు పడే అవకాశం ఉందన్నారు.భూమిని తాకే సమయంలో తుఫాన్ గాలి వేగం 90-100 కి.మీ/గం వరకు ఉండవచ్చన్నారు. తిరుపతి జిల్లాలోని కొన్నిమండలాల్లో 60-70 కి.మీ/గం వేగంతో ఈదురుగాలులు వీచే అవకాశం ఉన్నట్లు పేర్కొన్నారు.సోమవారం సాయంత్రం నుంచి 29వ తేదీ వరకు వీలైనంతవరకు జిల్లా లోని ప్రజలు ఇంట్లోనే ఉండాలని జిల్లా కలెక్టర్ విజ్ఞప్తి చేశారు.వర్షాల సమయంలో కాల్వలు, చెరువులు, నదుల వద్దకు వెళ్లరాదని సూచించారు. జిల్లాలో శిథిలావస్థలో ఉన్న ఇళ్లు లేదా భవనాల్లో నివసించే వారు ముందుగానే సురక్షిత ప్రదేశాలకు తరలివెళ్లాలన్నారు.అత్యవసర పరిస్థితుల్లో ప్రజలను పునరావాస కేంద్రాలకు తరలించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయని తెలిపారు.

ఎలక్ట్రిసిటీ, ఇరిగేషన్, ఇంజనీరింగ్ శాఖలు అన్నీ యుద్ధ ప్రాతిపదికన చర్యలు చేపట్టేందుకు సిద్ధంగా ఉన్నాయని పేర్కొన్నారు.తుఫాన్ కారణంగా ఎక్కడైనా చెట్లు, విద్యుత్ తీగలు లేదా ఇళ్లపై నష్టం జరిగితే వెంటనే కంట్రోల్ రూమ్‌కు సమాచారం ఇవ్వాలన్నారు. ప్రజల ప్రాణ-ఆస్తి రక్షణకు ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని, ఈ దిశలో జిల్లా యంత్రాంగం మొత్తం అప్రమత్తంగా ఉందన్నారు. జిల్లాలో నాయుడు పేట, శ్రీకాళహస్తిలో ఎస్జిఆర్ఎఫ్ బృందాలను సిద్ధంగా ఉంచామని, అలాగే మరో బృందాన్ని కూడా గూడూరులో ఉంచడం జరుగుతుందన్నారు. ఎక్కడా ఎటువంటి ప్రాణ నష్టం లేదా ఆస్తి నష్టం జరగకుండా అన్ని చర్యలు తీసుకుంటున్నామని కలెక్టర్ తెలిపారు. ప్రజలందరూ ప్రభుత్వ సూచనలు పాటించి, అత్యవసరమైతే తప్ప బయటకు వెళ్లరాదని జిల్లా కలెక్టర్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో గూడూరు ఇంఛార్జి ఆర్డీవో భాను ప్రకాష్ రెడ్డి, ట్రైనీ కలెక్టర్ సందీప్ రఘువంశి, ఇరిగేషన్ ఎస్సీ రాధాకృష్ణమూర్తి, గూడూరు, వాకడు మండల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## మనోబంధు పోస్టర్ గోడ పత్రిక ఆవిష్కరించిన డి.ఎస్.పి. ఎం.ఆర్.కృష్ణమోహన్





**రాయచోటి, పెన్ పవర్ అక్టోబర్ 25 :** మనోబంధు ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆంధ్ర రాష్ట్ర వ్యాప్తంగా మానసిక రోగంతో బాధపడుతూ సంచారంగా తిరుగుతున్న రోగుల రక్షణ కార్యక్రమం.23 అక్టోబర్ 2025-15 నవంబర్ 2025 వరకు చేపట్టింది. ఈ స్పెషల్ డ్రైవ్‌లో మునిసిపల్ పరిపాలన, ఆరోగ్య మరియు కుటుంబ సంక్షేమ శాఖ, జిల్లా పరిపాలన, హెూమ్ శాఖ పౌర ప్రజా సంఘాల సహకారంతో జరుగుతుంది. ఈ నెల 23న కడప నుంచి మొదలైన ఈ డ్రైవ్ 28న అన్నమయ్య జిల్లా, రాయచోటిలో మనో బంధు అంబులెన్స్ విస్తృతంగా తిరుగుతుంది. మానసిక వ్యాధిగ్రస్తుల ఆచూకీ కడప సమ్మిరెడ్డి కృష్ణారెడ్డి, బాల సురేష్, 9618381444, 9391550659 తెలుపవలసిందిగా కోరడమైనది. ఈ కార్యక్రమంలో భాగంగా రాయచోటి నియోజకవర్గ రాయచోటి నగరంలో డీఎస్పీ ఎం.ఆర్.కృష్ణమోహన్, మనోబంధు ఫౌండేషన్ పత్రిక ఆవిష్కరణ డీఎస్పీ కార్యాలయంలో జరిగింది. ఈ కార్యక్రమంలో సిఐలు బీ.వీ చలపతి, ఎన్ వరప్రసాద్, యుగంధర్, కొండారెడ్డి టీ.వీ.సుస్మిత మరియు పోలీస్ సిబ్బంది మనోబంధు పత్రిక మనోబంధు పత్రిక ఆవిష్కరించడం జరిగినది. రాయచోటి పోలీస్ శాఖ వారికి ప్రత్యేక ధన్యవాదములు అదేవిధంగా అందరికీ తెలియజేయడ మేమనగా మానసిక రోగులను గుర్తించి వారు ఉన్న ఫోటో మరియు కాల్ ద్వారా 9618381444 తెలియజేసి మనోబంధు ఫౌండేషన్కు, అత్యవసర నెంబర్లకు తెలియజేయవలసిందిగా కోరడమైనది.



ఇటీవల కడప జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి కుమారుని వివాహం జరగగా,నూతన వధూవరులకు శుభాకాంక్షలు తెలియజేసిన కమలాపురం ఎమ్మెల్యే పుత్తా క్రిష్ణ చైతన్య రెడ్డి.

## మధ్యాహ్నం నిర్వహించిన విజిట్‌లో కడప నగరంలో కమిషనర్ ఎన్.మనోజ్ రెడ్డి



**కడప పెన్ పవర్ అక్టోబర్ 26 :** కడప నగరపాలక సంస్థ కమీషనర్ ఎన్.మనోజ్ రెడ్డి మధ్యాహ్నం నిర్వహించిన విజిట్‌లో భాగంగా సౌత్ జోన్ నందు సందర్శించారు. ఈ సందర్శనలో మునిసిపల్ కార్పొరేషన్ అధికారులతో కలిసి విజిట్ చేసారు. ఎర్రముక్కపల్లి సర్కిల్ నుండి సీపి బ్రౌన్ లైబ్రరీ వరకు సందర్శించారు.రోడ్ కి ఇరు వైపులా ఉన్న చెత్తను మరియు గడ్డిని తొలిగించాలని సంబంధిత అధికారి మునిసిపల్ హెల్త్ ఆఫీసర్ కి ఆదేశాలు ఇచ్చారు. రోడ్ మీద ఉన్న గుంతలని త్వరగా పుడ్చాలని సంబంధిత ఎగ్జిక్యూటివ్ ఇంజనీరింగ్ అధికారికి ఆదేశాలు ఇచ్చారు.

## తిరుమలలో నిండు కుండలా జలాశయాలు



**తిరుపతి పెన్ పవర్ అక్టోబర్ 26 :** పాపవినాశనం డ్యామ్ వద్ద టీటీడీ చైర్మన్ ప్రత్యేక పూజలు. గత కొన్ని రోజులుగా తిరుమలలో కురిసిన వర్షాలతో జలాశయాలు నిండు కుండను తలపిస్తున్నాయి. నీటి నిల్వలు పూర్తిస్థాయికి చేరుకోవడంతో పాపవినాశనం డ్యామ్ వద్ద ఆదివారం టీటీడీ చైర్మన్ శ్రీ బీ.ఆర్.నాయుడు ప్రత్యేక పూజలు నిర్వహించి గంగ హారతి సమర్పించారు. ఈ సందర్భంగా చైర్మన్ మీడియాతో మాట్లాడుతూ తిరుమలలోని జలాశయాలు 95 శాతం నిండిపోవడం శుభ పరిణామం అని సంతోషం వ్యక్తం చేశారు. పాపవినాశనం, గోగర్భం డ్యామ్ లు పూర్తిగా నిండిపోవడంతో గేట్లు తెరిచి నీటిని దిగువకు విడుదల చేస్తున్నామన్నారు. భక్తుల అవసరం కోసం తిరుమలలో ప్రతిరోజూ 50 లక్షల గ్యాలన్ల నీరు అవసరమవుతుండగా తిరుపతిలోని కళ్యాణి డ్యామ్ నుండి 25 లక్షల గ్యాలన్లు, తిరుమలలోని డ్యామ్ ల నుండి 25 లక్షల గ్యాలెన్ల నీటిని వినియోగిస్తున్నామన్నారు. తిరుమలలో 250 రోజుల నీటి అవసరాలకు సరిపడే నీటి నిల్వలు అందుబాటులో ఉన్నాయని చెప్పారు. డ్యామ్ లను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ నీటి అవసరాలను సక్రమంగా నిర్వహిస్తున్న ఇంజనీరింగ్ శాఖను ఈ సందర్భంగా ఆయన అభినందించారు. అదేవిధంగా టీటీడీ చరిత్రలో రికార్డుస్థాయిలో మొదటిసారి ఈ ఏడాది భారీ విరాళాలు వచ్చాయని తెలిపారు. గడిచిన 11 నెలల కాలంలో టీటీడీ ట్రస్టులకు రూ.918 కోట్లు విరాళాలు అందినట్లు ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టీటీడీ సిఈ శ్రీ సత్య నారాయణ, ఈఈలు శ్రీ సుబ్రహ్మణ్యం, శ్రీ శ్రీనివాసరావు, శ్రీ సుధాకర్, శ్రీవారి ఆలయ డిప్యూటీ ఈవో శ్రీ లోకనాథం, వీజీవో శ్రీ సురేంద్ర, ఇతర అధికారులు పాల్గొన్నారు.



## మనోబంధు పోస్టర్ కరపత్రిక ఆవిష్కరించిన

### – కుప్పం డి.ఎస్.పి బి.పార్థసారథి



**కుప్పం పెన్ పవర్ అక్టోబర్ 25 :** మనోబంధు ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆంధ్ర రాష్ట్ర వ్యాప్తంగా మానసిక రోగంతో బాధపడుతూ సంచారంగా తిరుగుతున్న రోగుల రక్షణ కార్యక్రమం. 23 అక్టోబర్ 2025 - 15 నవంబర్ 2025 వరకు చేపట్టింది. ఈ స్పెషల్ డ్రైవ్ లో మునిసిపల్ పరిపాలన, ఆరోగ్య మరియు కుటుంబ సంక్షేమ శాఖ, జిల్లా పరిపాలన, హెూమ్ శాఖ మరియు పౌర ప్రజా సంఘాల సహకారంతో జరుగుతుంది. ఈ నెల 23న కడప నుంచి మొదలైన ఈ డ్రైవ్ 28న చిత్తూరు జిల్లా, కుప్పంలో మనో బంధు అంబులెన్స్ విస్తృతంగా తిరుగుతుంది. మానసిక వ్యాధిగ్రస్తుల ఆచూకీ కడప సమ్మిరెడ్డి కృష్ణారెడ్డి, బాల సురేష్, 9618381444, 9391550659 తెలుపవలసిందిగా కోరడమైనది. ఈ కార్యక్రమంలో భాగంగా కుప్పం నియోజకవర్గ కుప్పం నగరంలో డీఎస్పీ బి.పార్థసారథి, సిఐ శంకరయ్యగారు, మరియు మల్లేష్ యాదవ్ పత్రిక ఆవిష్కరణ డీఎస్పీ కార్యాలయంలో జరిగినది. తర్వాత నగరంలో పోలీస్ బృందము, స్వచ్ఛంద సేవా సంస్థల సహకారంతో వెంకటేష్, జలపతి, మనోబంధు స్పెషల్ డ్రైవ్లో పాల్గొని కుప్పం నగరంలో ముగ్గురిని మానసిక రోగులను కనుగొని అంబులెన్స్‌లో జెండా ఊపి కడప మానసిక ఆరోగ్య కేంద్రం రిమ్స్‌కు తీసుకు రావడం జరిగినది. ఈ కార్యక్రమంలో కుప్పం పోలీస్ సిబ్బంది, మనోబంధు సిబ్బంది ముక్తి హ్యూమన్ రైట్స్ సమ్మిరెడ్డి కృష్ణారెడ్డి కడప పెన్ పవర్, బాల సురేష్, షాహిద్ వీకోట, నిత్యశ్రీ వీకోట, ప్రియదర్శిని వీకోట, ఉదయ్ కిరణ్ మనో బందు సేవా కార్యక్రమాలలో కుప్పం నియోజకవర్గంలో సామాజిక బాధ్యత వహించి ముగ్గురిని కనుగొని వారిని కడప రిమ్స్కు తరలించడం జరిగినది. కుప్పం పోలీస్ శాఖ వారికి ప్రత్యేక ధన్యవాదములు అదేవిధంగా అందరికీ తెలియ జేయడ మేమనగా మానసిక రోగులను గుర్తించి వారు ఉన్న ఫోటో మరియు కాల్ ద్వారా తెలియజేసి మనోబంధు ఫౌండేషన్కు , అత్యవసర నెంబర్లకు తెలియజేయవలసిందిగా కోరడమైనది.



## అక్టోబరు 31న శ్రీవారి త్రైమాసిక మెట్లోత్సవం



**కడప పెన్ పవర్ అక్టోబర్ 26 :** టీటీడీ దాస సాహిత్య ప్రాజెక్టు ఆధ్వర్యంలో అక్టోబరు 31వ తేదీ తిరుపతి అలిపిరి పాదాల మండపం వద్ద శ్రీవారి త్రైమాసిక మెట్లోత్సవం ఘనంగా జరగనుంది. ఈ కార్యక్రమం అక్టోబరు 30 నుండి నవంబరు 1వ తేదీ వరకు తిరుమల ఆస్థాన మండపంలో ఘనంగా నిర్వహించనున్నారు. అక్టోబరు 31వ తేదీ ఉదయం 4.30 గంటలకు అలిపిరి పాదాల మండపం వద్ద మెట్లపూజ నిర్వహిస్తారు. అనంతరం వేల సంఖ్యలో వచ్చే భజన మండలి సభ్యులతో సాంప్రదాయ భజనలు చేస్తూ సప్తగిరీశుని చేరుకుంటారు. ఇందులో భాగంగా అక్టోబరు 30వ తేదీ తిరుమల ఆస్థాన మండపంలో మధ్యాహ్నం 1 నుండి సాయంత్రం 4 గంటల వరకు భజన మండళ్లతో నామ సంకీర్తన, సామూహిక భజన, ధార్మిక సందేశాలు, మహనీయులు మానవాళికి అందించిన ఉపదేశాలు తెలియజేస్తారు. సాయంత్రం 5 నుండి 6 గంటల వరకు సంగీత విభావరి, సాంస్కృతిక కార్యక్రమాలు ఉంటాయి. అక్టోబరు 31న మధ్యాహ్నం 2 నుండి సాయంత్రం 4 గంటల వరకు ధార్మిక సందేశాలు, సంగీత విభావరి కార్యక్రమాలు నిర్వహించనున్నారు.

నవంబరు 1న ఉదయం 8.30 గంటలకు సామూహిక నామ సంకీర్తన, ఉదయం 9.30 గంటల నుండి స్వామిజీలు ధార్మిక సందేశము ఇవ్వనున్నారు. పూర్వం ఎందరో మహర్షులు, రాజర్షులు శ్రీ పురందరదాసులు, శ్రీ వ్యాసరాజయతీశ్వరులు, శ్రీమాన్ అన్నమాచార్యులు, శ్రీకృష్ణదేవరాయలు లాంటి మహనీయులు భక్తిప్రపత్తులతో వేంకటాద్రి పర్వతాన్ని ఎక్కి మరింత పవిత్రమయం చేశారు.

## మొంథా తుఫాను నేపథ్యంలో బాధితులు తక్షణ సహాయం కోసం మీ కోసం కాల్ సెంటర్ 1100కు ఫోన్ చేసి సంప్రదించవచ్చు

– జిల్లా ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి : జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్



**అనంతపురం పెన్ పవర్, అక్టోబర్ 26 :** మీ కోసం కాల్ సెంటర్ 1100 సేవలను వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ ఒక ప్రకటనలో తెలిపారు. అర్జీదారులు దాఖలు చేసిన తమ అర్జీలు ఇప్పటికీ పరిష్కారం కాకపోయినా, లేదా తమ ఫిర్యాదులకు సంబంధించిన సమాచారం తెలుసుకోవడానికి 1100 నంబర్‌కు కాల్ చేయవచ్చునన్నారు. అర్జీదారులు వారి యొక్క అర్జీలు నమోదు చేసుకోవడానికి మీకోసం డాట్ ఏపీ డాట్ జివో వి డాట్ ఇన్ వెబ్సైట్ నందు వారి యొక్క అర్జీలు నమోదు చేసుకోవచ్చన్నారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తమ సమస్యలకు పరిష్కారం పొందాలని జిల్లా కలెక్టర్ విజ్ఞప్తి చేశారు. మొంథా తుఫాను నేపథ్యంలో బాధితులు తక్షణ సహాయం కోసం మీ కోసం కాల్ సెంటర్ 1100 కు ఫోన్ చేసి సంప్రదించవచ్చని తెలిపారు.

**ఈనెల 27వ తేదీన కలెక్టరేట్ లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహణ :** ఈనెల 27వ తేదీన సోమవారం అనంతపురం కలెక్టరేట్ లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రీడ్రసెల్ సిస్టం, పిజిఆర్ఎస్) కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని కలెక్టరేట్లోని రెవెన్యూ భవనంలో ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంటల వరకు నిర్వహించడం జరుగుతుందని, ఈ కార్యక్రమంలో అన్ని శాఖల జిల్లా అధికారులు పాల్గొంటారని తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో తమ వివరాలతో పాటు వారి సమస్యలకు సంబంధించి అర్జీలను అందజేయాలన్నారు. అర్జీదారులు గతంలో ఇచ్చిన అర్జీలకు సంబంధించిన స్లిప్పును తీసుకురావాలని సూచించారు. సమస్య పరిష్కారమైనప్పుడు ఫోన్ కి మెసేజ్ వస్తుందని, అర్జీదారులు వారి ఫోన్ ను చెక్ చేసుకోవాలన్నారు. నోటీసులు, ఎండార్స్మెంట్ ను వాట్సఅప్ లో పంపిస్తున్నామని, ఎండార్స్మెంట్ బై రిజిస్టర్ పోస్ట్ మీరు ఇస్తున్న అడ్రస్ కు పంపిస్తున్నామన్నారు. అర్జీ ఇచ్చేటప్పుడు దానిని కరెక్ట్ గా దానిని పూరించాలన్నారు. రిపీటెడ్ అర్జీదారులు పాత రసీదును తీసుకురావాలన్నారు. జిల్లా ప్రజలు పిజిఆర్ఎస్ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

### నేషనల్ మేనేజ్‌మెంట్ మీట్లో రాణించిన

## ఎంబిఏ విద్యార్థులకు వీసీ ప్రశంసలు



**కడప పెన్ పవర్ అక్టోబర్ 26 :** జిల్లాలోని కెఎస్ఆర్ఎమ్ ఇంజనీరింగ్ కళాశాలలో నిర్వహించిన నేషనల్ మేనేజ్‌మెంట్ మీట్ 'ఎక్సెల్సియర్–2025'లో రాణించిన విద్యార్థులను వైవియూ ఉపకులపతి ఆచార్య బెల్లంకొండ రాజశేఖర్ అభినందించారు. 'ఎక్సెల్సియర్–2025'లో ఫైనాన్స్ ఈవెంట్, హెచ్ఆర్ ఈవెంట్ ఈ రెండింటిలోనూ 3వ బహుమతిని గెలుచుకున్నారు. ఫైనాన్స్ ఈవెంట్ విజేతలు సుజిత, దివ్య, భాగ్య లక్ష్మి, హెచ్ఆర్ ఈవెంట్ విజేతలుగా నిలిచిన రమేష్, అల్లింబి, మహీర్ అలీ లను వీసీ ఆచార్య రాజశేఖర్, రిజిస్ట్రార్ ఆచార్య పి.పద్మ ప్రశంసించారు. ఈవెంట్లో 40 మంది భాగస్వామ్యం వహించగా రెండు ఈవెంట్లలో మూడో బహుమతికి ఎంపికయ్యారని ఎంబీఏ విభాగాధిపతి డా.సరిత వీసీ దృష్టికి తెచ్చారు. భవిష్యత్తులోనూ ఇదే పంథాలో విద్యార్థులను ప్రోత్సహించాలని ఎంబీఏ విభాగాధిపతికి వీసీ సూచించారు. కార్యక్రమంలో విద్యార్థులు పాల్గొన్నారు.

### బస్సు ప్రమాదంలో మరణించినవారి మృతదేహాలను బాధిత కుటుంబాలకు అందచేశాం : జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి



**కర్నూలు, పెన్ పవర్ అక్టోబర్ 26 :** డిఎన్ఏ పరీక్షలు పూర్తయ్యాక, గుర్తింపు నిర్ధారణ అయిన అనంతరం సంబంధిత బాధిత కుటుంబాలకు మృతదేహాలు అందచేసి వారి స్వగృహాలకు అంబులెన్స్ లో పంపించడం జరిగిందని జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి పేర్కొన్నారు. చిన్నటేకూరులో ఇటీవలి ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు ప్రమాదంలో మరణించిన వారి డిఎన్ఏ పరీక్షలు పూర్తయ్యాక, గుర్తింపు నిర్ధారణ అయిన అనంతరం సంబంధిత బాధిత కుటుంబాలకు మృతదేహాలను అందచేసి వారి స్వగృహాలకు కలెక్టర్, ఎస్పీ అంబులెన్స్ లో పంపించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మొన్న వి కావేరి ట్రావెల్స్ బస్ ఆక్సిడెంట్ జరిగిందని, ప్రమాదంలో 19 మంది మరణించారన్నారు. మరణించిన వారి ఫోరెన్సిక్ శాంపిల్స్ తీసుకొని వారి బంధువుల డి ఎన్ ఏ శాంపిల్స్ సేకరించి ఎఫ్ఎస్ఎల్ ల్యాబ్ విజయవాడ కు పంపించి, శాంపిల్ అన్ని మ్యాచ్ అయి ఈరోజు రావడం జరిగిందన్నారు.. అందువల్ల సంబంధిత మృతదేహాలను వారి వారి బాధిత కుటుంబాలకు అందచేయడం జరిగిందన్నారు.. ఉదయం నుండి మధ్యాహ్నం వరకు 10 మృతదేహాలను 7 కుటుంబాలకు అందజేయడం జరిగిందన్నారు.. అదే విధంగా ఇంకా 7 మృతదేహాలను కూడా వారి వారి కుటుంబ సభ్యులు ఈరోజు మధ్యాహ్నం 3 గంటల నుండి 8 గంటల సమయంలో వారు కూడా వస్తామని చెప్పారని, వారు కూడా రాగానే మృతదేహాలను అందజేయడం జరుగుతుందన్నారు.. రేపు మిగిలిన వారి కుటుంబ సభ్యులు వస్తున్నారని, వారికి కూడా మృతదేహాలను హ్యాండోవర్ చేసే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు.. చనిపోయిన వారిలో గుర్తించని మృతదేహం ఒకటి ఉండగా, అందుకు సంబంధించి కూడా పోలీస్ శాఖ సహాయంతో త్రిమూర్తులు అనే వ్యక్తిగా ట్రేస్ చేయడం జరిగిందన్నారు.. వారి కుటుంబ సభ్యుల డి ఎన్ ఏ కూడా ఈరోజు ఉదయం కలెక్ట్ చేసుకోవడం జరిగిందని, రేపు ఉదయాని కి డి ఎన్ ఏ ఫలితం రాగానే,ఆ మృతదేహాన్ని కూడా వారి బంధువులకు అందచేసే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు... బీహార్ రాష్ట్రానికి చెందిన 48 సంవత్సరాల వయస్సు గల అమృత్ కుమార్ అనే వ్యక్తి కుటుంబ సభ్యులు ఇక్కడే దహన సంస్కారాలు చేశారని, అందుకోసం మున్సిపల్ కార్పొరేషన్ వారి ఆధ్వర్యంలో సంబంధిత ఏర్పాట్లు చేయడం జరిగిందన్నారు.. బాధిత కుటుంబాలకు ఎక్స్గ్రేషియా కు సంబంధించి సంబంధిత బాధిత కుటుంబాల బ్యాంక్ ఖాతా వివరాలు తీసుకొని నివేదికను కూడా ప్రభుత్వానికి పంపించే విధంగా చర్యలు తీసుకుంటున్నామని కలెక్టర్ వివరించారు.

## మనోబంధు పోస్టర్ కరపత్రిక ఆవిష్కరించిన డీఎస్పీ






**అనంతపురం పెన్ పవర్ అక్టోబర్ 26 :** మనోబంధు ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆంధ్ర రాష్ట్ర వ్యాప్తంగా మానసిక రోగంతో బాధపడుతూ సంచారంగా తిరుగుతున్న రోగుల రక్షణ కార్యక్రమం.23 అక్టోబర్ 2025–15 నవంబర్ 2025 వరకు చేపట్టింది. ఈ స్పెషల్ డ్రైవ్ లో మునిసిపల్ పరిపాలన, ఆరోగ్య మరియు కుటుంబ సంక్షేమ శాఖ, జిల్లా పరిపాలన, హెూమ్ శాఖ మరియు పౌర ప్రజా సంఘాల సహకారంతో జరుగుతుంది.

ఈ నెల 23న కడప నుంచి మొదలైన ఈ డ్రైవ్ 28న అనంతపురం జిల్లాలో మనో బంధు అంబులెన్స్ విస్తృతంగా తిరుగుతుంది. మానసిక వ్యాధిగ్రస్తుల ఆచూకీ జిల్లా బాద్యులు బాయినేని నాగేంద్ర ప్రసాద్ 9440931839 లేదా ప్రాంతీయ సమన్వయకర్త డా యం. సురేష్ బాబు 9989988912 కు తెలుపవలసిందిగా కోరడమైనది. ఈ కార్యక్రమంలో భాగంగా ఈ రోజు అనంతపురం డీఎస్పీ వి.శ్రీనివాసరావు మరియు ప్రముఖ యూట్యూబ్ నిర్వాహకులు అబ్బా టీవీ డా హరి ప్రసాద్, రిజర్వేషన్ ఎంప్లాయీస్ ఫెడరేషన్ అధ్యక్షులు డా రామచంద్ర, శ్రీ బాయినేని నాగేంద్ర ప్రసాద్ మరియు రాష్ట్ర అకడమిక్ కో ఆర్డినేటర్ డా.ముచ్చుకోట సురేష్ బాబు మనోబంధు స్పెషల్ డ్రైవ్ పోస్టర్ ఆవిష్కరణ. చేశారు. ఆంధ్రప్రదేశ్ రెడ్ క్రాస్ సొసైటీ తో కలిసి ఈ కార్యక్రమం నిర్వహించబడుతుందని నిర్వాహకులు ప్రసాద్, సురేష్ బాబు, సమ్మెట కృష్ణ రెడ్డి తెలిపారు.


## ఆంధ్రవాల్మీకి బహుముఖ ప్రతిభకు నిదర్శనం 'మందర వ్యాఖ్య' : డా.పోలుదాసు నరసింహారావు




**కడప పెన్ పవర్ అక్టోబర్ 26 :** ఆంధ్రవాల్మీకి వావిలికొలను సుబ్బారావు బహుముఖ ప్రతిభకు నిదర్శనం 'మందర వ్యాఖ్య' అని రక్షణ పరిశోధన మరియు అభివృద్ధి సంస్థ విశ్రాంత అధికారి డా? పోలుదాసు నరసింహారావు అన్నారు. యోగి వేమన విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలోని సి.పి.బ్రౌన్ భాషా పరిశోధన కేంద్రం నిర్వహిస్తున్న 'నెలనెలా సీమ సాహిత్యం' 148వ సదస్సులో భాగంగా 'ఆంధ్రవాల్మీకి మందర వ్యాఖ్య విశిష్టత' అనే అంశంపై ప్రసంగ కార్యక్రమం ఆదివారం బ్రౌన్‌శాస్త్రి సమావేశ మందిరంలో నిర్వహించారు. హైదరాబాదు వాస్తవ్యులు, రక్షణ పరిశోధన మరియు అభివృద్ధి సంస్థ విశ్రాంత అధికారి డా. పోలుదాసు నరసింహారావు వక్తగా విచ్చేశారు. డా. పోలుదాసు నరసింహారావు తన ప్రసంగంలో వావిలికొలను సుబ్బారావు వాసుదాసుగా ప్రసిద్ధులన్నారు.

ఆయన వాల్మీకి మహర్షి సంస్కృతంలో రచించిన రామాయణాన్ని 'ఆంధ్రవాల్మీకి రామాయణం' అనే పేరుతో యథాతథంగా పద్యరూపంలో అంటే 24వేల శ్లోకాలను 24వేల పద్యాలతో అనువదించి ఒంటిమిట్ట కోదండరామునికి అంకితమిచ్చారన్నారు. అందువల్ల ఆయన 'ఆంధ్రవాల్మీకి'గా కొనియాడబడుతున్నారన్నారు. న్యాపతి సుబ్బారావు పంతులు, వావిలాల శివావధానులు ప్రేరణతో వావిలికొలను సుబ్బారావు తాము రచించిన రామాయణానికి 'మందరం' అనే పేరుతో వ్యాఖ్యానాన్ని రచించారన్నారు. మందర వ్యాఖ్యానంలో మూల పద్యం, ప్రతి పదార్థం, తాత్పర్యం, విశేషార్థం, ధ్వన్యర్థం, శాస్త్ర చర్చలు, ఛందో వ్యాకరణ విశేషాలు, అలంకార విశేషాలు, వేద–పురాణ సంబంధమైన విషయాలు, మంత్రశాస్త్ర విషయాలు, సాహితీ ప్రియులకు, భక్తులకు–ప్రపన్నులకు కావలసిన సర్వ విషయాలు విశదంగా, విపులంగా ఉన్నాయన్నారు. రామాయణ విషయంలో కొందరికి ఉన్న సందేహాల గురించి చర్చించారన్నారు. రామాయణకాలం నాటి మనదేశ విభాగం గురించి చెప్పారన్నారు.

సీతారామ లక్ష్మణుల సంచార మార్గాలను తెలిపే పటాలను చిత్రించి, శ్రీరాముని దినచర్యను వివరించడం విశేషమన్నారు. రామాయణంలోని ముఖ్యమైన స్త్రీ, పురుషుల గుణవర్ణాలను ఇందులో పేర్కొన్నారన్నారు. కిష్కింధకాండలో ఆంధ్రవాల్మీకి ప్రదర్శించిన కవితా ప్రతిభను, విజ్ఞానశాస్త్ర విషయాలను, లౌకిక విషయాలను జోడించి వ్యాఖ్యానించిన తీరును పలుపద్యాలు



ఉదాహరించి తెలియజేశారు. కార్యక్రమాన్ని డా.భూతపురి గోపాలకృష్ణశాస్త్రి, డా? చింతకుంట శివారెడ్డి సమన్వయం చేశారు. కార్యక్రమ ప్రారంభంలో వక్త డా.పోలుదాసు నరసింహారావును సి.పి.బ్రౌన్ భాషా పరిశోధన కేంద్రం సహాయ పరిశోధకులు డా? భూతపురి గోపాలకృష్ణశాస్త్రి, డా. చింతకుంట శివారెడ్డి, గ్రంథాలయ సహాయకులు ఎన్.రమేశ్‌రావు, జి.హరిభూషణరావు, జూనియర్ అసిస్టెంట్లు ఆర్.వెంకటరమణ, ఎం.మౌనిక, సిబ్బంది కలసి శాలువతో సత్కరించారు. కార్యక్రమంలో వక్త కుటుంబ సభ్యులు నిర్మల, రేఖ, యజ్ఞప్రియ, విజయకుమార్, రమేశ్, భూపతి రాయల్, రాజారెడ్డి, డా? జి.వి.సాయిప్రసాద్, కొత్తపల్లి రామాంజనేయులు, కొండూరు జనార్దన రాజు, శ్యామసుందర్ రెడ్డి, బాలరాజేశ్వర రెడ్డి, శ్రీకాంత్, కుమార్, రఘునాథ రెడ్డి, డా? చంద్రశేఖర రెడ్డి, రమణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

### "మొంథా" తుఫాన్‌ను ఎదుర్కొనేందుకు

## అధికారులు పూర్తి సన్నద్ధంగా ఉండండి : ఇంచార్జి కలెక్టర్ అదితి సింగ్

- విపత్తు నేపథ్యం లో ఈ నెల 27,28 వ తేదీలలో జిల్లాలో భారీ వర్షాలు
- అధికారులు అప్రమత్తం. లోతట్టు ప్రాంతాలలోని ప్రజలను సురక్షిత పునరావాస కేంద్రాలకు తరలించండి

పునరావాస కేంద్రాలలో అవసరమైన సదుపాయాలు ఏర్పాటు చేయండి

కంట్రోల్ రూమ్ లు 24ఐ7 పనిచేస్తూ..షిఫ్టల వారీ గా విధులు నిర్వహిస్తూ అప్రమత్తంగా ఉండండి



**కడప పెన్ పవర్ అక్టోబర్ 26 :** "మొంథా"తుఫాన్ విపత్తు నేపథ్యంలో జిల్లాలో ఈ నెల 27,28 వ తేదీలలోభారీ వర్షాలు కురువనున్నాయని తుఫాన్ ను ఎదుర్కొనేందుకు అధికారులు పూర్తి సన్నద్ధం గా ఉండాలని జిల్లా ఇంచార్జి కలెక్టర్ అదితి సింగ్ అధికారులను ఆదేశించారు. "మొంథా"తుఫాన్ ను ఎదుర్కొనేందు కు తీసుకుంటున్న చర్యలపై జిల్లా ఇంచార్జి కలెక్టర్ అదితి సింగ్ జిల్లా అధికారులు, ఆర్డీవోలు, మండలఅధికారులతో టెలి కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా ఇంచార్జి కలెక్టర్ అదితి సింగ్ మాట్లాడుతూ... "మొంథా" తుఫాన్ ప్రభావం జిల్లాకు కూడా తగిలే ప్రభావం ఉన్నందున.. అధికారులందరూ అప్రమత్తంగా ఉంటూ వారికి కేటాయించిన విధులను బాధ్యతాయుతంగా నిర్వర్తించాలన్నారు. ఎలాంటి పరిస్థితులనైనా సమర్థ వంతంగా ఎదుర్కొనేందుకు జిల్లా యంత్రాంగం అప్రమత్తం గా ఉన్నదన్నారు. ఈనెల 27, 28వ తేదీలలో రెడ్ అలర్ట్ జారీ చేసిన నేపథ్యంలో భారీ వర్షాలు నేపథ్యంలో సమర్థవంతంగా విపత్తు నుఎదుర్కొనేందుకు వివిధ శాఖల వారీ గారూపొందించుకున్న కార్యాచరణ ప్రణాళికలను సమర్థవంతంగా అమలు చేసే దిశగా పని చేయాలన్నారు. "మొంథా" తుఫాన్ ప్రభావం వల్ల జిల్లా లో ఎక్కడా కూడా ప్రాణ నష్టం, పశు నష్టం, ఆస్తి నష్టం జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. మండలాల ప్రత్యేక అధికారులు మండల స్థాయి లోని అధికారులను సమన్వయం చేసుకొని లోతట్టు ప్రాంతాల ప్రజలను సురక్షిత ప్రాంతాల్లో పునరావాస కేంద్రాలకు తరలించాలన్నారు. పునరావాస కేంద్రాలలో అవసరమైన అన్ని చర్యలు చేపట్టే విషయంలో ఆర్డీఓ పూర్తి స్థాయి లో పర్యవేక్షించాలన్నారు.గుర్తించిన పునవాస కేంద్రాలలో మౌలిక వసతులు, త్రాగు నీరు,ఆహార సరఫరా, విద్యుత్,వైద్య సేవలు అందించాలన్నారు. ప్రమాదకర స్థాయిలో వాగులు,వంకలు పొంగే ప్రాంతాల వైపు ప్రజలు వెళ్ల కుండా సిబ్బంది ముందస్తు చర్యలు తీసుకోవాలనన్నారు. అలాగే ఎఫెక్ట్ ఏరియాలలో ఉన్న ప్రెగ్నెంట్ మహిళలు, హెల్త్ సమస్యలు ఉన్న వృద్ధులను ముందస్తు చర్యల్లో భాగంగా సురక్షిత ప్రాంతాలకు చేర్చాలన్నారు. వైద్య ఆరోగ్య శాఖాధికారులు, సిబ్బంది 24 గంటలు వైద్య సేవలు అందించేందుకు పూర్తి స్థాయిలో సన్నద్ధం గా ఉండాలనన్నారు. ఈ విపత్తు నేపథ్యం లో పూర్తి స్థాయి లో జిల్లా యంత్రాంగం పూర్తి సన్నద్ధం గా ఉంటూ..జిల్లా స్థాయి నుండి గ్రామ స్థాయి వరకు ప్రతి అధికారి,సిబ్బంది సమష్టి కృషితో పనిచేస్తూ...ప్రజలకు అందుబాటులో ఉండాలన్నారు.

భారీ వర్షాల వలన అన్ని గ్రామాల్లో మంచినీరు, పారిశుధ్యంపై జిల్లా పంచాయతీ అధికారి, మున్సిపాలిటీల్లో మున్సిపల్ కమీషనర్లు ప్రత్యేక దృష్టి సారించాలన్నారు.వాగులు, వంకలు ఒడ్డున ఉన్న గ్రామాల ప్రజలను అప్రమత్తంగా చేయాలని ఆదేశించారు. ముఖ్యంగా పంటలను కాపాడుకునే చర్యలతో పాటు.. చేతికందిన పంట దాన్యాన్ని గోడౌన్లలో భద్రపరుచుకోవాలన్నారు. పశుసంపదను జాగ్రత్తగా కాపాడుకోవాలన్నారు. అన్ని శాఖల జిల్లా స్థాయి అధికారులు ఆయా మండల తహశీల్దార్లు, ఎంపీడీవోలు లతో పాటు.. సంబందిత శాఖల మండల స్థాయి అధికారులు, గ్రామ సచివాలయ సిబ్బందిని తుఫాను సహాయక చర్యలకు సిద్ధం గా ఉండాలన్నారు. పీఆర్, ఆర్&బి, గ్రామీణ నీటి పారుదల శాఖ, ట్రాన్స్కో, రెవిన్యూ, వ్యవసాయ సంబందిత శాఖల అధికారులు అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. అత్యవసర సహాయ చర్యలను అందించేందుకు. జిల్లా కలెక్టరేట్ కార్యాలయంతో పాటు కడప, జమ్మలమడుగు, బద్వేలు, పులివెందుల ఆర్డీవో కార్యాలయాల్లో 24×7 పని చేసేలా కంట్రోల్ రూమ్ లు ఏర్పాటుచేయడమైనదన్నారు.

జిల్లా కలెక్టరేట్ కార్యాలయం, కడప కంట్రోల్ రూమ్ : 08562 – 246344

ఆర్డీవో కార్యాలయం, కడప : 08562 – 295990

ఆర్డీవో కార్యాలయం, జమ్మలమడుగు : 95028 36762

ఆర్డీవో కార్యాలయం, బద్వేలు : 6301432849

ఆర్డీవో కార్యాలయం, పులివెందుల : 8919134718

ఈ టెలి కాన్ఫరెన్స్ లో ఆర్డీవోలు,జిల్లా అధికారులు, మున్సిపల్ కమిషనర్లు, ఎంపీడీవోలు,మండల స్పెషల్ అధికారులు, తహశీల్దారులు కమిషనర్లు, కలెక్టరేట్ అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

### మాతృ మరణాలు, శిశు మరణాలు

## అరికట్టే భాద్యత వైద్య సిబ్బందిదే

– డియంహెచ్ఓ డా.ఈబీ దేవి



**అనంతపురం పెన్ పవర్ అక్టోబర్ 26 :** అనంతపురంలో డిఎం అండ్ హెచ్ ఓ కార్యాలయంలో డాక్టర్ ఈ బి దేవి అధ్యక్షతన జిల్లాలో జరిగిన మాతృ మరణాలు శిశు మరణాలు పై సమీక్ష సమావేశం నిర్వహించడం జరిగినది. ఇందులో ఒకటి మాతృ మరణం, 6 శిశు మరణాలు జరిగాయి. గ్రామస్థాయిలో పనిచేసినటువంటిఆశా కార్యకర్తలు, ఏఎన్ఎంలు ముఖ్యంగా మాత శిశు సేవలపై శ్రద్ధ వహించి భవిష్యత్తులో జిల్లాలో ఎలాంటి మాత శిశు మరణములు జరగకుండా చూడాలని చెప్పడం జరిగినది. ముఖ్యముగా గర్భవతులకు మరియు బాలింతలకు ప్రభుత్వము నుంచి ఇచ్చు సేవలు పకడ్బందీగా నిర్వహించాలని గ్రామస్థాయిలో ప్రతి ఇంటిని సందర్శించి ఆ ఇంటిలో ఉన్న గర్భవతులు గాని బాలింతలు గాని చిన్న పిల్లలకు తగిన పరీక్షలు నిర్వహించి ప్రమాదకరమైన లక్షణములు కనిపించిన వెంటనే సంబంధిత వైద్యాధికారి వద్దకు తీసుకువెళ్లి పరీక్షలు చేయించి మందులు ఇప్పించి వాటిని క్రమం తప్పకుండా వాడేలా చూడాలని చెప్పడం జరిగింది. గ్రామస్థాయిలో ముఖ్యముగా వ్యాధి నిరోధక టీకాలు కార్యక్రమం చేపట్టినప్పుడు పిల్లలు వారి వయస్సు తగ్గ బరువు ఉన్నదా లేదా అని బరువులు చూడాలని మరియు వారి ఎత్తుకు తగ్గ బరువు కొలతలను ఎం సి హెచ్ కార్డు నందు నమోదు చేయాలని సూచించడం జరిగింది మరియు గర్భవతులు బాలింతలు మహిళా శిశు సంక్షేమ శాఖకు సంబంధించిన అంగనవాడి కేంద్రం నుండి పోషకాహారము తీసుకోవాలని అలాగే కాన్పు అయిన తర్వాత 180 రోజులు ఐరన్ మరియు క్యాల్షియం మాత్రలు వాడాలని చెప్పడం జరిగినది ప్రతి నెల 9వ తేదీ మరియు 10వ తేదీ పిఎంఎస్ఎంఏ ప్రోగ్రామ్ నందు కచ్చితంగా పీహెచ్ స్థాయిలో ఉన్న గర్భిణులకు వైద్య అధికారులకు తప్పక పరీక్ష చేయాలని మరియు అవసరమైన వారికి టిఫ స్కానింగ్ కు రిఫర్ చేయాలని దీని ద్వారా జన్యుపరమైన లోపములో గల పుట్టే పిల్ల లను నివారించవచ్చునని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో డాక్టర్ నవీన్ కుమార్,డాక్టర్ రవికుమార్, డిసిహెచ్ ఎస్ సిబ్బంది డాక్టర్ ఇందిరా ప్రియదర్శిని, డాక్టర్ రాధిక, ప్రోగ్రాం ఆఫీసర్లు డాక్టర్ జి.నారాయణ స్వామి ,డాక్టర్ శ్రీనివాసులు రెడ్డి, డిపిహెచ్ ఎన్ఓ ప్రమీల దేవి పాల్గొన్నారు.

## కడప నియోజకవర్గంలో వెస్ట్ జోన్ వైయస్ఆర్‌సీపీ ప్రజా ఉద్యమం పోస్టర్ ఆవిష్కరణ




**కడప పెన్ పవర్ అక్టోబర్ 26 :** కడప నగరంలోని మాజీ డిప్యూటీ సీఎం క్యాంప్ కార్యాలయం నందు ప్రజా ఉద్యమం ర్యాలీ పోస్టర్ ఆవిష్కరణ మరియు కోటి సంతకాల సేకరణ, కమిటీల నిర్మాణం పై సమావేశం నిర్వహించిన మాజీ డిప్యూటీ సీఎం శ్రీ ఎస్.బి.అంజాద్ భాష , అన్నమయ్య జిల్లా పరిశీలకులు కే.సురేష్ బాబు ఇన్చార్జి మేయర్ ముంతాజ్ బేగం ఎమ్మెల్సీ రామచంద్రారెడ్డి,వెస్ట్ జోన్ అధ్యక్షులు నాగ మల్లారెడ్డి,వెస్ట్ జోన్ అబ్జర్వర్ డాక్టర్ సోహెల్ అహ్మద్, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి పాకా సురేష్. కడప నియోజకవర్గంలో సౌత్ జోన్ నందు వైయస్ఆర్‌సీపీ ప్రజా ఉద్యమం ర్యాలీ పోస్టర్ ఆవిష్కరించి, పేదలకు నాణ్యమైన వైద్య సేవలు, పేద విద్యార్థులకు ఉచిత వైద్య విద్యను దూరం చేసే కూటమి ప్రభుత్వ ప్రైవేటీకరణ విధానాన్ని వ్యతిరేకిస్తూ ప్రజలకు జరుగుతున్న అన్యాయాన్ని వివరించడం జరిగింది. అక్టోబర్ 28వ తేదీన కడప నగరంలో జరగబోయే ర్యాలీ మరియు ఇప్పటికే నియోజకవర్గం లో ప్రారంభమైన కోటి సంతకాల సేకరణ కార్యక్రమాలను ప్రజల భాగస్వామ్యం తో విజయవంతం చేయాలని పిలుపునిచ్చాం. రచ్చబండ ద్వారా కోటి సంతకాల సేకరణ మరియు కమిటీల నిర్మాణంపై చర్చించిన నాయకులు. అక్టోబర్ 28న ఉదయం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నుండి ర్యాలీ ప్రారంభమై ఆర్డిఓ ఆఫీస్ వరకు ర్యాలీ జరుగుతుందని అన్నారు. ఈ జిల్లా ఉపాధ్యక్షులు, జిల్లా అధికార ప్రతినిధి, కార్పొరేటర్లు, డివిజన్ అబ్జర్వర్లు పాల్గొన్నారు.

## కర్నూలు బస్ ప్రమాదంలో ప్రాణాలను రక్షించిన ధర్మవరం యువకులకు సన్మానం : మంత్రి సత్యకుమార్ యాదవ్



**ధర్మవరం, పెన్ పవర్ అక్టోబర్ 26 :** కర్నూలు జిల్లాలో రెండు రోజుల క్రితం చోటు చేసుకున్న ఘోర బస్ ప్రమాదంలో, తక్షణ స్పందనతో పది మందికి పైగా ప్రయాణికులను ప్రాణాపాయ స్థితి నుంచి కాపాడిన ధర్మవరం యువకులు హరీష్ కుమార్, జ్ఞానేంద్ర, వంశీ ల వీరోచిత చర్యను ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ అభినందించారు. ఆదివారం మంత్రి సత్యకుమార్ యాదవ్, ధర్మవరం పట్టణంలోని ఈ యువకుల నివాసాలకు వెళ్లి, వారిని కలుసుకుని వారి ధైర్యసాహసాన్ని ప్రశంసిస్తూ సన్మానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..., ప్రజల ప్రాణాలు ప్రమాదంలో ఉన్న వేళ, ప్రాణాలను సైతం లెక్కచేయకుండా బస్సులో చిక్కుకున్న ప్రయాణికులను బయటకు లాగి రక్షించిన ఈ యువకుల చర్య మానవత్వానికి, ధైర్యానికి ప్రతీకగా నిలిచిందని మంత్రి పేర్కొన్నారు. మన సమాజంలో ఇలాంటి ధైర్యవంతులైన యువకులు ఉండటం గర్వకారణం. ప్రాణాలు ప్రమాదంలో ఉన్నప్పటికీ, వారు చూపిన సేవా మనోభావం ప్రతి యువతకు ఆదర్శం. మానవత్వం ముందు భయాన్ని జయించడం, సేవా తపనతో ముందుకు రావడం అనేది నిజమైన వీరోచిత చర్య అని అన్నారు. ప్రజల కోసం నిర్భయంగా ముందుకు వచ్చి ప్రాణాలను కాపాడిన ధర్మవరం యువకులు హరీష్ కుమార్, జ్ఞానేంద్ర, వంశీ–మీరు సమాజానికి ప్రేరణ. మీలాంటి యువతే దేశం భవిష్యత్తు. మీ సేవా తపనకు నా హృదయపూర్వక అభినందనలు.

సబ్సిడీపై బుడ్డ శెనగ పంపిణీకి

# రిజిస్ట్రేషన్ ప్రక్రియ ప్రారంభం..!

**కడప పెన్ పవర్, అక్టోబర్ 26 :** రాష్ట్ర ప్రభుత్వం జిల్లాకు కేటాయించిన బుద్ధ శెనగ విత్తనాలను రైతులకు సబ్సిడీ పై అందజేసేందుకు కొరకు ఆదివారం రిజిస్ట్రేషన్ ప్రక్రియ ప్రారంభించడం జరిగిందని.. జిల్లా వ్యవసాయ అధికారి బి. చంద్రా నాయక్ తెలిపారు. వైస్సార్ కడప జిల్లాకు రబీ సీజన్లో 37641 క్వింటాల్స్ రాయితీపై రైతులకు పంపిణీ చేయడానికి బుడ్డ శనగ విత్తనాలు కేటాయించడం జరిగిందన్నారు. అందులో భాగంగా 14 మండలాలలో 95 రైతు సేవా కేంద్రాలలో 5801 మంది రైతులు 5403.6 క్వింటాల్ల శనగ విత్తనాల కొరకు రిజిస్ట్రేషన్ చేసుకున్నారు. ఈ రిజిస్ట్రేషన్ ప్రక్రియ కేవలం సోమవారం, మంగళవారం వరకు మాత్రమే జరుగుతుందన్నారు. బుధవారం నుండి రిజిస్ట్రేషన్ ప్రక్రియ ఉండదని, కేవలం రైతులకు విత్తనం మాత్రమే పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. కావున రైతులు ఈ విషయాన్ని గమనించి.. ఈ అవకాశం తప్పకుండా సద్వినియోగం చేసుకోవాలని ఆయన తెలిపారు.

## ఈ నెల 27న ప్రజా విజ్ఞప్తుల స్వీకరణ

– జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా




**నంద్యాల, పెన్ పవర్ అక్టోబర్ 26 :** ఈ నెల 27న (సోమవారం) నంద్యాల జిల్లా కలెక్టరేట్‌తో పాటు మండల, డివిజన్ కేంద్రాలు, మున్సిపల్ కార్యాలయాల్లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక నిర్వహించబడుతుందని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజలు తమ అర్జీలను ప్రత్యక్షంగా ఇవ్వడమే కాకుండా, ఆన్లైన్ ద్వారా కూడా సమర్పించవచ్చున్నారు. అర్జీ పరిష్కార స్థితి గురించి తెలుసుకోవడానికి వెబ్‌సైట్‌లోనూ లేదా టోల్ ఫ్రీ నెంబర్ 1100 ద్వారా తెలుసుకోవచ్చని ఆమె చెప్పారు. అర్జీదారులు మొదట తమ మండల, డివిజన్ లేదా మున్సిపల్ కార్యాలయంలోని అధికారులకు అర్జీలు ఇవ్వాలని, అక్కడ పరిష్కారం కాని సమస్యలు మాత్రమే జిల్లా కేంద్రంలోని వేదికకు రావలసిందిగా కలెక్టర్ సూచించారు. అదేవిధంగా జిల్లా కేంద్రంలో ఉదయం 9:30 గంటలకు జరిగే ఈ కార్యక్రమానికి జిల్లా అధికారులందరూ తప్పనిసరిగా హాజరుకావాలని ఆమె ఆదేశించారు.

## నంద్యాల కర్నూలులో స్పెషల్ డ్రైవ్

మనో బంధు ఫౌండేషన్....

పెన్ పవర్ సమ్మిరెడ్డి కృష్ణారెడ్డి, బాల సురేష్







**నంద్యాల పెన్ పవర్ అక్టోబర్ 27 :** నంద్యాల మరియు కర్నూలులో మనోబంధు ఫౌండేషన్ వారు రాష్ట్రవ్యాప్తంగా అక్టోబర్ 23 నుండి నవంబర్ 18 వరకు స్పెషల్ డ్రైవ్ ఏర్పాటు చేస్తున్నట్లు మనో బంధు ఫౌండేషన్ రాయలసీమ కోఆర్డినేటర్ సమ్మిరెడ్డి కృష్ణారెడ్డి, ప్రముఖ హెూమియో వైద్యులు శ్రీనివాసులు ఓ ప్రకటనలో తెలియజేశారు. 27 తేదీన నంద్యాల కర్నూల్‌లో, మానసిక దివ్యాంగులను గుర్తించి వారికి సరి అయిన వైద్యము, మంచి ఆహారము అందించి ఆరోగ్యవంతులుగా చేసి తిరిగి వారి కుటుంబ సభ్యుల చెంతకు చేర్చడం మనోబంధు ఫౌండేషన్ యొక్క ప్రధాన ధ్యేయం. నిరాధారణకు గురి అయిన వారిని గుర్తింపు పొందిన అనాధ శరణాలయాలలో, వృద్ధాశ్రమాలలో చేర్పించడం జరుగుతుంది. అదేవిధంగా ఇప్పటివరకు చాలా మందిని మానసిక రోగులను రిమ్స్ కడప, విశాఖపట్నం, ఎర్రగడ్డ హైదరాబాద్ లో చేర్పించి వారిని ఆరోగ్యవంతులుగా చేయడం జరిగినది. కావున రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్నటువంటి మనోబంధు స్పెషల్ డ్రైవ్ లో మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ విభాగము, పోలీస్ విభాగము, అన్ని స్వచ్ఛంద సేవా సంస్థల సహకారంతో మానసిక దివ్యాంగులను గుర్తించి వారి ఆరోగ్యాన్ని కాపాడుట ప్రతి ఒక్కరి, పౌరుల యొక్క విధిగా సేవగా హక్కుగా అందరూ కూడా భాగస్వాములు అవుతూ మానసిక దివ్యాంగులు ఎవరైనా ఎదురుపడినచో 9618381444, ఏరియా ఫోటోలు మాకు వాట్సప్ చేయగలరు.



శ్రీవారిని దర్శించుకున్న సెంట్రల్ బోర్డ్ ఆఫ్ డైరెక్ట్ ట్యాక్సెస్ (సిబిడిటి) చైర్మన్ రవి అగర్వాల్ రంగనాయకుల మండపంలో రవి అగర్వాల్ కు శేష వస్త్రం కప్పి తీర్థప్రసాదాలను అందజేసిన టీటీటీనాయకుల మండపంలో రవి అగర్వాల్ కు శేష వస్త్రం కప్పి తీర్థప్రసాదాలను అందజేసిన టీటీటీ చైర్మన్ బీఆర్ నాయుడు.




# సంక్షేమ పథకాలపై న్యాయ విజ్ఞాన సదస్సు...





**కర్నూలు,పెన్ పవర్ అక్టోబర్ 26 :** 25న జిల్లా ప్రధాన న్యాయ మూర్తి జి. కబర్థి సూచనల మేరకు కార్యదర్శి బి.లీలా వెంకట శేషాద్రి జిల్లా న్యాయ సేవా సదన్, కర్నూలు నందు సంక్షేమ పథకాలపై న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. వివిధ శాఖలతో సమన్వయం చేసుకొని, అర్హులైన అట్టడుగు వర్గాల ప్రజలకు సంక్షేమ పథకాల ప్రయోజనాలు అందేలా న్యాయ సేవ అధికార సంస్థ కృషి చేస్తుందని తెలిపారు. సంక్షేమ పథకాలు పొందేందుకు అవసరమైన పత్రాలు ు కుల ధృవీకరణ పత్రం, నివాస ధృవీకరణ పత్రం, ఆదాయ ధృవీకరణ పత్రం, బీపీఎల్ సర్టిఫికేట్, కుటుంబ సభ్యుల ధృవీకరణ పత్రం, రేషన్ కార్డు, ఆధార్ కార్డు మొదలైనవి పొందడానికి సహాయం చేయడం కార్యక్రమంలోని ముఖ్య అంశం అని తెలిపారు. కార్యక్రమంలో అన్ని సంబంధిత శాఖల ప్రతినిధులు, అధికారులు మరియు ఇతర భాగస్వాములు పాల్గొన్నారు.

# ఈ పంట నమోదు కూడా పూర్తి కావాలి

**భారీ వర్షాల నేపథ్యంలో పత్తి, ఉల్లి పంటల హార్వెస్టింగ్ పై రైతులకు అవగాహన కల్పించండి : జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి**




**కర్నూలు,పెన్ పవర్ అక్టోబర్ 26 :** భూకమతాల వర్గీకరణ మార్కింగ్ ప్రక్రియను ఈ నెల 29 వ తేదీ లోపు పూర్తిచేయాలని జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి వ్యవసాయ శాఖ అధికారులను ఆదేశించారు. ఆదివారం మండల,డివిజన్ వ్యవసాయ శాఖ అధికారులతో భూకమతాల వర్గీకరణ, ఈ పంట నమోదు, పత్తి, ఉల్లి పంటల హార్వెస్టింగ్ పై కలెక్టర్ టెలి కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో 9 లక్షల 94 వేల 879 ఖాతాలకు సంబంధించి మార్కింగ్ చేయాల్సి ఉందని, ఇందులో ఇంకా రెండు లక్షలు పెండింగ్ ఉందని, ఈ ప్రక్రియను ఈ నెల 29 వ తేదీ లోపు పూర్తిచేయాలని మండల వ్యవసాయ శాఖ అధికారులను ఆదేశించారు. ఆదోని, హోలహర్వి, ఓర్వకల్లు,ఆలూరు, చిప్పగిరి కృష్ణగిరి మండలాల్లో ఎక్కువగా పెండింగ్ ఉందని, త్వరితగతిన పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. విలేజ్ అగ్రికల్చర్ అసిస్టెంట్ లను అందర్నీ ఒక చోటకు చేర్చి ఆన్లైన్ లో ఈ ప్రక్రియ పూర్తి చేసేలా చూడాలని మండల వ్యవసాయ శాఖ అధికారులను ఆదేశించారు. జిల్లాలోని అన్ని మండలాల వ్యవసాయ శాఖ అధికారులతో మాట్లాడి భూకమతాల వర్గీకరణ మార్కింగ్, పత్తిపంట హార్వెస్టింగ్ వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ పంట నమోదు ను కూడా 29 వ తేదీ లోపు పూర్తిచేయాలని కలెక్టర్ ఆదేశించారు.. ఎక్కడైనా పంట నష్టం జరిగి ఉంటే ఆ వివరాలను కూడా 34 కాలం ప్రొఫార్మాలో వివరాలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. రేపటి నుండి 29 వ తేదీ వరకు భారీ వర్షాల నేపథ్యంలో పత్తి, ఉల్లి పంటల కోత జరుగకుండా రైతులకు అవగాహన కల్పించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. పత్తి పంటకు మంచి రేటు వచ్చే విధంగా హార్వెస్టింగ్ పై రైతులకు సలహాలు అందచేయాలని సూచించారు.. తేమ శాతం లేకుండా పత్తి పంటను డ్రై చేసే విధంగా రైతులకు అవగాహన కల్పించాలని కలెక్టర్ సూచించారు. పత్తి పంట ఎంత సాగు అయింది, ఎన్ని కోతలు కోశారు, ఎంత ధర పలుకుతోంది అన్న వివరాలను పత్తి పంట పండించే మండలాల వ్యవసాయ శాఖ అధికారులను అడిగి తెలుసుకున్నారు. టెలి కాన్ఫరెన్స్ లో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి వరలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

మనం ఏది చదివినా, విన్నా, అర్థం చేసుకున్నా

# అందులో మనం ఎంతమేరకు జీవం పోయగలుగుతున్నాం?

– స్నేహం ఫౌండేషన్ లక్ష్మీ ప్రసన్న





**కడప పెన్ పవర్ అక్టోబర్ 26 :** బోధించే ముందు ఆచరించండి.. బుద్ధ మహాత్మునికి వేలాది మంది శిష్యులు ఉన్నారు. అతని శిష్యులలో ఎవరైనా జ్ఞానోదయం పొందినప్పుడు, ఆయన అతన్ని ఒక నిర్దిష్ట దిక్కున పంపి, అక్కడ ప్రజలకు అవగాహన కల్పించి, వారికి జ్ఞానాన్ని బోధించమని సూచించేవాడు. అతని శిష్యులలో ఒకరు ఆరు సంవత్సరాలుగా ఆయన శిక్షణలో ఉన్నాడు. అతను ఒకరోజు బుద్ధుని వద్దకు వచ్చి, “ఓ మహాత్మా, నేను మీ వద్దకు వచ్చి ఆరు సంవత్సరాలు అయ్యింది. నా తర్వాత చాలా మంది శిష్యులు వచ్చారు. మీరు వారిని ఏదో ఒక దిక్కున పంపి, జ్ఞానాన్ని అందించమని చెప్పారు, కానీ మీరు ఇంకా నన్ను పంపలేదు. నేను ఇంకా జ్ఞానోదయం పొందలేదా?” బుద్ధ మహాత్ముడు చిరునవ్వు నవ్వి, “ జ్ఞానోదయం అయ్యిందా లేదా అన్నది నీకు నీకుగానే నువ్వు అర్థం చేసుకోవాలి”,అన్నారు. శిష్యుడు ఇలా చెప్పాడు, “ఓ బుద్ధా, ఈ ఆరు సంవత్సరాలలో మీరు బోధించినవన్నీ నాకు గుర్తున్నాయి. మీరు నాతో చెప్పినవన్నీ నాకు గుర్తున్నాయి. మీరు నన్ను ఏదైనా అడగవచ్చు. దేనికైనా సమాధానం ఇవ్వడానికి నేను సిద్ధంగా ఉన్నాను. నేను ఏదో ఒక దిశలో వెళ్లి మీ జ్ఞానం గురించి ప్రజలకు చెప్పడానికి దయచేసి నాకు అవకాశం ఇవ్వండి.” బుద్ధ మహాత్ముడు ఇలా చెప్పాడు, “జ్ఞానం తాలూకు పదాలను నువ్వు గుర్తుంచుకోవడం వల్ల ఏమీ రాదు! ఆ జ్ఞానాన్ని నీ ఆచరణలోకి తెచ్చుకుంటే తప్ప. అప్పటి వరకు, దానిని ఆచరించమని నువ్వు ఇతరులను అడగలేవు.” శిష్యుడు, “ఏదైనా సరే, దయచేసి నాకు అవకాశం ఇవ్వండి, దయచేసి నాపై నమ్మకం ఉంచండి, నేను నా జ్ఞానంతో అందరినీ మెప్పించగలను. వారి జీవితంలో శాంతిని కలిగించి, వారు ప్రశాంతంగా జీవించగలిగేలా – నేను ప్రజలకు అలాంటి విషయాలు చెప్పగలను” అని అన్నాడు. బుద్ధ మహాత్ముడు ఇలా చెప్పాడు, “నువ్వు ఇంకా సిద్ధంగా లేవు, నువ్వు సిద్ధంగా ఉన్నప్పుడు, నేనే మిమ్మల్ని సరైన మార్గంలో వెళ్ళమని అడుగుతాను.” దానికి శిష్యుడు, “ఈ ఆరు సంవత్సరాలలో నేను ప్రజలను ప్రభావితం చేయగలిగినంత జ్ఞానం కూడా నాకు మీరు ఇవ్వలేదా?” అని అడిగాడు. బుద్ధ మహాత్ముడు ఇలా చెప్పాడు, “సరే, నువ్వు తూర్పు వైపుగా వెళ్ళు. అక్కడ ఒక గ్రామం కనిపిస్తుంది. వెళ్లి అక్కడ భిక్ష అడుగు, నీ జ్ఞానంతో అక్కడి ప్రజలకు సహాయం చెయ్యి. రేపు ఉదయం ఒంటరిగా అక్కడికి వెళ్లి, సాయంత్రం తిరిగి రా. అక్కడి ప్రజలకు నువ్వు ఎలా సహాయం చేశావో తిరిగొచ్చి చెప్పు.” శిష్యుడు అది విని చాలా సంతోషించి, బుద్ధుని ఆశీస్సులు తీసుకుని వెళ్ళిపోయాడు. రాత్రంతా జ్ఞానాన్ని సేకరిస్తూనే ఉన్నాడు. మరుసటి రోజు, ఆ గ్రామ ప్రజలతో పాటు బుద్ధుడు కూడా తనను చూసి ముగ్ధుడైపోయేలాగా, అలాంటి జ్ఞాన ముద్ర ఆ గ్రామంలో వేయాలని తనలో తాను అనుకున్నాడు. ఉదయానే మేల్కొని, బుద్ధ మహాత్మునికి నమస్కరించి, ఆపై తూర్పు దిక్కుగా బయలుదేరాడు. అతను సాయంత్రం తిరిగి వచ్చినప్పుడు, అతని నుదిటికి గాయమై రక్తస్రావం అవుతూండడం బుద్ధుడు చూశాడు. బుద్ధుడు, “నీకు ఆ గాయం ఎలా అయింది?”, అడిగాడు. శిష్యుడు ఇలా చెప్పాడు, “అయ్యో గురుదేవా, అక్కడి ప్రజలు చాలా దుర్మార్గులు, వారికి కనీస తెలివితేటలు కూడా లేవు, నేను భిక్ష అడగడానికి ఆ గ్రామానికి వెళ్ళాను, కాని నాకు ఎవ్వరూ ఏమీ ఇవ్వలేదు. అందరూ నన్ను దుర్భాషలాడారు. ఒక వ్యక్తి నాకు భిక్ష ఇచ్చాడు, కానీ అతను దానిని క్రిందకు విసిరి, “తీసుకో “, అన్నాడు. నేను వారికి చాలా వివరించాను, కాని వారు నా మాట వినడానికి సిద్ధంగా లేరు. బదులుగా, వారు నాతో గొడవ పడ్డారు, దానివల్లే నేను గాయపడ్డాను. ఓ బుద్ధా, మనుషులకు కొంత జ్ఞానం ఉన్న చోటికే నన్ను పంపండి, ఇలాంటి చోటికి కాదు.” శిష్యుడి మాటలు విని బుద్ధుడు నవ్వి, “ఇతర గ్రామాలలో కూడా ఇలాంటి వ్యక్తులే కనిపిస్తే ఏం చేస్తావు?” అని అడిగాడు. శిష్యుడు అన్నాడు, “అయ్యో బుద్ధా, అలాంటి వారికి ఎవరూ జ్ఞానాన్ని అందించలేరు, ఆ వ్యక్తులు అజ్ఞానులు, వారికి ఏదైనా ఎవరు వివరించగలరు!” బుద్ధ మహాత్ముడు ఇలా అన్నాడు, “వారు అజ్ఞానులు కాదు, తెలివైనవారు. కానీ వారికి వారి స్వంత జ్ఞానం ఉంది. ఇప్పుడు నువ్వు మరొకరి జ్ఞానాన్ని దెబ్బతీస్తే, స్పష్టంగా వారు ఏదో ఒకటి అంటారు. నీకు అలాంటి వ్యక్తులు ప్రతిచోటా కనిపిస్తారు. అప్పుడు నువ్వు వారికి నీ జ్ఞానాన్ని ఎలా అందిస్తావు? “ అని అంటూ శిష్యునితో “నువ్వు ఈరోజు విశ్రాంతి తీసుకో. రేపు సాయంత్రం నా దగ్గరకు రా” అన్నాడు. శిష్యుడు అతనికి నమస్కరించి వెళ్ళిపోయాడు. అతను మరుసటి రోజు సాయంత్రం బుద్ధుని వద్దకు తిరిగి వచ్చినప్పుడు, మరొక శిష్యుడు అక్కడ ఉన్నాడు. అతని చేతికి గాయమైంది. శిష్యుని చేతికి ఉన్న గాయానికి బుద్ధుడు కట్టు కట్టి, “నీకు ఈ గాయం ఎలా అయ్యింది?” అని అడిగాడు. శిష్యుడు ఇలా చెప్పాడు, “ఓ బుద్ధా, మీరు నన్ను తూర్పున ఉన్న గ్రామానికి వెళ్ళమని చెప్పారు. అక్కడే నేను గాయపడ్డాను.” బుద్ధుడు “అక్కడ జరిగినదంతా చెప్పు” అన్నాడు. శిష్యుడు ఇలా చెప్పాడు, “ఓ బుద్ధా, నేను అందరినీ భిక్ష అడిగాను, కానీ ఎవరూ నాకు ఏమీ ఇవ్వలేదు. భిక్ష ఇచ్చిన ఒక్క వ్యక్తీ కూడా దానిని నేలమీద విసిరి, “తీసుకో” అన్నాడు. నేను నిశ్శబ్దంగా దానిని ఎత్తుకొని నా పాత్రలో పెట్టుకుని, అతనికి మంచి జరగాలని ఆశీర్వదించాను, అప్పుడు ఆ వ్యక్తి నాతో, ‘నువ్వు చాలా విచిత్రమైన వ్యక్తివి, నేను నిన్ను అవమానిస్తున్నాను, కానీ నువ్వు నన్ను ఆశీర్వదిస్తున్నావు’ అని అన్నాడు. నేను అతనితో, ‘నువ్వు దాతవి, నీవు నాకు దానమిచ్చావు కాబట్టి నేను నిన్ను ఆశీర్వదిస్తున్నాను’ అని చెప్పాను. ఆ తర్వాత అక్కడి నుంచి ముందుకు వెళ్లగానే కొందరు నన్ను అక్కడి నుంచి వెళ్లిపొమ్మన్నారు. నన్ను దుర్భాషలాడారు, నాపై రాళ్ళు రువ్వారు, అది నన్ను బాధించింది. నేను తిరిగి వచ్చేస్తుంటే ఒక తల్లి రోదించడం చూసాను. అనారోగ్యంతో ఉన్న తన బిడ్డ గురించి ఆమె ఆందోళన చెందుతూ ఉంది. నేను వెంటనే అడవికి వెళ్లి ఆమె కోసం ఔషధ మూలికలు తెచ్చాను, కానీ అక్కడి ప్రజలు ఆమెకు మూలికలు ఇవ్వడానికి అనుమతించలేదు. ముందు బిడ్డను చూసుకోవడానికి నన్ను అనుమతించమని వారిని అభ్యర్థించాను, తరువాత, వారు చెప్పినట్లే చేస్తానని వాగ్దానం చేసాను. అప్పుడు నాకు భిక్ష ఇచ్చిన వ్యక్తి గ్రామస్తులను ఒప్పించాడు, చివరకు వారు ఆ బిడ్డకు మూలికల మందు వేయడానికి నన్ను అనుమతించారు. కాసేపటికే పిల్లవాడు బాగుపడ్డాడు. వారి అసభ్య ప్రవర్తనకు గ్రామస్తులు క్షమాపణలు చెప్పి నాకు కృతజ్ఞతలు తెలిపారు. తర్వాత అక్కడి నుంచి తిరిగి వచ్చేసాను. ఓ బుద్ధా, నేను మిమ్మల్ని ఒకటి అభ్యర్థించాలనుకుంటున్నాను. ఆ ఊరి ప్రజలు చాలా అమాయకులు, సాదాసీదాగా ఉన్నారు. నేను రోజూ అదే గ్రామానికి వెళ్లి భిక్ష అడగవచ్చా?” మొదటి శిష్యుడు కూడా ఇదంతా వింటున్నాడు. ఇదంతా విన్న అతను బుద్ధుని పాదాలపై పడి, “ఓ బుద్ధా, ఇతరులకు జ్ఞానం ఇవ్వడానికి నేను ఇంకా సరిపోనని అర్థం చేసుకున్నాను” అన్నాడు. బుద్ధ మహాత్ముడు ఇలా చెప్పాడు, “మనం లోపల ఉన్నట్లే, బయటి వ్యక్తులను చూస్తాం, మనల్ని మనం మార్చుకోకపోతే, మనం ఎవరినీ మార్చలేం. మనలో మార్పు ముఖ్యమైనది, ఏదైనా బోధించే ముందు, దానిని ఆచరణలో పెట్టడం చాలా ముఖ్యం.” ఒక బిచ్చగాడు ఒక రాజభవనంలో ఎక్కువ కాలం ఉండలేడు, భగవంతుని దయతోనో లేదా రాజు దయతోనో అతను అక్కడ ఉండడానికి అనుమతించ బడతాడు. రాజభవనంలో ఉండాలంటే రాజుకుండాల్సిన లక్షణాలు పెంచుకోవాలి. మనల్ని మనం అంతర్గతంగానే కాకుండా మన ప్రవర్తనలో, మన జీవనశైలిలో కూడా అభివృద్ధి చేసుకోవాలి. సంపూర్ణ పరివర్తన అవసరం. ప్రతీది మారాలి.

**దాజీజి**
**హార్ట్ ఫుల్ నెస్ ధ్యానం**
**అనువాదబృందం ఆంధ్రప్రదేశ్**

## త్వరలో లబ్ధిదారులకు 976 గృహాల కేటాయింపు


– నగర పాలక సంస్థ కమిషనర్ పి. విశ్వనాథ్



**కడప, పెన్ పవర్, అక్టోబర్ 26 :** నగర శివారు జగన్నాథగట్టు వద్ద ఉన్న ఎన్టీఆర్ కాలనీలో 976 మంది టిడ్కో లబ్ధిదారులకు త్వరలో గృహాలను కేటాయించేందుకు చర్యలు వేగవంతం చేశామని నగరపాలక సంస్థ కమిషనర్ పి.విశ్వనాథ్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్ర మంత్రులు టీజీ భరత్, పి.నారాయణ సమీక్షలో తీసుకున్న నిర్ణయాలను పక్కా ప్రణాళికతో అమలు చేస్తున్నామన్నారు. ప్రస్తుతం టిడ్కో గృహాల్లో పెయింటింగ్, కార్పెంట్రీ, ప్లంబింగ్ వంటి పనులు వేగంగా కొనసాగుతున్నాయని పేర్కొన్నారు. రహదారులు, డ్రైనేజీ వ్యవస్థ, తాగునీరు, విద్యుత్ దీపాలు, రేషన్, పెన్షన్ వంటి ప్రాథమిక సదుపాయాలు ఇప్పటికే అందుబాటులో ఉన్నాయని, అదనంగా పోలీస్ ఔట్ పోస్ట్, అర్బన్ హెల్త్ సెంటర్, అంగన్వాడీ కేంద్రం వంటి సౌకర్యాలు కల్పించేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. లబ్ధిదారులు త్వరితగతిన రిజిస్ట్రేషన్ ప్రక్రియ పూర్తి చేసుకుని తమ ఇళ్లలోకి ప్రవేశించవలసిందిగా కమిషనర్ సూచించారు.

# ఏమీ లేనప్పుడు ఏమి ఉండేది?

– సమ్మిరెడ్డి కృష్ణారెడ్డి...





**కడప పెన్ పవర్ అక్టోబర్ 26 :** శూన్యత/ఏమీ లేనితనం యొక్క శక్తి ఒకప్పుడు ఒక చిన్న పక్షి ఎగరడానికి భయపడేది. తల్లి బయటకు వెళ్ళమని, కనీసం రెక్కలు అయినా కొట్టుకోవడం ప్రారంభించమని ప్రోత్సహిస్తూనే ఉండేది. అందువల్ల ఇతర పక్షులు తమ రెక్కలను పరీక్షించుకుంటూ ఉండగా, ఆ చిన్న పక్షి గూడులో కూర్చుని చూస్తూ ఉండేది. ఒక రాత్రి నిద్రపట్టనప్పుడు, చెట్లను దాటి అక్కడ ఏమి ఉందా అని ఊహించసాగింది. “అమ్మా, చెట్లను దాటి, అక్కడ ఏమి ఉంది?” అని తల్లిని అడిగింది.

సగం నిద్రలో ఉన్న తల్లి “ఏం లేదు... పడుకో” అని గొణిగింది. “ఏమిలేదా!” చిన్న పక్షి ఆశ్చర్యపోయింది. దాని గురించి ఆలోచించకుండా ఉండలేకపోయింది. మరుసటి రోజు ఉదయం చిన్న పక్షి వెళ్లిపోయింది, ఏమి జరిగిందా అని అందరూ ఆశ్చర్యపోయారు. ఆ చిన్న పక్షి ‘ఏమి లేదు’ అనేదాన్ని వెతుకుతూ నడుస్తూనే ఉంది.

దారిలో ఒక అందమైన నదీతీరం, ప్రత్యేకమైన పువ్వులు, సుందరమైన దృశ్యాలు చూసాడు, ఇతర పక్షులను, జంతువులను కలుసుకుంది. అలా నడుస్తూ ఉండగా, అకస్మాత్తుగా రంగురంగుల పక్షుల గుంపు ఎగురుతూ వచ్చి ఆ చిన్న పక్షిని “ఏం వెతుకుతున్నావు?” “ఏమీ లేదు,” అని పక్షి సమాధానం చెప్పింది. “అయితే మాతో రా”, అన్నాయి. ఆ చిన్న పక్షి తనకు ఎగరడానికి భయమన్న మాట మర్చిపోయింది. తాను కూడా తన రెక్కలు విప్పి ఆ రంగురంగుల పక్షుల గుంపుతో ఎగిరిపోయింది. ఇంటికి తిరిగి వచ్చిన తర్వాత కంగారుపడుతున్న తల్లి ఇలా అడిగింది, “నువ్వు ఎక్కడకి వెళ్లవు? ఏమి చూశావు? నువ్వు ఇంత బాగా ఎగరడానికి ఏమి జరిగింది?” “ఏమిలేదు!” చిన్న పక్షి తన రెక్కలను రెపరెపలాడిస్తూ, ముద్దాడుతూ ఆనందంగా చెప్పింది. “ఏమీ లేనితనం”, ‘శూన్యత’ అనేది దేనినైనా సాధ్యం చేస్తుంది, ప్రతీదాన్ని సాధ్యం చేస్తుంది. మనం చిక్కుకుపోయిన ప్రతిసారీ మన జీవితాన్ని తిరిగిపొందడానికి ఇది అత్యంత శక్తివంతమైన సాధనం. మనకు తెలుసుకోవలసినదేమిటంటే ‘నాకు ఏమీ తెలీదు’ అన్న విషయం మాత్రమే. అదే మానవ జ్ఞానం యొక్క ఔన్నత్యం. రిఫరెన్స్: వార్ అండ్ పీస్, లియో టాల్ స్టాయ్ ఏమీ లేనప్పుడు విశ్వంలో సంపూర్ణ సమతుల్యత ఉందిబీ సంపూర్ణ సమతుల్యత మాత్రమే ఉంది. అదే మన ఉద్దేశ్యం కావాలి. భగవంతుడు ‘ఏమీ – లేనితనం’ నుండి సృష్టించబడ్డాడు. సాధన ద్వారా, మీరు సృష్టికి ముందు ఉన్న అసలైన స్థితిని చేరుకున్నారంటే, మీరు భగవంతుణ్ణి కూడా అధిగమిస్తున్నారని అర్థం.

**దాజీజి**
**హార్ట్ ఫుల్ నెస్ ధ్యానం**
**అనువాదబృందం ఆంధ్రప్రదేశ్**

13 ప్రైవేట్ బస్సుల స్వాధీనం

## 27 ప్రైవేట్ బస్సులపై కేసులు నమోదు




**తిరుపతి పెన్ పవర్ అక్టోబర్ 26 :** వివిధ ప్రాంతాల నుండి తిరుపతికి వచ్చిన బస్సులను తిరుపతి నగరంలో విస్తృతంగా రవాణా శాఖ వారు మరియు పోలీస్ శాఖ వారు సంయుక్తంగా తనిఖీలు నిర్వహించారు. రవాణా శాఖ కమిషనర్ వారి ఆదేశాల మేరకు మరియు తిరుపతి జిల్లా ఎస్పీ సుబ్బరాయుడు ఆదేశాల మేరకు ఈ వాహన తనిఖీలు చేపట్టడం జరిగింది. బస్సులో అనుకోకుండా సంభవించే అగ్ని ప్రమాదాల నుండి తక్షణమే జాగృతం కాగల అంశాలపై ప్రత్యేక నిఘా ఉంచాలని జిల్లా ఎస్పీ శ్రీ సుబ్బరాయుడు గారు ఆదేశాలు జారీ చేశారు.ముఖ్యంగా వాహనానికి సంబంధించిన ప్రధాన ధ్రువపత్రాలపై మాత్రమే కాకుండా వాహనంలో ప్రయాణికుల భద్రతకు మరియు వారి సురక్షిత ప్రాణానికి సంబంధించిన సాంకేతిక అంశాలపై దృష్టి సారించాలని జిల్లా రవాణా శాఖ అధికారి కొర్రపాటి మురళీమోహన్ తెలియజేశారు.

రాత్రి జరిగిన తనిఖీలలో 27 వాహనాలపై కేసు నమోదు చేయడం జరిగింది. ఈరోజు ఉదయం జరిపిన తనిఖీలలో హైదరాబాద్ ,బెంగుళూరు, సేలం, మధురై, పాండిచ్చేరి, జబల్పూర్, నుండి తిరుపతికి చేరుకున్న 13 వాహనాలపై కేసులు నమోదు చేయడం జరిగింది. ముఖ్యంగా FDAS (Fire detection and alarm system అగ్ని గుర్తింపు మరియు హెచ్చరిక వ్యవస్థ) మరియు FDSS ( Fire Detection and Suppression System అగ్ని వ్యాప్తి తగ్గింపు వ్యవస్థ) వాహనాల్లో లేని కారణంగా 13 వాహనాలపై కేసులు నమోదు చేసుకుని వాహనాలను స్వాధీన పరుచుకుని మంగళం ఆర్టీసీ డిపోకు తరలించారు. ఈ తనిఖీలలో పోలీస్ అధికారులు అగ్నిమాపక నియంత్రణ పరికరం మరియు అత్యవసర ద్వారం ప్రతి వాహనంలో మోటారు వాహన నియమ నిబంధనలను అనుసరించి ఉన్న విధానాన్ని క్షుణ్ణంగా పరిశీలించారు. ప్రయాణికుల భద్రతా దృష్ట్యా ఏప్రిల్ 2019 తర్వాత రిజిస్టర్ అయిన బస్సులకు FDAS ఉండాలని , అక్టోబర్ 203 నుండి రిజిస్టర్ అయిన వాహనాలకు FDSS ఉండాలని బస్సు యజమానులు ఈ విషయం గమనించాలని జిల్లా రవాణా శాఖ అధికారి తెలియజేశారు. తనిఖీలలో అదనపు ఎస్పీ శ్రీ రవి మనోహరాచారి, నగర డిఎస్పి భక్తవత్సలం, ట్రాఫిక్ డిఎస్పి భక్తవత్సలం మరియు సీఐలు మోటార్ వాహన తనిఖీ అధికారులు శ్రీనివాసరావు, మోహన్ కుమార్ ఆంజనేయ ప్రసాద్ మరియు ఆంజనేయ వర్మ ఈ తనిఖీల్లో పాల్గొన్నారు.

## సింహాచలం నిత్య అన్నప్రసాద నిధికి విరాళం

* శ్రీ స్వామివారిని దర్శించుకున్న మాజీ మంత్రి కళావెంకటరావు దంపతులు





**సింహాచలం, పెన్ పవర్, అక్టోబర్ 26 :** ప్రఖ్యాత పుణ్యక్షేత్రమైన శ్రీ వరాహ లక్ష్మీ నరసింహ స్వామి వారి దేవస్థానం, సింహాచలంలో ఆదివారం నాడు చీపురుపల్లి శాసన సభ్యులు, తెలుగుదేశం పార్టీ పొలిట్ బ్యూరో సభ్యులు, మాజీ మంత్రి కిమిడి కళావెంకటరావు తన సతీమణి కిమిడి విజయలక్ష్మీ, కుటుంబ సభ్యులతో కలిసి స్వామివారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి కిమిడి రామామల్లిక్ నాయుడు కూడా వారితో పాటు ఉన్నారు. ఆలయ ప్రాంగణానికి విచ్చేసిన కళావెంకటరావు దంపతులను ఆలయ సహాయ కార్యనిర్వహణాధికారి కె.తిరుమలేశ్వర్ రావు, పిల్లా శ్రీనివాసరావు పర్యవేక్షణాధికారి, అర్చక స్వాములు, పి.ఆర్.ఓ. నాయుడు తదితర అధికారులు సంప్రదాయబద్ధంగా స్వాగతం పలికారు. తదుపరి, దంపతులు ముందుగా పవిత్ర కప్పస్తంభ ఆలింగనం సేవలో పాల్గొని, అనంతరం స్వామివారి దర్శనానందాన్ని పొందారు. దర్శనానంతరం వేదపండితులు వేదమంత్ర ఘోషల మధ్య, నాదస్వర మంగళవాయిద్యాల సాహిత్యంతో దంపతులకు వేదాశీర్వచనం అందజేశారు. ఆలయ సహాయ కార్యనిర్వహణాధికారి స్వామివారి శేష వస్త్రంతో సత్కరించి, పవిత్ర తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ సందర్భంగా కళావెంకటరావు దంపతులు తమ మనవడు నిఖిలాన్స్ సాయి కళా చంద్ర నాయుడు జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని, స్వామివారి నిత్య అన్నప్రసాద నిధికి రెండు లక్షల ముప్పై రెండు రూపాయలు విరాళాన్ని అందించారు. మనవడు నిఖిలాన్స్ సాయి కళా చంద్ర నాయుడు జన్మదినోత్సవం సందర్భంగా రూ. లక్ష,16లు, కిమిడి కళావెంకటరావు దంపతులు తరఫున రూ. లక్ష, 16లు, మొత్తం రూ.రెండు లక్షల, 32లు ఈ మొత్తాన్ని దేవస్థానం డొనేషన్ కౌంటర్ వద్ద నగదు చెల్లించి రసీదు స్వీకరించారు. అనంతరం ఆలయ సహాయ కార్యనిర్వహణాధికారి వారికి నిత్య అన్నప్రసాద బాండ్ను అందజేశారు. ఇంత మొత్తంలో విరాళాన్ని అందించినందుకు ఆలయ అధికారులు, సిబ్బంది కిమిడి కళావెంకటరావు దంపతులకు మరియు వారి కుటుంబ సభ్యులకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

## నల్లదిబ్బ రోడ్డును బీటీ రోడ్డుగా నిర్మించేందుకు చర్యలు

-ఎంపీ పుట్టా మహేష్ కుమార్



**ఏలూరు ఏలూరు అక్టోబర్ 26 పెన్ పవర్ :** స్థానిక వన్ టౌన్ 1%ః%2 డివిజన్లో పరిధిలో నల్లదిబ్బ, సాయి నగర్ ఏరియాలోని రోడ్లను ఏలూరు పార్లమెంట్ సభ్యులు పుట్టా మహేష్ కుమార్ శనివారం పరిశీలించారు.రోడ్డు పరిస్థితిని పరిశీలించిన ఎంపీ.బీటీ రోడ్డు నిర్మాణానికి అక్కడి ప్రజలకు హామీ ఇచ్చారు.?ఆధ్వానంగా మారిన నల్లదిబ్బ- సాయినగర్ రోడ్డును త్వరలోనే బీటీ రోడ్డుగా నిర్మించేందుకు చర్యలు తీసుకుంటామని అన్నారు. ఏలూరు ఎమ్మెల్యే బడేటి రాధాకృష్ణ(చంటి)తో కలిసి శనివారం సాయంత్రం ఈ రోడ్డును పరిశీలించారు.రూ.50 లక్షల అంచనా వ్యయంతో బీటీ రోడ్డు పనులకు ప్రతిపాదనలు కూడా తయారు చేశామని, త్వరలోనే రోడ్డు నిర్మాణానికి శ్రీకారం చుడతామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రెడ్డి అప్పలనాయుడు, ఈ దా చైర్మన్ పెద్దిబోయిన శివప్రసాద్, కో ఆప్షన్ సభ్యులు ఎస్ ఎం ఆర్ పెదబాబు, అగ్రికల్చర్ కోపరేటివ్ సొసైటీ బ్యాంక్ చైర్మన్ అమరావతి అశోక్, టిడిపి నాయకులు బొద్దాని శ్రీనివాస్, కార్పొరేటర్ జున్నూరి కనక నరసింహారావు, డివిజన్ ఇంచార్జ్ లు తీయాల రవి ప్రసాద్, ఇతర స్థానిక నేతలు పాల్గొన్నారు.

# గోపాలపట్నంలో ఇంటర్ డిస్ట్రిక్ట్ టేబుల్ టెన్నిస్ టోర్నమెంట్





**విజేతలకు మౌర్యసింహ్ టీడీపీ యువనేత అభినందనలు**

**గోపాలపట్నం, పెన్ పవర్, అక్టోబర్ 26 :** ఇండోర్ స్పోర్ట్స్ కాంప్లెక్స్, గోపాలపట్నం, జడ్పీహెచ్ స్కూల్ గ్రౌండ్ వేదికగా ఎస్జీఎఫ్ స్కూల్ గేమ్ ఫెడరేషన్ ఆంధ్రప్రదేశ్ ఆధ్వర్యంలో జరిగిన ఇంటర్ డిస్ట్రిక్ట్ టేబుల్ టెన్నిస్ టోర్నమెంట్ కమ్ సెలక్షన్ విజయవంతంగా ముగిసింది. ఈ పోటీలలో రాష్ట్రంలోని 13 జిల్లాల నుంచి అండర్-14, అండర్-17, అండర్-19 విభాగాల బాలబాలికలు ఉత్సాహంగా పాల్గొన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రతిభ కనబరిచిన క్రీడాకారులు తుది రౌండ్లో ఉత్కంఠభరితంగా పోటీ పడగా, విజేతలకు బహుమతులు ప్రదానం చేసే కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గణబాబు తనయుడు, టీడీపీ యువనేత మౌర్యసింహ్ హాజరయ్యారు. ఆయన స్వయంగా విజేత క్రీడాకారులకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మౌర్యసింహ్ విజేతలకు అభినందనలు తెలుపుతూ, క్రీడలు యువతలో క్రమశిక్షణ, పోటీ భావన, ఆరోగ్యాన్ని పెంపొందించడంలో ముఖ్య పాత్ర పోషిస్తాయని పేర్కొన్నారు. రాష్ట్ర స్థాయిలో మాత్రమే కాకుండా జాతీయ స్థాయిలో కూడా ప్రతిభ చూపేలా క్రీడాకారులు కృషి చేయాలని పిలుపునిచ్చారు. యువత క్రీడా రంగం ద్వారా రాష్ట్రానికి పేరు ప్రతిష్టలు తేవాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో 92వ వార్డు టీడీపీ ఇంచార్జ్ దాడి రమేష్ నాయుడు, నారిపిన్ని సత్తిరాజు, ఎస్జీఎఫ్ స్కూల్ గేమ్ ఫెడరేషన్ ఆంధ్రప్రదేశ్ సభ్యులు, స్కూల్ సిబ్బంది, మరియు 13 జిల్లాల క్రీడాకారులు పాల్గొన్నారు. ఈ టోర్నమెంట్ ద్వారా ఎంపికైన క్రీడాకారులు త్వరలో జరగబోయే రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొననున్నారు. నిర్వాహకులు ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన ప్రతీ ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు.

# గాజువాక ట్రక్ డ్రైవర్ హత్య కేసు చేధన - రెండు రాష్ట్రాల నిందితులు అరెస్ట్ చేసిన పోలీస్ లు





**గాజువాక :పెన్ పవర్ ,అక్టోబర్ 25**

విశాఖపట్నం సిటీ పోలీస్ గాజువాక క్రైమ్ పోలీస్ స్టేషన్ అధికారులు కేవలం పది రోజుల్లోనే ట్రక్ డ్రైవర్ హత్య కేసును ఛేదించి, ఛత్తీస్గఢ్ రాష్ట్రానికి చెందిన ఇద్దరు అంతర్రాష్ట్ర నిందితులను అరెస్ట్ చేశామన పత్రికా విలేకరుల సమావేశంలో పోలీస్ లు కేసు వివరాలు తెలిపారు .

2025 అక్టోబర్ 15న గాజువాక పోలీస్ స్టేషన్లో ఒక అసహజ మరణం కేసు (క్రైమ్ నంబర్ 461/2025, సెక్షన్ 194 బి ఎన్ ఎస్ ఎస్ నమోదు అయిందని

ఫిర్యాదుదారుడు నజీబ్ హుస్సేన్ తెలిపిన ప్రకారం, తన సోదరుడు మిరాజ్ హుస్సేన్ వయసు 35 సంవత్సరాలు ు ఎస్.కె. రోడ్ వేస్ సంస్థలో డ్రైవర్గా పనిచేస్తూ, ఛత్తీస్గఢ్ రాష్ట్రంలోని బూకెల్ గ్రామానికి చెందిన వ్యక్తి ు తన ట్రక్లోనే మృతిచెందాడని .

ట్రక్ నంబర్ సి జి -06హెచ్ ఏ -7988, గాజువాక ఆటోనగర్ రోడ్లో రామా ఎంటర్ప్రైజెస్ ఎదుట నిలిపివుండగా మృతదేహం గుర్తించబడిందని . పోలీసులు విచారణలో ఈ హత్య అక్టోబర్ 11 నుంచి 14 మధ్యకాలంలో జరిగినట్లు గుర్తించామనీ

కేసు దర్యాప్తు అధికారి ఎస్ఐ చి. హరికృష్ణ సంఘటనా స్థలాన్ని పరిశీలించి, రక్తపు మరకలతో ఉన్న బట్టలు, విరిగిన ఇనుప రాడ్ వంటి సాక్ష్యాలను స్వాధీనం చేసుకొని, మృత దేహాన్ని కింగ్ జార్జ్ ఆసుపత్రి మార్చురీకి తరలించి పోస్టుమార్టం నిర్వహించామన్నారు .

మృతుడి మొబైల్ ఫోన్ రియల్ మీ సి 67 5%+% కాల్ రికార్డులను పరిశీలించగా, ఆ ఫోన్ ఛత్తీస్గఢ్ రాష్ట్రంలోని సరైపాలి, మహాసముంద్ జిల్లా పరిధిలో ఉపయోగించబడుతున్నట్లు గుర్తించామన్నారు . అక్కడి స్థానిక పోలీస్ సహాయంతో ఇద్దరు అనుమానితులను గుర్తించామన్నారు .

కేసు లో ఏ ఇంద్రపాల్ అలియాస్ ఇంద్ర సింగ్ రాజ్పుత్ 27 సంవత్సరాలు %-% లారీ డ్రైవర్

ఏ 2 రతీ నాయక్ 25 ఏళ్లు %-% క్లీనర్, పేయింటర్ పనులు చేస్తూన్నాడాని

ఇద్దరూ ఛత్తీస్గఢ్ రాష్ట్రం సరైపాలి గ్రామ నివాసులు అని తెలిపారు విచారణలో, ఇద్దరు నిందితులు అక్టోబర్ 13న మద్యం సేవించి, డబ్బు కోసం మిరాజ్ హుస్సైన్ను హత్య చేసినట్లు ఒప్పుకున్నారని మద్యం మత్తులో మిరాజ్ వద్ద నగదు ఉన్నట్లు గుర్తించి, దాన్ని దోచుకోవాలనే ఉద్దేశ్యంతో తలపై ఇనుప రాడ్తో బలంగా కొట్టి హత్య చేశామనీ . అనంతరం 7,000 నగదు, మొబైల్ ఫోన్, రీస్ట్ వాచ్ తీసుకుని, ఆయుధాన్ని సమీపంలోని స్క్రాప్ యార్డ్లో దాచిపెట్టి, దువ్వాడ రైల్వే స్టేషన్ నుండి ట్రైన్లో పరారయ్యా అని తెలిపారని

విచారణలో ఏ 1 ఇంద్రపాల్ 2025 అక్టోబర్ 10న ఒడిశా రాష్ట్రం సబలపూర్ ప్రాంతంలో వృద్ధుడిని హత్య చేసి 5,000 మరియు మొబైల్ ఫోన్ దోచుకున్నట్లు కూడా అంగీకరించాడని పోలీస్ లు తెలిపారు .

నిందితుల క్రిమినల్ చరిత్ర ను ,సరైపాలి పోలీస్ స్టేషన్లో వీరిపై పూర్వపు కేసులు నమోదయ్యాయి వివరాలు

1. క్రైమ్ నెంబర్ 271/2022 %-% సెక్షన్లు 397, 392 ఆర్ / డబ్లు 34 ఐ పి సి దోపిడీ

2. క్రైమ్ నెంబర్ 142/2022 %-% సెక్షన్లు 294, 323, 506 ఐపిసి అపహాస్యం, దాడి, బెదిరింపు కేసు లు ఉన్నాయని తెలిపారు

ఇద్దరు నిందితులను అక్టోబర్ 25, 2025న రాత్రి 9:00 గంటలకు గాజువాక పోలీసులు అరెస్ట్ చేసి, కోర్టులో హాజరుపరిచి రిమాండుకు పంపించారు.

మృతుడి మొబైల్ ఫోన్ రియల్ మీ సి 67 5 జి

హత్యకు ఉపయోగించిన ఇనుప రాడ్ ను స్వాధీనం చేసుకున్నామని పోలీస్లు తెలిపారు ,

ఈకేసును పది రోజుల్లోనే ఛేదించినందుకు ఎస్ఐ చి. హరికృష్ణ, పోలీసు సిబ్బంది పి సి లు 1554, 3975, 1562, క్లూస్ , ఆర్ ఎఫ్ ఎస్ ఎల్ బృందాల కృషిని కమిషనర్ ఆఫ్ పోలీస్ శంకబ్రత బాగ్చీ, ఐ పి ఎస్ అభినందించారు.

ఛత్తీస్గఢ్లో ఎదురైన పరిపాలనా సవాళ్లను సమర్థంగా ఎదుర్కొని, రెండు రాష్ట్రాల పోలీస్ శాఖలతో సమన్వయం చేసి, నిందితులను విజయవంతంగా విశాఖపట్నానికి తీసుకువచ్చినందుకు ఆయన ప్రశంసించారు.

ఈ కేసు తదుపరి దర్యాప్తు బాధ్యతలను ఇన్స్పెక్టర్ కె. శ్రీనివాసరావు సౌత్ క్రైమ్ అప్పగించారు.

డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్ క్రైమ్స్ లతా మాధురిఐ పి ఎస్ ,ఇన్స్పెక్టర్ కె. పార్తసారథి గాజువాక బృందం కృషిని అభినందించారు. ఈ దర్యాప్తు ఫలితంగా గాజువాక హత్య కేసుతో పాటు ఒడిశా రాష్ట్రం అట్టబారి పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగిన గుర్తించని హత్య కేసును కూడా ఛేదించగలిగామని పోలీస్ లు తెలిపారు



# పోలీసు అమరవీరుల త్యాగాలు చిరస్మరణీయం

### ప్రభుత్వ కళాశాల విద్యార్థులతో ఓపెన్ హౌస్ కార్యక్రమం నిర్వహణ.

### ముంచంగిపుట్టు ఎస్ఐ జే రామకృష్ణ.

**ముంచంగిపుట్టు, పెన్ పవర్, అక్టోబరు 26.** పోలీసు అమరవీరుల త్యాగాలు చిరస్మరణీయంగా, వారిని గుర్తు చేసుకుంటూ ముంచంగిపుట్టు పోలీస్ స్టేషన్ లో జూనియర్ కళాశాల విద్యార్థిని, విద్యార్థులతో ఓపెన్ హౌస్ ప్రోగ్రామ్ నిర్వహించారు. దీనిలో భాగంగా స్టూడెంట్స్ కి పోలీస్ స్టేషన్ విధులు నిర్వహణ ఏ విధంగా జరుగుతుందో వెపన్స్ అండ్ కమ్యూనికేషన్ సిస్టం గురించి వివరించారు. ఈ సందర్భంగా ఎస్సై రామకృష్ణ మాట్లాడుతూ.. పోలీసుశాఖలో ఉపయోగించే వివిధ రకాల ఆయుధాలు, భద్రత పరికరాలు, కమ్యూనికేషన్ సిస్టం వంటివి ఎలా పని చేస్తున్నాయో విద్యార్థులకు ప్రత్యక్షంగా తెలుసుకునేలా అవకాశం కల్పించమన్నారు. ముఖ్యంగా పోలీస్ వ్యవస్థ పై యువతలో అవగాహన, విశ్వాసం పెంపొందించడమే వీటి లక్ష్యమన్నారు. శాంతిభద్రతల పరిరక్షణకు ప్రతి ఒక్కరు బాధ్యత కలిగి ఉండాలని తెలిపారు. ప్రజల రక్షణ కోసం శాంతిభద్రతల పరిరక్షణలో అనేకమంది పోలీసులు అమరులైన విషయాని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో దీనిలో సీఆర్పీఎఫ్, ఏపీఎస్పీ సిబ్బంది, సివిల్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.





# భజన భజన... పాక్ పెద్దలపై ట్రంప్ పొగడ్తల వర్షం!



**హైదరాబాద్  పెన్ పవర్:** గతం మరిచిపోయో ఏమో తెలియదు కానీ గత కొంతకాలంగా పాకిస్థాన్ తో తెగ రాసుకు పూసుకు తిరిగేస్తున్నారు అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్. ఈ క్రమంలో పాక్ ఆర్మీ చీఫ్ కు ప్రత్యేక విందు ఇస్తున్నారు.. పాక్ ప్రధానితో కలిసి తిరుగుతున్నారు.. అంతర్జాతీయ వేదికలమీద అడిగిమరీ పొగిడించుకుంటున్నారు. ఈ క్రమంలో ట్రంప్ కూడా భజన మొదలుపెట్టడం గమనార్హం!అవును... ఇజ్రాయెల్ – హమాస్ ల యుద్ధం ముగింపునకు సంబంధించి ఈజిప్టులో శాంతి ఒప్పందం జరిగిన సందర్భంగా ట్రంప్ ని ఉద్దేశించి ప్రసంగించిన పాకిస్థాన్ ప్రధాని షరీఫ్... తన ఐదు నిమిషాల ప్రసంగంలో ట్రంప్ పై పొగడ్తల వర్షం కురిపించారు. ఇందులో భాగంగా... అధ్యక్షుడు ట్రంప్ నేతృత్వంలో అవిశ్రాంత ప్రయత్నాల తర్వాత గాజాలో శాంతి సాధన అయ్యిందని అన్నారు.ఇదే సమయంలో.. ట్రంప్ ఈ ప్రపంచాన్ని శాంతి, శ్రేయస్సుతో జీవించేలా చేసేందుకు అవిశ్రాంతంగా కృషి చేశారని కొనియాడుతూ... శాంతిని పెంపొందించడానికి ట్రంప్ చేసిన అద్భుతమైన, అసాధారణ కృషికి గుర్తింపుగా.. పాకిస్తాన్ ఆయనను నోబెల్ శాంతి బహుమతికి నామినేట్ చేసింది. ఆయన ప్రేమకు మనం చేయగలిగినది ఇదేనని నేను భావిస్తున్నాను అని అన్నారు.

**ఇప్పుడు ట్రంప్ వంతు..!:**

ఓ పక్క అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ పై పాక్ ప్రధాని, ఆర్మీ చీఫ్ మునీర్ లు పొగడ్తల వర్షాలు కురిపిస్తోన్న వేళ.. ఆదివారం పాక్ ప్రధాని షెహబాజ్ షరీఫ్, సైన్యాధిపతి అసిమ్ మునీర్ లను డొనాల్డ్ ట్రంప్ ప్రశంచించారు. ఇందులో భాగంగా వారిరువురూ గొప్ప వ్యక్తులు అని అన్నారు. ఇదే సమయంలో.. పాకిస్తాన్ – ఆఫ్ఘనిస్తాన్ వివాదాన్ని త్వరగా పరిష్కరిస్తానని ప్రతిజ్ఞ చేశారు.మలేషియాలోని కౌలాలంపూర్ లో జరిగిన ఆసియాన్ శిఖరాగ్ర సమావేశానికి హాజరైన సందర్భంగా థాయిలాండ్ – కంబోడియా శాంతి ఒప్పందంపై సంతకం చేసిన సమయంలో ట్రంప్ మాట్లాడారు. ఈ సందర్భంగా మాట్లాడిన ట్రంప్.. తన పరిపాలనలోని ఎనిమిది నెలల్లో ముగించిన ఎనిమిది యుద్ధాలలో ఇది (థాయ్ – కంబోడియా మధ్య ఘర్షణ) ఒకటి అని అన్నారు.ఈ నేపథ్యంలోనే... 'పాకిస్తాన్ %–% ఆఫ్ఘనిస్తాన్ మధ్య ఘర్షణలు ప్రారంభమయ్యాయని విన్నప్పటి నుంచి దాన్ని ఆపడం మిగిలి ఉందని భావిస్తున్నాను.. నేను దానిని చాలా త్వరగా పరిష్కరిస్తాను.. నాకు వారిద్దరూ తెలుసు.. పాకిస్తాన్ ఫీల్డ్ మార్షల్, ప్రధాన మంత్రి గొప్ప వ్యక్తులు, మేము దానిని త్వరగా పూర్తి చేయబోతున్నాం అనడంలో నాకు ఎటువంటి సందేహం లేదు' అని ట్రంప్ అన్నారు.

**ఇదే ఫస్ట్ టైమ్ కాదు..!:**

పాకిస్థాన్ ప్రధాని, ఆర్మీ చీఫ్ లపై పొగడ్తల వర్షం కురిపించడం అమెరికా అధ్యక్షుడు ట్రంప్ కు ఇదే తొలిసారి కాదు. ఈ ఏడాది సెప్టెంబర్ లో ఐక్యరాజ్యసమితి జనరల్ అసెంబ్లీ కోసం అమెరికాలో ఉన్నప్పుడు పాకిస్తాన్ ప్రధాని.. ట్రంప్ ను వైట్ హౌస్ లో కలిశారు. వారి సమావేశానికి ముందు ట్రంప్ విలేకరులతో మాట్లాడుతూ వారిని తెగ ప్రశంసించారు.ఇందులో భాగంగా.. "వాస్తవానికి, మనకు ఒక గొప్ప నాయకుడు వస్తున్నారు.. పాకిస్తాన్ ప్రధాన మంత్రి వస్తున్నారు.. పాకిస్తాన్ ఫీల్డ్ మార్షల్ వస్తున్నారు.. ఫీల్డ్ మార్షల్ చాలా గొప్ప వ్యక్తి.. ప్రధాన మంత్రి కూడా అంతే.. వారు వస్తున్నారు.." అని చెప్పుకొచ్చారు. మరోవైపు, అసిమ్ మునీర్ ఈ సంవత్సరం రెండుసార్లు వాషింగ్టన్ కు వెళ్లారు.

# కింజరాపు ఫ్యామిలీలో కొత్త సంబరం... పిక్స్ వైరల్!



**హైదరాబాద్  పెన్ పవర్:** కింజరాపు ఫ్యామిలోకి ఇటీవల వారసుడొచ్చిన సంగతి తెలిసిందే. ఇందులో భాగంగా... కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు మరోసారి తండ్రయ్యారు. రామ్మోహన్ నాయుడు, శ్రావ్య దంపతులకు పండంటి మగబిడ్డ జన్మించాడు. శ్రావ్య ఢిల్లీలోని ఓ ఆస్పత్రిలో ఆగస్టు 13న పండంటి మగ బిడ్డకు జన్మనిచ్చారు. ఈ క్రమంలో తాజాగా ఆ బిడ్డకు నామకరణ వేడుక జరిగింది.అవును... రామ్మోహన్ నాయుడికి తొలి సంతానంగా పాప ఉండగా.. రెండో సంతానంగా బాబు పుట్టిన సంగతి తెలిసిందే. కింజరాపు ఫ్యామిలీలోకి వారసుడు రావడంతో ఎర్రన్నాయుడు మళ్లీ పుట్టారంటూ కింజరాపు కుటుంబ అభిమానులు సంతోషంలో ఉన్నారు. వారి సంతోషాన్ని రెట్టిపుచేస్తూ అన్నట్లుగా.. ఎర్రన్నాయుడు గౌరవార్థం ఆ బిడ్డకు ప్రేమగా శివన్ ఎర్రన్నాయుడు అని పేరు పెట్టారు.ఈ కార్యక్రమానికి రాష్ట్రం నుండి అనేక మంది నాయకులు హాజరయ్యారు. ఇందులో ప్రధానంగా ఏపీ అసెంబ్లీ స్పీకర్ అయ్యన్నపాత్రుడు, డిప్యూటీ స్పీకర్ రఘురామ కృష్ణంరాజు తో పాటు రామ్మోహన్ నాయుడి బాబాయ్, రాష్ట్ర మంత్రి కింజరాపు అచ్చన్నాయుడు హాజరయ్యారు. వీరితోపాటు సన్నిహితులు, శ్రేయోభిలాషులు, రాజకీయ సహచరులు హాజరై చిన్నారికి ఆశీస్సులు అందించారు.కాగా... రామ్మోహన్ నాయుడు, శ్రావ్యల వివాహం 2017లో జరిగింది. వీరికి తొలి సంతానంగా పాప ఉండగా.. రెండో సంతానంగా బాబు పుట్టాడు. రామ్మోహన్ నాయుడు 2014,2019, 2024 ఎన్నికల్లో వరుసగా టీడీపీ తరఫు ఎంపీగా గెలిచారు. ప్రస్తుతం కేందద్రమంత్రి వర్గంలో పౌర విమానయాన శాఖ మంత్రిగా ఉన్నారు.

**రామ్మోహన్ నాయుడు కుమారుడికి లోకేష్ ఆశీస్సులు!:**

రాష్ట్ర విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష.. గత నెల మొదటివారంలో ఢిల్లీలోని కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు నివాసానికి వెళ్లారు. ఈ సందర్భంగా... రామ్మోహన్ నాయుడు, శ్రావ్య దంపతులకు జన్మించిన కుమారుడిని ఆయన ఆశీర్వదించారు. బాబును ఎత్తుకొని ముద్దాడారు. ఈ క్రమంలో అక్కడే ఉన్న మాజీమంత్రి బండారు సత్యనారాయణ మూర్తి సతీమణి మాధవీలతని క్షేమ సమాచారాలు అడిగి తెలుసుకున్నారు.

# షాకింగ్... దేశంలో ఐదు మంది పిల్లలకు హెచ్.ఐ.వీ. పాజిటివ్!



**హైదరాబాద్  పెన్ పవర్:** వైద్యంలో నిర్లక్ష్యం జరిగితే ఎలాంటి ఘోరాలు జరుగుతాయనేది తెలిపే మరో షాకింగ్ ఘటన జార?ండ్ లో తెరపైకి వచ్చింది. పశ్చిమ సింగ్ భూమ్ జిల్లాలో వైద్య నిర్లక్ష్యం కారణంగా దిగ్భ్రాంతికరమైన కేసు బయటపడింది! ఇందులో భాగంగా... చైబాసాలోని ప్రభుత్వ ఆసుపత్రిలో రక్త మార్పిడి తర్వాత ఏడేళ్ల తలసేమియా రోగితో సహా కనీసం ఐదుగురు పిల్లలకు హెచ్.ఐ.వీ. పాజిటివ్ ఉన్నట్లు తెలిసింది.అవును.. వైద్యం నిర్లక్ష్యం కారణంగా పాపం పుణ్యం తెలియని ఐదుగురు పిల్లలకు హెచ్.ఐ.వీ. పాజిటివ్ ఉన్నట్లు తేలిన ఘటన జార?ండ్ రాష్ట్ర వ్యాప్తంగా తీవ్ర సంచలనంగా మారింది.. దేశాన్ని తీవ్ర దిగ్భ్రాంతికి గురి చేస్తోంది. తాజాగా వెలుగులోకి వచ్చిన ఈ సంఘటన అంతటా ఆగ్రహాన్ని, భయాందోళనలను రేకెత్తించింది. దీనితో రాంచీ నుండి ఉన్నత స్థాయి వైద్య బృందం తక్షణ దర్యాప్తు చేపట్టింది.శుక్రవారం చైబాసా సదర్ హాస్పిటల్ బ్లడ్ బ్యాంక్ లో తలసేమియా బాధిత బాలుడికి హెచ్.ఐ.వీ. సోకిన రక్తం ఎక్కించారని అతని కుటుంబం ఆరోపించినప్పుడు ఈ విషయం వెలుగులోకి వచ్చింది. శనివారం బృందం తనిఖీ సమయంలో.. తలసేమియాతో బాధపడుతున్న మరో నలుగురు పిల్లలు హెచ్.ఐ.వీ. పాజిటివ్ గా ఉన్నట్లు తేలింది. దీనితో ప్రభావితమైన మైనర్ల మొత్తం సంఖ్య ఐదుకు చేరుకుంది.ఈ విషయం వెలుగులోకి రావడంతో సర్వత్రా ఆందోళన వ్యక్తమైంది. ఈ సందర్భంగా స్పందించిన డాక్టర్ దినేష్ కుమార్... తలసేమియా రోగికి కలుషితమైన రక్తం ఎక్కించబడిందని ప్రాథమిక దర్యాప్తులో తేలిందని.. దర్యాప్తు సమయంలో బ్లడ్ బ్యాంకులో కొన్ని వ్యత్యాసాలు బయటపడ్డాయని.. వాటిని పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించడం జరిగిందని తెలిపారు.

ఈ నేపథ్యంలో... డాక్టర్ శిప్రా దాస్, డాక్టర్ పాశ్వాన్, డాక్టర్ భగత్, జిల్లా సివిల్ సర్జన్ డాక్టర్ సుశాంత్ కుమార్, డాక్టర్ శివచరణ్, డాక్టర్ మిను కుమారిలతో కూడిన దర్యాప్తు బృందం బ్లడ్ బ్యాంక్ కేంద్రంతో పాటు పీడియాట్రిక్ ఇంటెన్సివ్ కేర్ యూనిట్ (పీఐసీయూ) రెండింటినీ తనిఖీ చేసింది. ఈ సందర్భంగా... బాధిత పిల్లల కుటుంబాలతో కూడా ఈ బృందం మాట్లాడింది.ఈ సందర్భంగా స్పందించిన జిల్లా సివిల్ సర్జన్ డాక్టర్ సుశాంత్ కుమార్.. ఇన్ఫెక్షన్ ఎలా వ్యాపిస్తుందో తెలుసుకోవడానికి సమగ్ర దర్యాప్తు జరుగుతోందని అన్నారు. అయితే, రక్త మార్పిడి ద్వారా మాత్రమే ఇన్ఫెక్షన్ వచ్చిందని నిర్ధారించడం తొందరపాటు అవుతుందని.. కలుషితమైన సూదులకు గురికావడం వంటి ఇతర కారణాల వల్ల కూడా హెచ్.ఐ.వీ. సంక్రమణ సంభవించవచ్చని పేర్కొన్నారు.

# సల్మాన్ ను ఉగ్రవాదిగా ప్రకటించిన పాక్.. థాంక్స్ చెప్పిన బలుచిస్తాన్!

**హైదరాబాద్  పెన్ పవర్:** బాలీవుడ్ స్టార్ హీరో, కండల వీరుడు సల్మాన్ ఖాన్ ను పాకిస్థాన్ ప్రభుత్వం ఉగ్రవాదిగా ప్రకటించింది! ఆ దేశ అంతర్గత వ్యవహారాల మంత్రిత్వ శాఖ తాజాగా సల్మాన్ ఖాన్ ను నాల్గవ షెడ్యూల్ లో ఉంచింది. ఈ జాబితా ఉగ్రవాద నిరోధక చట్టం కిందకు వస్తుంది. ఇందులో వ్యక్తులు పాకిస్తాన్ లో చట్టపరమైన చర్యలకు లోబడి ఉంటారు. దీంతో ఈ విషయం ఒక్కసారిగా వైరల్ గా మారింది.అవును... సల్మాన్ ఖాన్ ను ఉగ్రవాదిగా ప్రకటిస్తూ పాకిస్థాన్ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది! ఈ మేరకు దీనిపై ఆ దేశ ప్రభుత్వం అధికారిక నోటిఫికేషన్ కూడా జారీ చేసింది. సల్మాన్ ఖాన్ పై పాకిస్థాన్ ప్రభుత్వం ఈ రేంజ్ లో నిర్ణయం తీసుకోవడానికి ఆయన చేసిన ఆ ప్రసంగం, పాక్ కు అంతగా కోపం తెప్పించిన ఆ మాటలేమిటనేది ఇప్పుడు చూద్దామ్... ! వివరాల్లోకి వెళ్తే... సల్మాన్ ఖాన్ ఇటీవల సౌదీ అరేబియాలో జరిగిన 'జాయ్ ఫోరం 2025' అనే కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మైకందుకున్న ఆయన... బలూచిస్తాన్ ను ప్రత్యేక దేశంగా చెబుతూ మాట్లాడారు. దీంతో.. ఈ వ్యాఖ్యలపై పాకిస్థాన్ రగిలిపోవడం మొదలుపెట్టింది. మరోవైపు సల్మాన్ మాటలు సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి.ఇంతకీ సల్మాన్ ఖాన్ ఏమన్నారంటే.. "భారతీయ సినిమాకు ప్రపంచవ్యాప్తంగా ఆదరణ పెరుగుతుంది.. ఒక హిందీ సినిమాను సౌదీ అరేబియాలో విడుదల చేస్తే తప్పకుండా సూపర్ హిట్ అవుతుంది.. ఆపై తెలుగు, తమిళ్, మలయాళ సినిమాలు కూడా ఇక్కడ కోట్ల రూపాయలు రాబడుతున్నాయి. దీనంతటికీ



కారణం పలు దేశాలకు చెందిన ప్రజలు సౌదీలో ఉండటమేనని చెప్పాలి" అని మొదలుపెట్టారు.
అనంతరం... "బలూచిస్తాన్, ఆఫ్ఘనిస్థాన్, పాకిస్థాన్ నుంచి వచ్చిన ప్రజలు ఇక్కడ ఎక్కువగా ఉన్నారు" అని సల్మాన్ ఖాన్ కొనసాగించారు. అంటే... ఈ మాటల్లో బలూచిస్తాన్ వేరే దేశం అనే అర్థం వచ్చే విధంగా మాట్లాడారు. ఈ వ్యాఖ్యలపై బలుచిస్తాన్ వేర్పాటు వాదులు సల్మాన్ కు సోషల్ మీడియా వేదికగా థాంక్స్ చెబుతూ పోస్టులు పెడుతున్నారు.
ఇందులో భాగంగా... 'సల్మాన్ నిజం మాట్లాడారు.. బలూచిస్థాన్ ఒక ప్రత్యేక దేశం యొక్క భూమి.. ఇది ఒక చారిత్రక వాస్తవం.. బలూచిస్థాన్ పాకిస్తాన్ లో భాగం కాదు.. అది ఆక్రమిత భూభాగం.. మేము బలూచిస్థాన్ నుండి సల్మాన్ బాయ్ ని ప్రేమిస్తున్నాము' అంటూ పోస్టులు పెడుతున్నారు'. దీంతో పాకిస్థాన్ ప్రభుత్వం మరింత రగిలిపోయింది!
కాగా.... ఖనిజ వనరులతో సమృద్ధిగా ఉన్న బలూచిస్తాన్ చాలా వెనుకబడిన ప్రాంతంగా మిగిలిపోయింది. ఇక్కడ ఖనిజ వనరులు పాకిస్థాన్ ఖజానాకు వరంగా మారాయి. ఒక్కమాటలో చెప్పాలంటే... ఈ ప్రాంతంలో ఉన్న బంగారం, బొగ్గు, రాగి, చమురు ఆ దేశ ఖజానాను కాపాడుతున్నాయి. అయినప్పటికీ.. బలూచిస్తాన్ ప్రాంతాన్ని అభివృద్ధి చేయడంలో పాక్ నిర్లక్ష్యంగానే ఉంటోంది.దీంతో... పాక్ ప్రభుత్వ వైఖరిపై బలుచిస్తాన్ ప్రజల్లో వ్యతిరేకత మొదలైంది. ఫలితంగా రాజకీయ అనిశ్చితి ఏర్పడటం, ఆపై వేర్పాటువాదులు శక్తిమంతమవ్వడం జరిగింది. ఇప్పుడు ఏకంగా ప్రత్యేక ఆర్మీని ఏర్పాటు చేసుకునే స్థాయికి బలూచిస్తాన్ చేరుకుంది. చాలా కాలంగా పాక్ కు పక్కలో బల్లెంలా తయారైంది. ఈ నేపథ్యంలో.. బలుచిస్తాన్ ను ప్రత్యేక దేశంగా సల్మాన్ ప్రస్థావించేసరికి పాక్ రగిలిపోతుంది!

# పవన్ అపాయింట్మెంట్ ఇస్తే భీమవరం గుట్టు రట్టు చేస్తా !



**హైదరాబాద్  పెన్ పవర్:** భీమవరం డీఎస్పీ ఇష్యూ గోదావరి జిల్లాలలో ఇపుడు హాట్ టాపిక్ గా మారింది. పవన్ ఏ ముహూర్తాన ఆయన పైన సీరియస్ అయ్యారో తెలియదు కానీ అది రాజకీయంగానూ ప్రకంపనలు సృష్టిస్తోంది. డీఎస్పీ మీద నివేదిక ఉప ముఖ్యమంత్రి హోదాలో పవన్ కోరారు. ఆ మీదట హోం మంత్రి అనిత మీడియాతో మాట్లాడుతూ పవన్ ఈ విషయంలో జోక్యం చేసుకోవడంలో తప్పులేదని అన్నారు. ఇక భీమవరం డీఎస్పీ మంచి వారే అని ఉప సభాపతి రఘురామ క్రిష్ణం రాజు కూడా చెప్పారు. ఇపుడు ఈ ఇష్యూలోకి భీమవరం నుంచి 2019లో వైసీపీ తరఫున ఎమ్మెల్యేగా గెలిచి పవన్ ని ఓడించిన గ్రంధి శ్రీనివాస్ ఎంట్రీ ఇచ్చారు. ఆయన మీడియాతో మాట్లాడుతూ భీమవరం డీఎస్పీ విషయంలో రఘురామ చెప్పిందే నూరు శాతం నిజం అని చెప్పడం విశేషం అయితే భీమవరంలో చాలానే జరుగుతున్నాయని వాటి మీద మొత్తం గుట్టుమట్లు అన్నీ పవన్ ని స్వయంగా కలిసి అన్ని విషయాలు తానే స్వయంగా వివరిస్తారు అంటున్నారు.

**గుట్టు రట్టు చేస్తా :**

భీమవరంలో ఏమి జరుగుతోంది పేకాట జూదాల వెనక ఏమిటి అసలు మ్యాటర్ ఎవరేంటి ఈ దందా వెనక ఎవరున్నారు అన్న దాని మీద మొత్తం గుట్టుని తాను విప్పుతాను అని గ్రంధి శ్రీనివాస్ అంటున్నారు. ఇక డీఎస్పీ జయసూర్య మీద కూటమిలో కొందరు మద్దతుగా మాట్లాడుతూంటే మరికొందరు వ్యతిరేక గళం వినిపిస్తున్నారు. ఈ నేపథ్యంలో మాజీ ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ భీమవరం డీఎస్పీకే మద్దతుగా మాట్లాడడం విశేషంగా అంతా చూస్తున్నారు. అంతే కాదు ఆయన కొన్ని సంచలన వ్యాఖ్యలు చేశారు. కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక గడచిన పదిహేడు నెలల కాలంలో పద్నాలుగు నెలల పాటు సాగిన పేకాట దందాలను ఉక్కు పాదంతో డీఎస్పీ అణచివేశారు అని చెప్పారు. అందుకే ఇపుడు ఆయన మీద పనిగట్టుకుని కొంతమంది పవన్ కి ఫిర్యాదు చేశారు అని హాట్ కామెంట్స్ చేశారు. దీంతో ఇది ఒక్కసారిగా కూటమిలోనూ సీరియస్ చర్చకు తావిస్తోంది.

**స్పందించడం అభినందనీయం :**

భీమవరంలో పేకాట జూదం వంటి విషయంలో ఉప ముఖ్యమంత్రి హోదాలో పవన్ స్పందించడం అభినందనీయం అని అంటున్నారు. అయితే అసలు విషయాలు చాలానే ఉన్నాయని గ్రంధి శ్రీనివాస్ చెప్పడం గమనార్హం. భీమవరంలో ఏమి జరుగుతోంది అన్నది పవన్ కి పూర్తిగా తెలియచేయాలన్నది తన ఉద్దేశ్యం అన్నారు. అందుకే తానే స్వయంగా పవన్ కి తొందరలో కలసి అసలు భీమవరంలో ఏమి జరుగుతోంది అన్నది పూర్తి స్థాయిలో వివరిస్తాను అని సంచలన ప్రకటన చేశారు. భీమవరంలో జూద శిబిరాల లోగుట్టు ఏంటో పవన్ కే అన్ని విషయాలు చెప్పి లోగుట్టు పూర్తిగా బట్టబయలు చేస్తాను అని గ్రంధి శ్రీనివాస్ అంటున్నారు. అయితే తనకు పవన్ అపాయింట్మెంట్ ఇవ్వాల్సి ఉంటుందని ఆయన చెబుతున్నారు.

**మామూళ్ళు ఆగిపోయాయనే :**

ఇంతటితో గ్రంధి శ్రీనివాస్ ఊరుకోలేదు. మామూళ్ళు ఆగిపోయాయనే కొందరు పనిగట్టుకుని భీమవరం డీఎస్పీ మీద లేని పోనివి పవన్ కి చెప్పారు అని ఆయన అంటున్నారు. క్లబ్ ల ద్వారా భారీగా అక్రమార్జన గత పద్నాలుగు నెలలుగా కొందరికి దక్కిందని గడచిన మూడు నెలలుగా అది ఆగిపోవడంతోనే వారు ఈ రకంగా చేస్తున్నారు అని అన్నారు. ఇంతకీ ఎవరు వారు అని మీడియా ప్రశ్నించగా ఎవరేమిటో భీమవరం ప్రజలు అందరికీ తెలుసు అన్నారు. ఒక్కసారి వారిని అడిగితే అంతా తెలుస్తుందని అన్నారు. ఈ విషయంలో పూర్తి సమాచారం తన దగ్గర ఉందని కూడా గ్రంధి చెప్పడం విశేషం.

**అసలు మ్యాటర్ ఏంటో :**

భీమవరం డీఎస్పీ విషయం, అలాగే జూద శిబిరాల వెనక దందాలు అసలు గుట్టు ఏమిటి అన్నది తనకు తెలుసు అని మాజీ ఎమ్మెల్యే చెప్పడం విశేషం. ఇవన్నీ కూడా పవన్ కే పూర్తి సమాచారం ఇస్తామని ఆయన చెప్పారు. అంతే కాదు ఆయన పవన్ ని కలిస్తే కేవలం భీమవరం పేకాట జూదం గురించే కాకుండా మొత్తం రాజకీయాల గురించి కూడా పూర్తి సమాచారం ఇచ్చే అవకాశం ఉంది అని అంటున్నారు. ఎవరేమిటి అన్నది కూడా ఆయన వివరిస్తారు అని అంటున్నారు.

**గ్రంధి రాజకీయమేంటి :**

ఇదిలా ఉంటే గ్రంధి శ్రీనివాస్ ఒకనాడు పవన్ ని ఘాటుగా విమర్శించారు. ఆయన వైసీపీలో అయిదేళ్ళ పాటు ఎమ్మెల్యేగా ఉన్నపుడు పవన్ మీద తీవ్ర స్థాయిలోనే విమర్శలు చేసేవారు. అయితే 2024లో ఓటమి పాలు అయ్యాక ఆయన నెమ్మదిగా వైసీపీకి దూరం అయ్యారు. ఆయన కుదిరితే టీడీపీ లేకపోతే జనసేనలో చేరాలని చూస్తున్నారు అని అంటున్నారు. అయితే ఇంతవరకూ ఆయన గ్రీన్ సిగ్నల్ అయితే ఏ వైపు నుంచి రాలేదని అంటున్నారు. ఈ క్రమంలో భీమవరంలో పేకాట జూదం ఇష్యూ హైలెట్ కావడంతో దానిని ముందు పెట్టుకుని పవన్ ని కలిసే ప్రయత్నం చేస్తున్నారా అన్న చర్చ సాగుతోంది. భీమవరంలో అంగబలం అర్థబలం కలిగిన నేతగా బలమైన నాయకుడిగా ఉన్న గ్రంధి శ్రీనివాస్ కి పవన్ కనుక అపాయింట్మెంట్ ఇస్తే భీమవరం రాజకీయం మొత్తంగా మారుతుంది అని అంటున్నారు. అయితే తాను ప్రస్తుతం రాజకీయాల నుంచి దూరంగా ఉన్నాను అని ఆయన చెప్పారు. తాను ఏ పార్టీలో చేరేది అన్నది ఇపుడే ఏమీ అనుకోలేదని చెప్పడం విశేషం.

# రోహిత్ శర్మ ఇంకా బరువు తగ్గుతాడు... అప్పుడు చూడండి: అభిషేక్ నాయర్

- అంతర్జాతీయ కెరీర్‌ను పొడిగించుకోవడంపై దృష్టి పెట్టిన రోహిత్ శర్మ
- 2027 వన్డే ప్రపంచకప్ ఆడటమే లక్ష్యంగా కఠిన కసరత్తులు
- ఇప్పటికే 11 కిలోల బరువు తగ్గి సరికొత్త లుక్‌లో హిట్‌మ్యాన్
- ఇష్టమైన వడాపావ్ తినడం మానేసి జిమ్‌లో తీవ్రంగా శ్రమిస్తున్న వైనం
- ఇంకా బరువు తగ్గే అవకాశం ఉందని వెల్లడించిన కోచ్ అభిషేక్ నాయర్
- ఆస్ట్రేలియాతో సిరీస్‌లో అద్భుత ప్రదర్శనతో 'ప్లేయర్ ఆఫ్ ది సిరీస్'గా ఎంపిక






**హైదరాబాద్ పెన్ పవర్:** భారత అత్యుత్తమ వన్డే బ్యాటర్లలో ఒకడైన రోహిత్ శర్మ తన అంతర్జాతీయ కెరీర్‌ను మరింత కాలం కొనసాగించేందుకు తీవ్రంగా శ్రమిస్తున్నాడు. తన ఫిట్‌నెస్‌పై ప్రత్యేక దృష్టి సారించిన హిట్‌మ్యాన్, రాబోయే 2027 వన్డే ప్రపంచకప్‌లో ఆడటమే లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలుస్తోంది. దీని కోసం అతడు తన జీవనశైలిలో కీలక మార్పులు చేసుకున్నాడు. ఇప్పటికే 11 కిలోల బరువు తగ్గి సరికొత్త లుక్‌లోకి మారిన రోహిత్, భవిష్యత్తులో మరింత స్లిమ్ గా, ఫిట్ గా కనిపించే అవకాశాలు ఉన్నాయి.ఆస్ట్రేలియా పర్యటనకు ముందు రోహిత్ శర్మకు మూడు నెలల పాటు శిక్షణ ఇచ్చిన భారత మాజీ సహాయ కోచ్ అభిషేక్ నాయర్ ఈ ఆసక్తికర విషయాలను వెల్లడించాడు. "మూడు నెలల కఠోర శ్రమ, ఇష్టమైన ఆహారానికి దూరం, తీవ్రమైన శిక్షణ.. త్వరలో సౌతాఫ్రికాతో జరిగే సిరీస్‌లో మనం చూసేసరికి రోహిత్ మరికొన్ని కిలోలు తగ్గి కనిపించినా ఆశ్చర్యపోనక్కర్లేదు" అని వ్యాఖ్యానించాడు. సిడ్నీలో ఆస్ట్రేలియాతో జరిగిన మూడో వన్డేలో రోహిత్ శతకం సాధించిన సందర్భంగా అభిషేక్ ఈ వ్యాఖ్యలు చేశాడు.

గతంలో కూడా రోహిత్ ఫిట్‌నెస్‌పై మాట్లాడిన అభిషేక్ నాయర్.. తనకు అత్యంత ఇష్టమైన 'వడాపావ్' తినడం కూడా మానేసి, జిమ్‌లో ఒక బాడీబిల్డర్‌లా కసరత్తులు చేస్తున్నాడని తెలిపాడు. ఈ కఠోర శ్రమ ఫలితాలు ఆస్ట్రేలియా పర్యటనలో స్పష్టంగా కనిపించాయి. రోహిత్ తన స్లిమ్ లుక్‌తో ఎన్నో ప్రశంసలు అందుకున్నాడు.తాజాగా ఆస్ట్రేలియాతో జరిగిన మూడు వన్డేల సిరీస్‌లో రోహిత్ శర్మ 'ప్లేయర్ ఆఫ్ ది సిరీస్' అవార్డును గెలుచుకున్నాడు. సిడ్నీలో జరిగిన ఆఖరి వన్డేలో విరాట్ కోహ్లీతో కలిసి అద్భుతమైన భాగస్వామ్యం నెలకొల్పాడు. వీరిద్దరూ రెండో వికెట్‌కు అజేయంగా 168 పరుగుల భాగస్వామ్యం నెలకొల్పడంతో భారత్ 9 వికెట్ల తేడాతో ఘన విజయం సాధించింది. ఇప్పటికే తొలి రెండు వన్డేల్లో ఓడి సిరీస్ కోల్పోయిన శుభ్‌మన్ గిల్ నేతృత్వంలోని భారత జట్టు, ఈ విజయంతో క్లీన్‌స్వీప్ ముప్పు నుంచి తప్పించుకుంది.

# ఆసీస్ గడ్డపై కోహ్లీ రికార్డ్ బద్దలుకొట్టిన రోహిత్: తొలి విదేశీ ప్లేయర్‌గా హిట్ మ్యాన్ రేర్ ఫీట్






**హైదరాబాద్ పెన్ పవర్:** సిడ్నీ వేదికగా ఆస్ట్రేలియాతో జరిగిన మూడో వన్డేలో టీమిండియా ఓపెనర్ రోహిత్ శర్మ సెంచరీతో చెలరేగాడు. 125 బంతుల్లో 121 పరుగులు చేసి టీమిండియాకు అద్భుత విజయాన్ని అందించాడు. ఈ సెంచరీ ద్వారా రోహిత్ శర్మ ఓ అరుదైన ఘనత సాధించాడు. టీమిండియా స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీని వెనక్కినెట్టి ఆస్ట్రేలియాలో అత్యధిక వన్డే సెంచరీలు చేసిన తొలి విదేశీ ఆటగాడిగా హిట్ మ్యాన్ రికార్డ్ నెలకొల్పాడు. మూడో వన్డేకు ముందు కోహ్లీ, రోహిత్ ఇద్దరూ ఆస్ట్రేలియాలో చెరో ఐదు శతకాలు బాది సంయుక్తంగా ఫస్ట్ ప్లేస్?లో ఉన్నారు. సిడ్నీ వన్డేలో సెంచరీ చేయడం ద్వారా కోహ్లీని వెనక్కి నెట్టి రోహిత్ ఈ జాబితాలో అగ్రస్థానంలోకి దూసుకెళ్లాడు. దీంతో పాటు హిట్ మ్యాన్ మరో రికార్డ్ కూడా నెలకొల్పాడు.

అంతర్జాతీయ క్రికెట్‌లో ఇండియా తరుఫున అన్ని ఫార్మాట్లలో ఓపెనర్‌గా అత్యధిక పరుగులు (15787 ) చేసిన తొలి బ్యాటర్?గా రికార్డ్ సృష్టించాడు. ఇప్పటి వరకు ఈ రికార్డ్ టీమిండియా డేరింగ్ అండ్ డాషింగ్ ఓపెనర్ వీరేంద్ర సెహ్వాగ్ (15758) పేరిట ఉండేది. సిడ్నీ వన్డేలో సెంచరీతో కదం తొక్కిన రోహిత్ శర్మ సెహ్వాగ్ రికార్డును అధిగమించాడు. ఈ జాబితాలో భారత క్రికెట్ దిగ్గజం సచిన్ టెండూల్కర్ రోహిత్ శర్మ తర్వాతే ఉండటం గమనార్హం.

# భారత్‌తో సెమీ ఫైనల్.. ఆస్ట్రేలియా కెప్టెన్ అలీసా హీలీ దూరం




**హైదరాబాద్ పెన్ పవర్:** మహిళల వన్డే ప్రపంచ కప్ 2025 సెమీ ఫైనల్‌లో భారత్‌కు కఠిన ప్రత్యర్థి ఎదురైంది. వరల్డ్ కప్ కలను నెరవేర్చుకోవాలంటే ముందుగా సెమీస్‌లో డిఫెండింగ్ ఛాంపియన్ ఆస్ట్రేలియాను ఓడించాల్సి ఉంటుంది. అక్టోబర్ 30న నవీ ముంబయిలో జరగనున్న ఈ కీలక మ్యాచ్‌కు ఆసీస్ కెప్టెన్ అలీసా హీలీ దూరమయ్యే అవకాశముంది. ఇంగ్లాండ్‌తో మ్యాచ్‌కు ముందు బ్యాటింగ్ ప్రాక్టీస్ చేస్తుండగా హీలీ గాయపడింది. పిక్క కండరానికి గాయమవడంతో ఇంగ్లాండ్, సౌతాఫ్రికా మ్యాచ్‌లకు దూరమైంది. అయితే, ఆ రెండు మ్యాచ్‌ల్లో అలీసా లేని లోటు కనిపించలేదు. రెండింటిలోనూ ఆస్ట్రేలియా భారీ విజయం సాధించింది. తాజాగా అలీసా గాయం గురించి ఆసీస్ హెడ్ కోచ్ షెల్లీ నిట్కే అప్‌డేట్ ఇచ్చారు. హీలీ ఇంకా పూర్తిస్థాయిలో కోలుకోలేదని ఆదివారం పేర్కొన్నారు.'అలీసా పూర్తి స్థాయిలో కోలుకోలేదు. ఆమె పరిస్థితిని ఎప్పటికప్పుడు వైద్యులు పర్యవేక్షిస్తున్నారు. సెమీ ఫైనల్‌కు ఇంకా సమయం ఉంది. అప్పటికల్లా హీలీ కోలుకుని సెమీస్‌లో ఆడుతుందని ఆశిస్తున్నాం' అని ఆసీస్ హెడ్ కోచ్ తెలిపారు.ఈ టోర్నీలో ఇప్పటివరకు నాలుగు మ్యాచ్‌లే ఆడిన హీలీ 294 పరుగులు చేసింది. భారత్‌తో జరిగిన లీగ్ మ్యాచ్‌లో అలీసా ఆకాశమే హద్దుగా చెలరేగింది. 107 బంతుల్లోనే 21 ఫోర్లు, 3 సిక్స్‌లతో 142 పరుగులు చేసి టీమ్ఇండియా నుంచి మ్యాచ్‌ను లాగేసుకుంది. బంగ్లాదేశ్‌పై కూడా సెంచరీ (113లి) చేసింది. టీమ్ఇండియా చివరగా 2017 వన్డే ప్రపంచకప్‌లో ఫైనల్ చేరింది. అప్పుడు సెమీస్‌లో ఆస్ట్రేలియాపైనే గెలిచింది.

# 2026లో మెగాస్టార్ హ్యాట్రిక్... కాస్కోండి నా సామిరంగా..!







పదేళ్ల గ్యాప్ తర్వాత మెగాస్టార్ చిరంజీవి రీ ఎంట్రీ ఇచ్చి గ్యాప్ లేకుండా సినిమాలు చేసుకుంటూ వెళుతున్నారు. రీ ఎంట్రీ తర్వాత ఖైదీ నెంబర్ 150 సూపర్ హిట్. ఆ తర్వాత ఆచార్య డిజాస్టర్, గాడ్ ఫాదర్ అంచనాలు అందుకోలేదు. వాల్తేరు వీరయ్య హిట్ అయితే భోళా శంకర్ బాగా నిరాశ పరిచింది. ఈ సినిమా తర్వాత దాదాపు యేడాది పాటు చిరును వెండి తెరమీద చూడలేదు. వాస్తవానికి విశ్వంభర సినిమా ఈ యేడాదే థియేటర్లలోకి రావాల్సి ఉంది. కానీ గ్రాఫిక్స్ ఉన్న సినిమా కావడంతో పాటు కొన్ని రీ షూట్లు చేయాల్సి రావడం ఇవన్నీ కలిసి ఈ సినిమా నత్తనడకకు కారణమయ్యాయి. దీంతో విశ్వంభర 2026 సమ్మర్‌కు వెళ్లిపోయింది. చిరు కూడా ఒకానొక టైంలో విశ్వంభర విషయంలో ఏమంత ఆసక్తి చూపించలేదు.మధ్యలో అనిల్ రావిపూడి సినిమా సెట్ కావడంతో చిరు ఆసక్తి అంతా ఈ సినిమా మీదే ఉండిపోయింది. అలా మన శంకరవర ప్రసాద్ గారు వచ్చే సంక్రాంతికి శరవేగంగా ముస్తాబు అవుతోంది. ఈ క్రమంలోనే 2026లోనే చిరు మూడు సినిమాలతో హ్యాట్రిక్ కొట్టనున్నారు. ముందుగా సంక్రాంతికి మన శంకరవర ప్రసాద్ గారు వస్తుంది. సమ్మర్‌లో విశ్వంభర రిలీజ్‌కు రెడీ అవుతోంది. విశ్వంభర షూటింగ్ ఇప్పటికే కంప్లీట్ అయ్యింది. చిన్న ప్యాచ్ వర్క్‌లు పూర్తి చేసి సమ్మర్‌కు రిలీజ్ చేస్తున్నారు. బింబిసారతో మెప్పించిన మల్లిడి వశిష్ట్ రెడ్డి ఈ సినిమా దర్శకుడు.

ఈ రెండు సినిమాలు కాకుండా చిరు నుంచి వచ్చే యేడాదే ముచ్చటగా మూడో సినిమా కూడా వస్తోంది. చిరు – బాబి కాంబినేషన్‌లో తెరకెక్కే సినిమాను కూడా దసరాకు రిలీజ్ అనుకుంటున్నారు. ఆల్రెడీ వాల్తేరు వీరయ్య సూపర్ హిట్ అయ్యాక.. వీరి కాంబోలో వస్తోన్న సినిమా కావడంతో మంచి అంచనాలే ఉన్నాయి. ఈ సినిమాను చకచకా పూర్తి చేసి అయితే దసరా లేకపోతే దీపావళికి రిలీజ్ చేయాలన్నది మేకర్స్ ప్లాన్. ఏదేమైనా 2025లో చిరు నుంచి ఒక్క సినిమా రాకపోయినా 2026లో మాత్రం వడ్డీతో సహా తీర్చేయబోతున్నాడు చిరు. ఇక మెగా ఫ్యాన్స్‌ను వచ్చే యేడాది ఈ వరుస పండగలతో అస్సలు ఆపలేం కదా..! మరో ఇంట్రస్టింగ్ ఏంటంటే చిరు – దసరా దర్శకుడు శ్రీకాంత్ ఓదెల సినిమా కూడా 2026లోనే సెట్స్ మీదకు వెళ్లనుంది.

Printed by Published by GANTYADA APPARAO on behalf of GANTYADA APPARAO, printed at D.NO: 49-1-35, MIRIYALAPALEM CENTER, RAILWAY STATION ROAD, ONGOLE MANDAL, prakasam district, Andhrapradesh-523001. and published at 38/291-6, Sreerama nagar colony, Near Central prison, KADAPA CITY, KADAPA DISTRICT, ANDHRAPRADESH-516002, Editor : GANTYADA APPARAO Mobile : 9059465965, RNI : APTEL/25/A2231, editorpenpower@gmail.com